

చారిత్రక నగరం.. ఆధునిక ఆభరణం

ఈనాడు, హైదరాబాద్: ఏకరూప పాలన, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లక్ష్యంగా మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అంబర్‌పేట్‌లో మూసీపై నిర్మించిన మూసారాంబాగ్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కమిషనర్లు కర్ణన్, సృజన, వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి ఆయా కార్పొరేషన్ల కొత్త లోగోలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యేలు శ్రీగణేష్, కాలేరు వెంకటేష్, మల్‌రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, కలెక్టర్ ప్రియాంక, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలివేటెడ్ కారిడార్లు

- ప్రైవేటు, ఆర్మీ భూముల బదలాయింపులో జాప్యం
- రెండు ప్రాజెక్టుల పనులపై తీవ్ర ప్రభావం

ఈనాడు, హైదరాబాద్: నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల వైపు ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్లు భూ గండంలో చిక్కుకున్నాయి. అనుకున్న సమయానికి ఆ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ఇప్పటికే పనులు ప్రారంభం కావాలి. అయితే డిఫెన్సు, ప్రైవేటు భూములు పూర్తిస్థాయిలో హెచ్ఎండీఏ చేతికి రాకపోవడంతో అనుకున్న మేర పనులు ముందుకు సాగడం లేదు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ప్రైవేటు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియలో తీవ్ర జాప్యం నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎన్‌హెచ్-44 (డెయిరీఫాం) వైపు 5.40 కిలోమీటర్లు ఒక ఎలివేటెడ్ కారిడార్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎస్‌హెచ్-01(శామీర్‌పేట్) వైపు మరొక ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ రెండు ప్రాజెక్టులకు చాలా వరకు రక్షణశాఖ, ప్రైవేటుకు సంబంధించి భూముల అవసరం ఉంది. కొన్ని చోట్ల కొంత భూమి సేకరించినా... ఇంకా చాలా ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉంది. ఎన్‌హెచ్44 కారిడార్‌లో పనులు కొంత ఊపందుకున్నప్పటికీ ఎస్‌హెచ్-01 కారిడార్‌లో ఇంకా ప్రాథమిక దశ దాటలేదు. భూ అప్పగింతలో జాప్యమే కారణమని అధికారులు చెబుతున్నారు.

రక్షణశాఖ భూములు ఇలా (రెండు ఎలివేటెడ్ కారిడార్లు కలిపి ఎకరాల్లో)

మొత్తం డిఫెన్స్ ల్యాండ్	ఇప్పటివరకు అప్పగించినది	ఇంకా అప్పగించాల్సింది
165.587	91.790	73.797

ఇదీ ప్రైవేటు భూముల పరిస్థితి...

ప్రాజెక్టు	మొత్తం ప్రైవేటు భూమి(ఎకరాల్లో)	ఇంతవరకు అప్పగించినది
ఎన్‌హెచ్-44(హైదరాబాద్)	9.07	-
ఎస్‌హెచ్-01(హైదరాబాద్)	22.37	0.04
ఎస్‌హెచ్-01(మేడ్చల్ మల్కాజిగిరి)	21.18	1.09
మొత్తం	52.62	1.13

ఎక్కడెక్కడ ఎలా..

- ఎన్‌హెచ్-44 కారిడార్‌కు సంబంధించి మొత్తం 5.40 కిలోమీటర్లలో 3.20 కిలోమీటర్ల మేరకు డిఫెన్స్ ల్యాండ్స్‌లో పనులు చేయాలి. ఇందులో 2 కిలోమీటర్ల వరకు రక్షణ శాఖ భూములను హెచ్ఎండీఏకు అప్పగించారు. ప్రస్తుతం ఈ రెండు కిలోమీటర్ల మేరకు ఇప్పుడిప్పుడే పనులు ఊపందుకుంటున్నాయి. ఇంకా కిలోమీటర్ పరిధిలో భూముల అప్పగింత పూర్తి కాలేదు.
- ఇదే కారిడార్‌లో 1.6 కిలోమీటర్లు ప్రైవేటు భూములు ఉన్నాయి. ఆయా భూముల సమీకరణ పూర్తి చేసినా... ఇంకా అవార్డు పాస్ చేయాల్సి ఉంది. డిఫెన్స్ ల్యాండ్‌లో రక్షణ గోడలు నిర్మిస్తున్నారు.
- ఎస్‌హెచ్-01 కారిడార్‌లో 18.5 కిలోమీటర్లలో 9.813 కి.మీ. పరిధిలో రక్షణ శాఖ భూములు అవసరం కాగా.. ఇందులో 7.5 కి.మీ. వరకు ఆయా భూముల క్లియరెన్సు వచ్చింది. మిగిలిన భూమి విషయంలో సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది.
- ఇదే కారిడార్‌లో ప్రైవేటు భూముల సేకరణ నత్తను తలపిస్తోంది. మొత్తం 8.327 కిలోమీటర్ల పరిధిలో పలుచోట్ల ప్రైవేటు భూముల అవసరం ఉంది. ఇప్పటివరకు 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రైవేటు భూముల సేకరణ పూర్తి చేశారు.

మీరాలం.. పర్యాటకానికి ఆలవాలం

ఈనాడు, హైదరాబాద్: మహానగరంలో కొత్త పర్యాటక ఆకర్షణలను అందుబాటులోకి తెచ్చేలా పర్యాటక శాఖ శ్రీకారం చుడుతోంది. నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందినవారు ఇక్కడికి వచ్చినప్పుడు విధిగా చూసేలా మీరాలం చెరువును ప్రత్యేక టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్నారు. జూపార్కు సమీపంలోని ఈ తటాకాన్ని పర్యాటకం, ప్రకృతి, జల క్రీడలు, కుటుంబ వినోదానికి కేంద్రంగా రూపుదిద్దేలా సర్కారు చర్యలు చేపట్టింది. జాతీయ రహదారికి సమీపంలో కీలకమైన ప్రదేశంలో ఉండటంతో పాటు నగరంలోని ఏ ప్రాంతం నుంచి అయినా సులువుగా చేరుకునే అవకాశం ఉంది.

200 ఏళ్లకు పైగా చరిత్ర.. 200 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న మీరాలం చెరువు ఒకప్పుడు ప్రధాన తాగునీటి వనరు. ప్రస్తుతం దాన్ని పునరుజ్జీవింపజేసి చారిత్రక వారసత్వం, ప్రకృతి అందాలు, ఆధునిక వినోదాన్ని కలిపిన పర్యాటక కేంద్రంగా మార్చనున్నారు. ట్యాంక్‌ను పునరుజ్జీవనం చేసి, ట్యాంక్ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధితో పాటు ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఈ వంతెన పూర్తయితే ట్యాంక్ అందాలను వీక్షించడానికి, నడకకు, ఫొటోగ్రఫీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. బోటింగ్‌ను అందుబాటులోకి తీసుకురానుండగా వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజం అవకాశాలను పరిశీలిస్తున్నారు. కుటుంబంతో వచ్చే పర్యాటకులు రోజంతా గడిపేలా ఇక్కడ పర్యాటక ఆకర్షణలతో పాటు ఇతర వసతులు కల్పించనున్నారు. ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నట్లు పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. ప్లే ఏరియా, యాక్టివిటీ సెంటర్లు, వాకింగ్ ట్రాక్‌లు, రిలాక్సేషన్ జోన్లు, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సదుపాయాలు, ఫుడ్ కోర్టులు ప్రత్యేక ఆకర్షణలు కానున్నాయి. పక్కనే జూపార్క్‌తో అనుసంధానాన్ని పరిశీలిస్తున్నారు.

వెంటాడిన మృత్యువు

- ఇన్నోవా ఢీకొని గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు
- ఆసుపత్రికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా మరో ప్రమాదంలో మృతి

రాయదుర్గం: మృత్యువు అతడిని వెంటాడింది. ఓ ప్రమాదంలో గాయాలతో బయటపడగా, అంతలోనే చోటుచేసుకున్న మరో ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ భూపతి కథనం ప్రకారం.. ఖాజాగూడ తౌటోనికుంట వద్ద సోమవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి (35) రోడ్డు దాటుతున్నాడు. నానక్‌రాంగూడ ఓఆర్ఆర్ వైపు నుంచి ఖాజాగూడ వైపు వెళ్తున్న ఇన్నోవా అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్వల్పంగా గాయపడ్డాడు. డ్రైవరు జైద్ షా కద్రి (21), అటుగా వెళ్తున్న మరో క్యాబ్ డ్రైవరు.. క్షతగాత్రుడిని పైకి లేపి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. నడిచే స్థితిలో ఉన్న అతడిని పట్టుకుని రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో ఖాజాగూడ వైపు నుంచి నానక్‌రాంగూడ ఓఆర్ఆర్ వైపు వేగంగా వెళ్తున్న రెండు కార్లు వారిని.. ఒకదాని తర్వాత మరోటి ఢీకొన్నాయి. ఘటనలో క్షతగాత్రుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

అడ్డంగా దొరికిపోతున్నారు!

- 32 ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు
- 5 నెలల్లో 6 లక్షలకు పైగా చలానాలు

ఈనాడు, హైదరాబాద్: చుట్టూ తిరగడం కష్టమని.. అడ్డదారిలో ప్రయాణిస్తున్నారా! ట్రాఫిక్ పోలీసులు లేరనే ధీమాతో ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారా! అయితే మీరు కాస్త జాగ్రత్తగా ఉండాల్సిందే. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను అదుపు చేసేందుకు నిఘా నేత్రాలను అస్త్రంగా ప్రయోగిస్తున్నారు. ఏ వైపు నుంచి వెళ్లినా గుర్తించేందుకు వీలైన ప్రాంతంలో వాటిని అమర్చారు. తప్పని తెలిసినా చాలా మంది వాహనదారులు గమ్యం చేరేందుకు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ మృత్యువాత పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జరిమానాలు విధించినా, అడ్డగించినా గొడవలకు దిగుతున్నారు. ట్రాఫిక్ రద్దీ, శాంతిభద్రతలకు కారకులవుతున్నారు. ఉల్లంఘనులపై సాంకేతిక అస్త్రం ప్రయోగించి సానుకూల ఫలితాలు రాబడుతున్నారు.

గాంధీభవన్- నాంపల్లి మార్గంలో రాంగ్‌రూట్‌లో వస్తూ..

జరిమానాతో మారుతున్నారిలా..

రాంగ్‌రూట్ రాకపోకలు సాగించే 100కు పైగా ప్రాంతాలను ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఎక్కువ వాహనాలు, ప్రమాదాలు జరుగుతున్న 32 మార్గాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అపసవ్య దిశలో ప్రయాణించే వాహనాలను ఫొటో తీసి వెంటనే వాహనదారులకు చలానా విధిస్తున్నారు. గోల్కొండ జోన్ పరిధిలో ప్రధానమైన మార్గంలో తొలి నెల 3వేలకు పైగా ఉల్లంఘనులను గుర్తించారు. కేసులు నమోదయ్యాక ఆ సంఖ్య ప్రస్తుతం 300లకు చేరాయి. ఏప్రిల్ - ఆగస్టు వరకు రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై సుమారు 6లక్షలకు పైగా చలానాలు విధించినట్టు సమాచారం. ట్రాఫిక్ పోలీసులు కనిపించకుండా, సీసీటీవీ కెమెరాల సాయంతో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల ఫోన్ నంబర్లకు చలానా సందేశం రావటంతో అప్రమత్తమవుతున్నారు. మరో 62 ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు.

వద్దంటే వినరు.. తప్పంటే గొడవలు

మాసబ్‌ట్యాంక్-మెహిదీపట్నం, టోలిచౌకి-రాయదుర్గం, రేతిబౌలి-మైలార్‌దేవ్‌పల్లి, పంజాగుట్ట-లక్డీకాపూల్, బేగంపేట్-సోమాజిగూడ, గుడిమల్కాపూర్-కార్వాన్, బషీర్‌బాగ్-అబిడ్స్, మలక్‌పేట్-చాదర్‌ఘాట్, కర్మన్‌ఘాట్- చాంద్రాయణగుట్ట, నారాయణగూడ-కాచిగూడ, బంజారాహిల్స్-మాదాపూర్, అమీర్‌పేట్- భరత్‌నగర్ తదితర ప్రధాన మార్గాల్లో నిత్యం లక్షలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటువంటి కీలకమైన ప్రాంతాల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ ట్రాఫిక్ సమస్య, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. ఉల్లంఘనులను దారికి తెచ్చేందుకు ట్రాఫిక్ పోలీసులను కేటాయించినా ఆశించిన ఫలితం రాబట్టలేకపోయారు. నిత్యావసర వస్తువులు, ఆహారపదార్థాలు అందజేసేందుకు అధికశాతం డెలివరీ బాయ్స్ రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పలుమార్లు కౌన్సెలింగ్ ఇచ్చినా, అవగాహన సదస్సుల్లో నిబంధనలు పాటించమని సూచించినా పెడచెవిన పెడుతున్నారని పోలీసు అధికారి తెలిపారు.

బస్సుల్లోనూ అగ్లా స్టేషన్

ఎలక్ట్రిక్ బస్సుల్లో స్టేజీ అనౌన్స్‌మెంట్‌లు

ఈనాడు, హైదరాబాద్: ప్రయాణికులకు అత్యాధునిక ప్రయాణ అనుభూతిని అందించడంతో పాటు, స్థిరమైన టికెట్లేతర ఆదాయం సమకూర్చుకోవడంపై ఆర్టీసీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ బస్సుల్లో డిజిటల్ అడ్వర్టయిజింగ్ తెరలను ఏర్పాటు చేస్తోంది. 'రూట్‌వేవ్' అనే సంస్థతో ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకుంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా హయత్‌నగర్-2 డిపోలోని పది బస్సుల్లో వీటిని ఏర్పాటు చేసింది. వచ్చే ఫలితాలు, ప్రయాణికుల స్పందన ఆధారంగా రాబోయే రోజుల్లో నగరంలోని మిగిలిన డిపోల పరిధిలోని అన్ని బస్సులకు విస్తరించనున్నారు.

ప్రకటనలతో పాటు స్టేజీల వివరాలు: నగరంలో అత్యంత రద్దీగా ఉండే లాంగ్‌రూట్లలో ఒకటైన హయత్‌నగర్ - పటాన్‌చెరు మార్గాన్ని ఆర్టీసీ ఎంపిక చేసింది. ఈ రూట్‌లో నడిచే 10 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సుల్లో పైలట్ ప్రాజెక్టులో డిజిటల్ తెరలను ఇప్పటికే అమర్చారు. గతంలో కేవలం వినోదం, ప్రకటనలు మాత్రమే వచ్చేవి. ఇప్పుడు సరికొత్త ఇన్ఫోటైన్‌మెంట్ టెక్నాలజీని వీటిలో వాడుతున్నారు. వాణిజ్య ప్రకటనలే కాకుండా, ప్రయాణికులకు ఉపయోగపడేలా మెట్రోరైల్ తరహా 'స్టేజీ అనౌన్స్‌మెంట్‌లు' (రాబోయే స్టాప్ వివరాలు) వస్తాయి. బస్సు ప్రయాణించే రూట్‌లోని అన్ని ప్రధాన స్టేజీల వివరాలను, స్టాప్‌ల పేర్లను ముందే ఈ డిజిటల్ సిస్టమ్‌లో నిక్షిప్తం చేస్తారు. ఇది కొత్త ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్టీసీ అందించే సేవల సమాచారాన్ని చేరవేయాలని ఆలోచిస్తున్నారు.

భవిత తడబడి

సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆనుకొని ఉన్న ఖాళీ స్థలం చెత్త వాహనాలకు నిలయంగా మారింది. చెత్త డంపింగ్ చేసే టిప్పర్లు, ట్రాక్టర్లు నిలపడంతో దుర్వాసన తరగతి గదుల్లోకి వ్యాపిస్తోంది. మధ్యాహ్న భోజన సమయంలో నానాయాతన పడుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. – ఈనాడు, హైదరాబాద్

ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు భరోసా

- అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా శస్త్రచికిత్సలు
- అండగా డాక్టర్ అంబేడ్కర్ వైద్య సహాయ పథకం

ఈనాడు, హైదరాబాద్: ప్రాణాంతక వ్యాధులకు చికిత్సలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న దళితులు, గిరిజనులకు 'డాక్టర్ అంబేడ్కర్ వైద్య సహాయ' పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయి. ఎక్కువ మంది లబ్ధి పొందేలా కేంద్ర అధికారులు కొద్దిరోజుల క్రితం ఈ వైద్య సహాయ పథకంలో మార్పులు చేశారు. గుండె, మూత్రపిండాల శస్త్రచికిత్స, కీమో, రేడియో థెరపీ, బ్రెయిన్ సర్జరీ, అవయవ మార్పిడి, వెన్నెముక శస్త్ర చికిత్సలను ఉచితంగా పొందొచ్చు. రూ.5 లక్షల వరకూ వార్షికాదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీలు ఈ పథకానికి అర్హులు. దిల్లీ ఎయిమ్స్ సహా రాష్ట్రాల్లోని ఎయిమ్స్ ఆసుపత్రులు, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ, జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సలు పొందేందుకు అవకాశాలున్నాయి.

- గుండె శస్త్రచికిత్స... రూ.1.50 లక్షలు
- మూత్రపిండాలు, అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు– 3.50లక్షలు
- కీమో/రేడియో థెరపీ– రూ.2.50 లక్షలు
- బ్రెయిన్ సర్జరీ– రూ.2 లక్షలు. ఇతర ప్రాణాంతక వ్యాధులకు- రూ.2 లక్షలు.
- శస్త్రచికిత్స అవసరమైన రోగులు ఆర్థిక సహాయం కోసం వారు చికిత్స పొందుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ సంతకంతో ఖర్చు వివరాలను దరఖాస్తుతో పాటు జతపరచాలి.
- బాధితుల ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స అవసరం ఆధారంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అధికారులు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫౌండేషన్ సభ్యులు అనుమతి ఇస్తారు.
- అనుమతి వచ్చిన గంటల వ్యవధిలో శస్త్రచికిత్స ఖర్చు మొత్తం సంబంధిత ఆసుపత్రి బ్యాంకు ఖాతాలో జమవుతుంది.

తపాలా ద్వారా దరఖాస్తులు పంపండి

–మను చౌదరి, జిల్లా కలెక్టర్, మేడ్చల్

ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారు తపాలా ద్వారా దరఖాస్తులు పంపించాలి. దరఖాస్తు ఫారాలను http://dosje.gov.in/contact-us/ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ప్రాజెక్టుల నిర్మాణ సంస్థలకు ఆమోదం

ఈనాడు, హైదరాబాద్: మూసీ పునరుజ్జీవనం, నగరానికి 301 ఎంజీడీల తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన గోదావరి 2, 3 దశల ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) బ్యాంక్ రుణం మంజూరయ్యే వరకు సొంత నిధులతో పనులను ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించింది. అమృత్ 2.0లో భాగంగా జీహెచ్ఎంసీ వెలుపల ఓఆర్ఆర్ లోపల ఉన్న పూర్వపు పట్టణ స్థానిక సంస్థల్లో 471.50 ఎంఎల్‌డీల సామర్థ్యంతో 22 ఎస్టీపీల నిర్మాణానికి రాఘవ సీవరేజ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ)కి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1906 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ఈ మేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి జయేశ్‌రంజన్ సోమవారం రెండు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆశల లాటరీ

7,340 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్ల టవర్స్' పథకంలో 7,340 ఫ్లాట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యింది. తొలి విడత ప్రకటించిన 16 నియోజకవర్గాల్లో 15 సెగ్మెంట్లలో 480 మంది చొప్పున ఎంపిక చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో 140 ఇళ్లే నిర్మించనుండటంతో అంతే మందిని డ్రా ద్వారా తీసుకున్నారు. ఎంపికైన వారు తప్పుకొన్నా, తుది విచారణలో తొలగింపునకు గురైనా.. వారి స్థానంలో మిగతా వారికి అవకాశం కల్పించేందుకు ప్రతి నియోజకవర్గం నుంచి 20శాతం చొప్పున అర్హులను లాటరీ ద్వారానే ఎంపిక చేసి 'నిరీక్షణ జాబితా' కింద పెట్టారు. సనత్‌నగర్, మహేశ్వరం, కార్వాన్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో సోమవారం నిర్వహించిన తుది లాటరీ ప్రశాంతంగా ముగిసిందని హౌసింగ్ బోర్డు పేర్కొంది.

ఆన్‌లైన్‌లో అభ్యంతరాలకు అవకాశం.. లాటరీలో ఎంపికైన వారి వివరాలను tghb.telangana.gov.in లో అందుబాటులోకి తెస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వీసీ గౌతమ్ తెలిపారు. ఎంపికైన వారిలో ఎవరైన అనర్హులు ఉన్నట్లు ఆధారాలు ఉంటే వారిపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అభ్యంతరాలు బోర్డు వెబ్‌సైట్‌లోనే పేర్కొనాలని సూచించారు. దరఖాస్తుదారులు తమ వివరాలను సరిదిద్దుకోవాలన్నా వెబ్‌సైట్‌లో ఆ వీలు కల్పించినట్లు తెలిపారు.

క్షేత్రస్థాయి విచారణ.. ఎంపికైన వారి వివరాలు పరిశీలించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. అధికారులు వచ్చిన సమయంలో కుటుంబ వివరాలు, నివాసం, ఆదాయం, కుల ధ్రువపత్రాలు చూపించాల్సి ఉంటుంది. అన్నీ సరైనవిగా నిర్ధారించుకున్నాకే ఇళ్ల కేటాయింపు ఖరారు చేయనున్నారు.

అర్హులకే ఇల్లు దక్కాలని బహుళ తనిఖీలు

వీసీ గౌతమ్, వైస్‌ఛైర్మన్, హౌసింగ్ బోర్డు

లాటరీలో ఎంపికైన వారు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చే అధికారులకు సహకరించాలి. అవసరమైన పత్రాలు చూపించాలి. అర్హులకు ఇల్లు దక్కాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలనే బహుళ అంచెల తనిఖీలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఎంపికకాని వారు నిరుత్సాహపడొద్దు. ఇది తొలి విడతే.. అర్హులైన అల్పాదాయ కుటుంబాలకు సొంతిల్లు అందించడం నిరంతరం ప్రక్రియ.

పొగమంచి నీరు

ముగ్గురు యువ ఇంజినీర్ల సృజనాత్మక ఆలోచన

డి.రిత్విక్

మహ్మద్ ఎజాజ్

మంచు నుంచి నీటి చుక్కలను ఆకర్షిస్తూ..

హాంసానికా రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: పొగమంచు నుంచి నీరు తీసుకుందామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తగ్గిద్దామని నగరానికి చెందిన ముగ్గురు యువ ఇంజినీర్లు డి.రిత్విక్, మహ్మద్ ఎజాజ్, హాంసానికా రెడ్డి అంటున్నారు. సామ్‌సంగ్ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సాల్వ్ ఫర్ టుమారో' పోటీల్లో సెమీ ఫైనల్‌కు ఎంపికైన ఈ ముగ్గురు నీటి పొదుపుపై ఒక ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. మేడ్చల్‌లోని ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివిన వీరు... ఈ పోటీ గురించి తెలుసుకుని తమ ప్రాజెక్ట్ వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించారు. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల నుంచి 26 బృందాలు పోటీపడ్డాయి. మిస్టిపై పేరుతో వీరు సమర్పించిన ప్రాజెక్ట్ సెమీఫైనల్ పోటీలకు ఎంపికైంది. వీరి ఆలోచనలకు కార్యరూపం ఇచ్చేందుకు సామ్‌సంగ్ సంస్థ రూ.8 లక్షలు ఇవ్వడంతో పాటు ఒక్కొక్కరికీ ఒక్కో ల్యాప్‌టాప్ బహూకరించింది. రూ.8 లక్షలతో ముగ్గురు యువ ఇంజినీర్లు నీటి పొదుపుపై వినూత్న ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.

చదువుకునే రోజుల్లో.. పొగమంచు నుంచి నేరుగా నీరు తీసుకునే పరికరాన్ని తాము తయారు చేశామని ఈ యువ ఇంజినీర్లు తెలిపారు. తాము చదువుకుంటున్నప్పుడు గాల్లోంచి నీరు తీసే పరికరాల గురించి విన్నామని, పొగమంచుతో నీటిని ఎందుకు తయారు చేయకూడదు? అన్న ప్రశ్న వేసుకున్నామని వివరించారు. ముగ్గురం కలిసి కళాశాలలో దీని గురించి ఆలోచించామని, ఏడాది పాటు శ్రమించి 'హైడ్రిఫ్ట్' పేరుతో ఒక పరికరాన్ని రూపొందించామని సౌర విద్యుత్‌తో పనిచేసే ఈ పరికరం పొగమంచులోంచి నేరుగా నీటిని తీస్తుందన్నారు. పొగమంచు కురిసే ప్రాంతాల్లో పరికరాన్ని ఏర్పాటు చేస్తే నీటి చుక్కలను ఆకర్షిస్తుందని తెలిపారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our HYDERABAD BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT C	50	30,000	15,00,000
FT WA	40	2,50,000	1,00,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000

Please contact Branch Manager Mr.SRISHAILAM, Sr.Manager for further details. Mobile Nos. 9959224364, Landline: 040-23423950, 040-23442150/ 51/ 52.

ఈనాడు
దినపత్రికలో అన్నిరకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు 99635 22257
అమీర్‌పేట్ డివిజన్ 80085 97633
ఎల్.బి.నగర్ డివిజన్ 90000 15736
కూకట్‌పల్లి డివిజన్ 80085 15142
క్లాసిఫైడ్స్ యాడ్స్ కొరకు : 9908016959
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
9000239943, 9000239928
9000239948, 8008611167

(c) eenadu

ఎల్.బి.నగర్

• ఎల్.బి.నగర్ • మలక్‌పేట

మూసీ చూడు.. ప్రయాణం సాగించు...

☛ మూసారాంబాగ్ వంతెనపై రాకపోకలు షురూ

మూసారాంబాగ్, న్యూస్‌టుడే: కాస్త భారీ వర్షం పడితే.. మూసారాంబాగ్ వంతెన పైనుంచి వరద వెళ్తుంది. ఎక్కడివాహనాలు అక్కడే ఆగిపోవాల్సిందే. మూసీపై కొత్త వంతెన ప్రారంభం కావడంతో ఈ సమస్యలన్నీ తీరిపోయాయి. వాహనదారులు చక్కగా అంబర్‌పేటకు వెళ్లడానికి అవకాశం ఏర్పడింది

మూసారాంబాగ్ కొత్త వంతెనపై వాహనదారులు

అత్యాపత్యా పోటీల్లో సత్తాచాటిన రంగారెడ్డి జిల్లా క్రీడాకారులు

తలకొండపల్లి: నిర్మల్ జిల్లా కేంద్రంలో గత నెల 29 నుంచి 30 వరకు జరిగిన అత్యాపత్యా రాష్ట్రస్థాయి జూనియర్ ఛాంపియన్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలుర జట్టు రన్నర్‌గా, బాలికల జట్టు(అమ్మాయిల విభాగంలో) మూడో స్థానంలో నిలిచింది. అత్యాపత్యా ఆట ఖోఖో తరహాలో ఉంటుంది. ఆదివారం రాత్రి వరకు కొనసాగిన పోటీల్లో.. బాలుర జట్టు రన్నర్‌గా నిలవడంతో క్రీడాకారులను పీడీ పరమేశ్ బృందం సన్మానించింది. బాలికల, బాలుర జట్లకు కెప్టెన్లుగా కె.స్పందన, కె.చందు వ్యవహరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

ఎల్బీనగర్	76759 19030
మలక్‌పేట	80085 73284
హయత్‌నగర్	98336 64897
కర్మన్‌ఘాట్	94400 32872
దిల్‌సుఖ్‌నగర్	93910 57113
చంచల్‌గూడ	80085 73307
నాగోల్	80085 73317
మన్సూరాబాద్	80089 02838
మూసారాంబాగ్	79933 00559
చైతన్యపురి	99663 56515

న్యూస్‌టుడే: కర్మన్‌ఘాట్, చంచల్‌గూడ, మూసారాంబాగ్, మన్సూరాబాద్, మలక్‌పేట

? ద్వారకాతిరుమల కాలనీలో దోమల సమస్య అధికంగా ఉంది. – వెంకటేశ్వర్లు, ద్వారకా తిరుమల కాలనీ

✓ సిబ్బందిని పంపించి ఫాగింగ్ చేయిస్తాం. – తేజస్విని, ఎంటమాలజీ అధికారి, హస్తినాపురం

? మలక్‌పేట మెట్రోస్టేషన్ వద్దకు ప్రయాణికుల సౌకర్యంగా ఉండేందుకు బస్టాపు మార్చినా.. ఇక్కడ ఆటోలు నిలపడంతో ఇబ్బందికరంగా ఉంటోంది.
– నారాయణ, పద్మానగర్

✓ సిబ్బందిని పంపించి ఆటోలు నిలపకుండా చూస్తాం.
– ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ, మలక్‌పేట

? మూసారాంబాగ్ పరిధి శాలివాహననగర్ ఉద్యానం సమీపంలో కుక్కలు వెంటపడుతున్నాయి. – మాలతి, శాలివాహననగర్ కాలనీ

✓ సిబ్బందిని పంపించి తరలించేలా చర్యలు తీసుకుంటాను. – మంగతాయరు, ఉప కమిషనర్, మూసారాంబాగ్ సర్కిల్

? సూర్యోదయనగర్‌కాలనీ రోడ్డు నంబర్-4/2లో డ్రైనేజీలో మురుగు సాఫీగా వెళ్లడం లేదు. –జి.శ్రీనివాసరావు, సూర్యోదయనగర్‌కాలనీ

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
–లెనిన్, మేనేజర్, జలమండలి

? కస్తూరి కాలనీ నుంచి కేకే గార్డెన్ వైపు వెళ్లే సీసీ రోడ్డుపై చెత్త వేశారు.
– హరీందర్‌రెడ్డి, కస్తూరి కాలనీ

✓ పరిశీలించి చెత్త తరలిస్తాం.
– శంకర్, జవాన్, హస్తినాపురం

? అక్బర్‌బాగ్ డివిజన్ పరిధి ప్రొఫెసర్స్ కాలనీ ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. మలక్‌పేట ప్రభుత్వ ఉద్యోగుల గృహ సముదాయాలకు వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.– నాగరాజు, అక్బర్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయిస్తాం. – ఉమా మల్లికార్జున్, ఏఈ అక్బర్‌బాగ్

అర్ధరాత్రి ఆర్టీసీ బస్సులు రయ్..రయ్

హయత్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసేందుకు ఆర్టీసీ తీసుకున్న కీలక నిర్ణయం మంగళవారం అర్ధరాత్రి నుంచి అమలు కానుంది. రాత్రి 10.40గంటల నుంచి తెల్లవారుజామున 5గంటల వరకు ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి. నగరంలో మొదటి దశలో ఆరు మార్గాలను ఎంపిక చేశారు.

◆ హయత్‌నగర్-సికింద్రాబాద్-హయత్‌నగర్ మార్గంలో ఒక మెట్రో డీలక్స్ బస్సును నాలుగు ట్రిప్పుల చొప్పున నడపనున్నారు.

◆ హయత్‌నగర్-అఫ్జల్‌గంజ్-హయత్‌నగర్ మార్గంలో ఒక ట్రిప్పు నడవనుందని హయత్‌నగర్-1 డిపో మేనేజర్ లావణ్య తెలిపారు.

బస్ రూట్ నంబర్ 290యూ

హయత్‌నగర్-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు హయత్‌నగర్ బస్టాండ్, భాగ్యలత, పనామా, ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు, అల్కాపురి, నాగోలు, నాగోలు మెట్రోస్టేషన్, ఉప్పల్‌రింగ్‌రోడ్డు, సర్వే ఆఫ్ ఇండియా(ఎస్ఐఐ), ఎన్‌జీఆర్ఐ, హబ్సిగూడ, తార్నాక, మెట్టుగూడ, ఆలుగడ్డ బావి, రెతీఫైల్, సికింద్రాబాద్ అల్ఫా హోటల్ వరకు..!

తిరుగు ప్రయాణం (290యూ)

సికింద్రాబాద్ అల్ఫా హోటల్ నుంచి హయత్‌నగర్ బస్టాండ్, సికింద్రాబాద్ అల్ఫా హోటల్ నుంచి రెతీఫైల్, ఆలుగడ్డ బావి, మెట్టుగూడ, తార్నాక, హబ్సిగూడ, ఎన్‌జీఆర్ఐ, సర్వే ఆఫ్ ఇండియా, ఉప్పల్‌రింగ్‌రోడ్డు, నాగోలు మెట్రోస్టేషన్, నాగోలు, అల్కాపురి, ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు, పనామా, భాగ్యలత, హయత్‌నగర్ బస్టాండ్ వరకు నడుస్తాయి.

బస్సు వేళలు...!

◆ హయత్‌నగర్ నుంచి మొదటి బస్ రాత్రి 10.45 గంటలకు బయలుదేరి రాత్రి 11.35 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ◆ సికింద్రాబాద్ నుంచి అర్ధరాత్రి 11.45కు బయలుదేరి అర్ధరాత్రి 12.30 గంటలకు హయత్‌నగర్‌కు చేరుతుంది. ◆ రెండో బస్సు హయత్‌నగర్ బస్టాండ్ నుంచి 12.35 గంటలకు బయలుదేరి.. అర్ధరాత్రి 1.25 సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ◆ సికింద్రాబాద్ నుంచి 1.35 బయలుదేరి హయత్‌నగర్‌కు 2.25 గంటలకు వచ్చేస్తుంది.

బస్ రూట్‌నంబర్ 72

హెచ్: రాత్రి 2.35 గంటలకు హయత్‌నగర్ బయలుదేరి అఫ్జల్‌గంజ్‌కు 3.20 చేరుకుంటుంది. ◆ అఫ్జల్‌గంజ్‌లో తెల్లవారుజామున 3.25 గంటలకు బయలుదేరి 4.10 గంటలకు హయత్‌నగర్ బస్టాండ్ చేరుకుంటుంది. ◆ హయత్‌నగర్, భాగ్యలత, ఆటోనగర్, పనామా, చింతల్‌కుంట, ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు, ఎల్బీనగర్ మెట్రో, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, నల్గొండ క్రాస్‌రోడ్డు చాదర్‌ఘాట్, ఎంజీబీఎస్, అఫ్జల్‌గంజ్ బస్టాపుల్లో ఆగుతుంది.

అసంపూర్తిగా నిర్మించి.. నెలలుగా చోద్యం చూస్తూ..

☛ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్యమే

న్యూస్‌టుడే, హయత్‌నగర్

పాదచారులు ఇబ్బందులు పడొద్దని వంతెనల నిర్మాణం చేపట్టినా అరకొర పనులే చేశారు. నెలలుగా పనులు ఆపేసి.. ప్రజల ఓపికను పరీక్షిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కిమ్మనడం లేదు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నిర్మించిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జీల పనులు అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కి పడుతున్నాయి. ఆరు నెలల క్రితం ఆటోనగర్, హయత్‌నగర్ పరిధిలో ఆర్టీసీ బస్‌డిపో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దగ్గర, వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్ వద్ద నిర్మాణం చేపట్టారు. మూడుచోట్ల దాదాపుగా పనులు పూర్తైనప్పటికీ చివర్లో చేపట్టాల్సిన పనులను ఆపేశారు.

■ హెచ్‌డీఎఫ్‌సీ వద్ద బ్రిడ్జి మెట్లు వద్ద పనులు పూర్తి చేయాల్సి ఉంది. మెట్లవద్ద గుంత తవ్వి వదిలేశారు.

■ బ్రిడ్జీల వద్ద లిఫ్ట్ సదుపాయం లేదు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు మెట్లు ఎక్కేందుకు, దిగేందుకు అవస్థలు పడుతున్నారు.

■ మెట్లు ఎక్కలేక రద్దీగా ఉండే జాతీయ రహదారిని ప్రమాదకరంగా దాటుతున్నారు.

హయత్‌నగర్ ఆర్టీసీ డిపోవద్ద వంతెన.. (ఇన్‌సెట్లో) అసంపూర్తి పనులు

రెండు వారాల్లో అందుబాటులోకి తెస్తాం

హయత్‌నగర్‌లో రెండు, ఆటోనగర్‌లోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జీల పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం. రెండు వారాల్లో అందుబాటులోకి తెస్తాం. లిఫ్ట్‌ల ఏర్పాటుకు అవసరమైన గుంతలు తీశాం. లిఫ్ట్ సామగ్రి రాగానే పనులు చేపడుతాం. –శ్రీకాంత్, డిప్యూటీ ఇంజినీర్ ఆర్అండ్‌బీ

లక్ష్మారెడ్డి పాలెంలో అవసరం

పెద్దఅంబర్‌పేట్‌లోని లక్ష్మారెడ్డిపాలెంలో రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో కాలనీలు ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం రెండువైపులా వచ్చిపోయేందుకు చాలా మంది ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. వర్డ్అండ్ డీడ్, జేసీబీ షోరూం వద్ద యూబీడీ వంతెన కింద నుంచి వెళ్లాల్సి వస్తోంది.

◆ హనుమాన్ ఆలయం, క్యాండర్‌పైన్ స్కూల్‌కు మధ్యలో మరొకటి నిర్మాణం చేపడితే ప్రమాదాలు తగ్గేందుకు ఆస్కారం ఉంటోంది.

పాన్‌షాపులో గంజాయి చాక్లెట్ల విక్రయం

☛ నిందితుడికి ఐదేళ్ల కారాగారం

రంగారెడ్డి జిల్లా కోర్టులు: పాన్‌షాపు ముసుగులో నిషేధిత గంజాయి చాక్లెట్లను విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితుడికి న్యాయస్థానం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.25 వేల జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్‌లోని గణేష్‌నగర్‌లో రవీంద్ర బెహ్రా(42) నిర్వహిస్తున్న పాన్‌షాపులో గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్నట్లు శంషాబాద్ జోన్ ఎక్సైజ్ పోలీసులకు సమాచారం రావడంతో 2018 అక్టోబరు 28న తనిఖీ చేశారు. అతడు కూర్చునే సీటు పక్కన ఉన్న తెల్లని సంచిలో 28 అనుమానాస్పద ప్యాకెట్లు గుర్తించారు. ఒక దాంట్లో 40 గంజాయి చాక్లెట్లు లభ్యమయ్యాయి. అన్ని ప్యాకెట్లలో కలిపి సుమారు ఐదున్నర కిలోల చాక్లెట్లున్నట్లు అధికారులు కనుగొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ఒడిశాలో 50 ప్యాకెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి పాన్‌షాపులో పెట్టి 22 ప్యాకెట్లను అధిక ధరకు అమ్మేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. మిగితా వాటిని స్వాధీనం చేసుకొని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండుకు తరలించారు. అదనపు పీపీ మంజులాదేవి కోర్టులో ప్రాసిక్యూషన్ నిర్వహించగా.. రంగారెడ్డిజిల్లా 13వ అదనపు సెషన్స్ కోర్టు జడ్జి ఎం.వాణి సోమవారం తీర్పునిచ్చారు.

భారాసలో చేరిన యువకులు

చైతన్యపురి, న్యూస్‌టుడే: వివిధ పార్టీలకు చెందిన యువకులు చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారాసలో చేరారు. సోమవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ విస్తరణకు కృషి చేయాలని సూచించారు.

దేవాలయాల శిఖర ప్రతిష్ఠాపన

సాగర్‌రోడ్డు, న్యూస్‌టుడే: లింగోజిగూడ డివిజన్ తపోవన్ కాలనీలోని దుర్గామాత దేవాలయంలో సోమవారం శివ పంచాయతన పంచమూర్తి ఆంజనేయస్వామి, గణపతి, నాగమాత దేవాలయాల శిఖర ప్రతిష్ఠాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.

ఫీజు బకాయిలు చెల్లించాలని ఆందోళన

దిల్‌సుఖ్‌నగర్: విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ చేశారు. ఏబీవీపీ జోన్ కన్వీనర్ విశ్వతేజ పాల్గొన్నారు.

రెంట్‌కి గర్ల్స్ హాస్టల్
తుర్కయాంజల్‌లో 35 మంది విద్యార్థుల కెపాసిటీ గల అన్ని వసతులు కల్గిన గర్ల్స్ హాస్టల్ రెంట్‌కి ఇవ్వబడును.
9490632627

హయత్‌నగర్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ శాఖ ప్రారంభం

హయత్‌నగర్, న్యూస్‌టుడే: హయత్‌నగర్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభమైంది. సోమవారం ఆ బ్యాంక్ జోనల్ హెడ్ (జనరల్ మేనేజర్) వందన పాండే ప్రారంభించారు. హైదరాబాద్ సర్కిల్ పరిధిలో 78వ బ్రాంచ్ అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఎన్‌బీ హైదరాబాద్ సర్కిల్ హెడ్ అరవింద్ కల్రా, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న జోనల్ హెడ్ వందన పాండే

పోలీస్‌స్టేషన్ తనిఖీ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: హయత్‌నగర్ పోలీసు స్టేషన్‌ను ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ సోమవారం తనిఖీ చేశారు. ఆమె సీడీ ఫైళ్లు, వివిధ రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు, డయల్-100కు వచ్చిన ఫిర్యాదులు పరిశీలించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూచించారు. ఏసీపీ కాశిరెడ్డి, సీఐ శంకరయ్య, డీఐ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

గణేశ్ ఉత్సవాల్లో ప్రజలు సహకరించాలి

☛ మల్కాజిగిరి సీపీ సుమతి

ఎల్బీనగర్ క్రైం, న్యూస్‌టుడే: గణేశ్ నిమజ్జనోత్సవం పోలీసులందరికీ పండగనేనని మల్కాజిగిరి సీపీ సుమతి పేర్కొన్నారు. సోమవారం నాగోలులో నిర్వహించిన గణేశ్ ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు ఎంఎంసీ జోనల్ కమిషనర్లు సంచిత్ గాంగ్వర్, రాధికా గుప్తా, వికాస్ మహతో, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారులు, భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి వ్యవస్థాపకుడు కరోడ్‌మల్ నర్సింగ్ పురియార్, ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ... కమిషనరేట్ పరిధిలోని 34 చెరువుల్లో నిమజ్జనాలకు ఏర్పాట్లు చేసేందుకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా అవసరమన్నారు. ఉత్సవ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుమతి

◆ నగరంలో చెరువుల్లో ఉన్న కబ్జాలను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము అభివృద్ధి చేస్తున్న చెరువులు నిమజ్జనోత్సవాలకూ ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

PUBLIC NOTICE
DOCUMENT MISSING

Notice is hereby given to the general public that my clients 1) Sri Purushotham Sarma S/o. Laxminarayana Sarma, and 2) Sri Mahesh Agarwal S/o. Sri Prahlad Chand Agarwal, who are the absolute and joint owners of the property i.e. the House bearing No.4-13/2, North Part, admeasuring 982 Sq. Yds., or 821.05 Sq. Mtrs., having plinth area of 100 Sft. with A.C. Sheets, situated at Marripally Village, Thattiannaram Gram Panchayat, Hayathnagar Mandal, Ranga Reddy District, having purchased the same under the Regd. Sale Deed Doc. No.3869/09 dated 08.07.2009 registered with the SRO, LB Nagar. On 02.08.2026, while my clients were travelling from Yusufguda to LB Nagar by metro, unfortunately the original of the Regd. Sale Deed Doc. No.3869/09 dated 08.07.2009 was lost. Any person/s having found the above said document is requested to intimate to the undersigned for which he will be rewarded.

Sd/- S. Malleswara Rao, Advocate,
Flat No.G6, H.No. 13-14-33/6, Gruhalaxmi Towers, P&T Colony, Dilsukhnagar 500 060.
Mobile No.9848087247

PUBLIC NOTICE
DOCUMENT MISSING

Notice is hereby given to the general public that my client Sri Satyanarayana Chand Agarwal S/o. Sri Hanuman Prasad Agarwal who is the absolute owner of the property i.e. the House bearing No.4-13/2, Middle Part, in Sy. No.70, admeasuring 682 Sq. Yds., or 570.22 Sq. Mtrs., situated at Marripally Village, Thattiannaram Gram Panchayat, Hayathnagar Mandal, Ranga Reddy District, having purchased the same under the Regd. Sale Deed Doc. No. 1963/07 dated 05.12.2007 registered with the SRO, LB Nagar. On 02.08.2026, while my client was travelling from Yusufguda to LB Nagar by metro, unfortunately the original of the Regd. Sale Deed Doc. No.1963/07 dated 05.12.2007 was lost. Any person/s having found the above said document is requested to intimate to the undersigned for which he will be rewarded.

Sd/- S. Malleswara Rao, Advocate,
Flat No.G6, H.No. 13-14-33/6, Gruhalaxmi Towers, P&T Colony, Dilsukhnagar 500 060.
Mobile No.9848087247

PUBLIC NOTICE
DOCUMENT MISSING

Notice is hereby given to the general public that my client Sri Prahlad Chand Agarwal S/o. Sri Hanuman Prasad Agarwal who is the absolute owner of the property i.e. the House bearing No.4-13/2, Part, on Plot No.2, in Sy. No.70, admeasuring 522 Sq. Yds., or 436.3 Sq. Mtrs., situated at Marripally Village, Thattiannaram Gram Panchayat, Hayathnagar Mandal, Ranga Reddy District, having purchased the same under the Regd. Sale Deed Doc. No.6174/07 dated 15.05.2007 registered with the SRO, Uppal. On 02.08.2026, while my client was travelling from Yusufguda to LB Nagar by metro, unfortunately the original of the Regd. Sale Deed Doc. No.6174/07 dated 15.05.2007 was lost. Any person/s having found the above said document is requested to intimate to the undersigned for which he will be rewarded.

Sd/- S. Malleswara Rao, Advocate,
Flat No.G6, H.No. 13-14-33/6, Gruhalaxmi Towers, P&T Colony, Dilsukhnagar 500 060.
Mobile No.9848087247

నోటీసులు తీసుకొని.. కేంద్రాలకు పరుగెత్తి

మలక్‌పేట, న్యూస్‌టుడే: మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని 16 ప్రాంతాల్లో 300 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రత్యక్ష విచారణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ● ఎస్ఐఆర్ నోటీసులో పేర్కొన్న తేదీ, సమయం ఆధారంగా కేంద్రం వద్ద ఓటర్లు అవసరమైన పత్రాలతో విచారణకు హాజరవుతున్నారు. 71,681 మంది ఓటర్లకు ఇప్పటికే దశలవారీగా నోటీసులు అందజేస్తున్నారు. ఈనెల 16 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. 34,670 నో మ్యాపింగ్, 37,011 అనామలీస్ కేటగిరీ కిందఉన్న ఓటర్లందరి పత్రాల ధ్రువీకరణను ఏఈఆర్వో ఖరారు చేయాల్సి వస్తుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా కేంద్రాల్లో ఎన్నికల అధికారులు, ఉద్యోగులు అందుబాటులో ఉంటున్నారు.

ఈఆర్వో	మొబైల్ నంబర్	పో-కేంద్రాలు	నో మ్యాపింగ్	అనామలీస్	నోటీసులు	ప్రత్యక్ష విచారణ కేంద్రాలు
ఎంకేఐ అలీ ఉప కమిషనర్-మలక్‌పేట	91541 72353	1-10	1109	1221	2330	జాకీర్ హుస్సేన్ కమ్యూనిటీ హాల్, సైదాబాద్
వెంకన్న (ఏఈ)	73311 89509	11-24	3007	1342	4349	మహిళా భవన్, వాటర్ ట్యాంక్ వద్ద, సైదాబాద్
దేవేందర్ (డీఈ)	97013 65528	25-50	2422	2588	5010	పల్టాన్ కమ్యూనిటీ హాల్, అక్బర్‌బాగ్
బేగం ముంతాజ్ (ఏసీపీ)	83411 80388 79950 07385	51-80 81-93,	4461 5563	3747 1198	8208 6761	ముంతాజ్ కాలేజ్, అక్బర్‌బాగ్‌ఉమామల్లికార్జున్ (ఏఈ) విగ్నేశ్వర సి.హాల్, ఎస్బీహెచ్-సీకాలనీ, -ఆస్మాన్‌గడ్
సంజయ్‌సింగ్, ఏఎంసీ	99899 30281	94-112	1012	3237	4249	బాస్కెట్ బాల్ గ్రౌండ్, కాలడేర
అనురాధ బాయి (ఏఈ)	73373 64224	113-130	0793	3025	3818	ఆజంపుర కమ్యూనిటీ హాల్, ఆజంపుర
టి.మురళీమోహన్ ఏఎంసీ	70139 71701	131-150	1105	2158	3263	షోయబ్ లైబ్రరీ పార్క్, చంచల్‌గూడ
బి. వెంకన్న (డీఈ)	98494 96707	161-170	0772	1595	2367	ప్రభుత్వ పాఠశాల, హైటెక్ ఫంక్షన్ హాల్
కె. రవికిరణ్ (డీఈ)	95026 03034	151-160 171-180	1095	3493	4588	సాలార్-ఏ-మిల్లత్ కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్ దగ్గర, ఓల్డ్ మలక్‌పేట
పృథ్వీ (ఏఈ)	87120 13130	181-200	1914	2824	4738	ప్రిన్స్ బాడీగార్డ్ కమ్యూనిటీ హాల్
ఎ. మణిపాల్‌రెడ్డి తహసీల్దార్	90634 23994	201-230	4300	2882	7182	అఫ్జల్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఓల్డ్ మలక్‌పేట
ముబీన్ పాషా (ఏఈ)	91541 72347	231-250	3234	2036	5270	ఎస్బీఐ ఆఫీసర్స్ కాలనీ, మూసారాంబాగ్
పుష్పలత (డీటీఈ)	98499 42929	251-260	2643	0471	3114	శాలివాహననగర్ ప్రభుత్వ హైస్కూల్
జి. శ్రీకాంత్ (ఏఎంసీ)	99635 50426	268-273,	0688	2315	3003	చంచల్‌గూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఎస్.మహేందర్ (ఏఎంసీ)	99496 68210	274-290	0552	2879	3431	చంచల్‌గూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల

శుభకార్యానికి వచ్చి.. కనిపించకుండా పోయి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన వ్యక్తి కనిపించకుండా పోయాడు. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మల్లపురాజపల్లి గ్రామానికి చెందిన పల్లేటి అబ్బయ్య(39) గత నెల 29న వనస్థలిపురంలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో బంధువుల ఇంటికి వచ్చారు. శుభకార్యం తర్వాత ఇంటికి బయలుదేరారు. రాత్రయినా ఇంటికి చేరుకోలేదు. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

సిటీ బస్సెక్కాలంటే.. ఆటోలతో కష్టాలే

ఎల్బీనగర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులెక్కాలంటే ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులే. బస్టాపు వద్ద అడ్డంగా ఆటోలు, ప్రైవేటు కార్లు నిలుపుతున్నారు. మహిళలు వాటిని దాటుకొని వెళ్లేలోపు కొన్ని సార్లు బస్సు వెళ్లిపోతోంది. ఆర్టీసీ, పోలీసు సిబ్బంది పట్టించుకోవడం లేదు. –మన్సూరాబాద్, న్యూస్‌టుడే

అధ్వానంగా దారి.. ప్రమాదకరంగా మారి

అక్బర్‌బాగ్ డివిజన్ పరిధి ఆనంద్‌నగర్-దయానంద్‌నగర్ కాలనీల మార్గంలోని కూడలి వద్ద రహదారి దెబ్బతింది. ఎగువ ప్రాంతాల నుంచి తరచూ వరద, మురుగు పారుతుండటంతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. రద్దీ వేళలో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంటోంది. – న్యూస్‌టుడే, మలక్‌పేట

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
నాగోలు బ్రాంచి, నాగోలు, హైదరాబాద్. ఫోన్ : 040-24227733

సీల్డ్ టెండర్లు మరియు వేలం
(SARFAESI చట్టం రూల్ 9(1) క్రింద నోటీసు)

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 26-12-2024 న రూ. 8,32,060/- (అక్షరములా ఎనిమిది లక్షల ముప్పయి రెండు వేల అరవై రూపాయలు మాత్రమే) తేది 31-08-2024 నాటికి దర్మిలా పడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1) శ్రీమతి చింతల సుగుణ, W/o. యాదగిరి, 2) శ్రీ చింతల సతీష్, S/o. యాదగిరి, 3) శ్రీ చింతల విక్రమ్, S/o. యాదగిరి, 4) శ్రీ చింతల యాదగిరి, S/o. సత్యనారాయణ వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తే 27-03-2025 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, నాగోలు బ్రాంచి, నాగోలు, హైదరాబాద్ వారికి తనఖా పెట్టిన ఈ దిగువ నుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, నాగోలు బ్రాంచి, హైదరాబాద్, ఫోన్ నెం. 040-24227733 వద్ద తేది 17-09-2026 ఉదయం 11-00 గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 17-09-2026 గురువారం ఉదయం 11-00 లకు
సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, నాగోలు బ్రాంచి, నాగోలు, హైదరాబాద్

తనఖా ఆస్థి వివరములు	బకాయి మొత్తం (రూ.) 31-07-2026 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
షెడ్యూల్ స్థిరాస్థి వివరములు : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, సరూర్‌నగర్ సర్కిల్‌లో సర్వే నెం. 78/2,	9,97,575/-	14,94,234/-	1,49,423/-

78/2/B & 78/2/c పరిధిలో జి.హెచ్.యం.సి., కొత్తపేట, సత్యానగర్, న్యూ మారుతీనగర్‌లోని 670 చ॥అడుగుల బిల్ట్-అప్ ఏరియాలో ఉన్న 'జనప్రియ ఎవెన్యూ'లోని మున్సిపల్ నెం. 1-4-488/2113 (PTI - 1030109722) గాగల మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 2113గా ఉన్నటువంటి ఆర్.సి.సి. స్లాబ్ అపార్ట్‌మెంట్.

హద్దులు :	బిల్డింగ్	ఫ్లాట్ నెం. 2113
తూర్పు	గ్రేవ్ యార్డు	మెట్లకు దారి
దక్షిణం	సర్వే నెం. 78/2లోని పొరుగువారి స్థలం	ఫ్లాట్ నెం. 2112
పడమర	సర్వే నెం. 78/2లోని పొరుగువారి స్థలం	ఓపెన్ టు స్కై
ఉత్తరం	సర్వే నెం. 78/2లోని మిగతా స్థలం	ఓపెన్ టు స్కై

విస్తీర్ణం : మొత్తం విస్తీర్ణం య. 2.05 గుంటల్లో విడదీయలేని 12.41 చ॥గజములు

మరిన్ని వివరములకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ www.vcbl.bank.in లింక్ నందు చూడవచ్చును లేదా అధీకృత అధికారి, నాగోలు బ్రాంచి, నాగోలు, హైదరాబాద్ నందు బ్యాంకు పని వేళలలో సంప్రదించవచ్చును.
రిజర్వు ధరలో 10% బయానా మొత్తంగా ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, నాగోలు బ్రాంచి, నాగోలు, హైదరాబాద్ నకు తేది 16-09-2026 సాయంత్రం 6-00 గంటల లోపు చెల్లించవలెను.
బ్యాంకుకు తెలిసిన/తెలియనటువంటి బాకీ/టాక్స్‌లు ఏమైనా ఉన్నట్లయితే వేలం ద్వారా కొనుగోలు చేసినవారు చెల్లించవలసి వుంటుంది. ఆ మొత్తాన్ని ఫైనల్ బిడ్‌కు జతచేయబడుతుంది.
వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు అధీకృత అధికారి వారిని గానీ మరియు బ్యాంక్ వెబ్‌సైట్ www.vcbl.bank.in నందు గానీ సంప్రదించగలరు.

తేది: 31-08-2026, హైదరాబాద్ — అధీకృత అధికారి, నాగోలు బ్రాంచి

(c) eenadu

గురుకులంలో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే: హెచ్‌ఆర్‌సీ

నారాయణగూడ, న్యూస్‌టుడే: జులై 29న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా విచారణ చేపట్టింది. దీనిపై జిల్లా కలెక్టర్ కమిషన్‌కు నివేదికను సమర్పించారు. అందులో బాధిత విద్యార్థినులకు వైద్య చికిత్స అందించామని, పిల్లలంతా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని పేర్కొన్నారు. వైద్య పరీక్షల్లో పిల్లలు అస్వస్థతకు వారు తీసుకున్న ఆహారం, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలే కారణమని పేర్కొన్నారు. దీనిపై కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్పందిస్తూ.. విద్యార్థులకు అందించే ఆహారం తయారీ, వడ్డించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే నిర్దేశిత ఆరోగ్య, పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా హాస్టల్ అధికారులను ఆదేశించి, చర్యలు చేపట్టాలని సిఫార్సు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

విధి నిర్వహణలో టైంపాస్ చేయొద్దు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే సోమవారం షంషీర్‌గంజ్‌లోని ఛత్రినాక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్‌లోని రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. విధినిర్వహణలో ఉన్న సిబ్బంది రీల్స్ చేయడం, ఫోన్లు, వీడియోలు చూస్తూ టైంపాస్ చేయడం వంటి పనులు చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ నూతన భవన నిర్మాణం కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఏసీపీ లక్ష్మణ్, ఇన్‌స్పెక్టర్ సంతోష్ ఉన్నారు.

ఛత్రినాక ట్రాఫిక్ సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ రాహుల్ హెగ్డే

ఎస్‌ఆర్‌టీ కాలనీలో జిమ్ ప్రారంభం

జిమ్ ప్రారంభిస్తున్న ఆలె భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: గౌలిపురా డివిజన్‌లోని ఉప్పుగూడ ఎస్‌ఆర్‌టీ కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మోడరన్ జిమ్‌ను మాజీ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. కాలనీలో రూ.5లక్షలతో జీహెచ్‌ఎంసీ జిమ్ ఏర్పాటు చేసిందన్నారు. మరో నాలుగు జిమ్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. గౌలిపురా డివిజన్ భాజపా అధ్యక్షుడు ఇ.సుమన్‌కుమార్, పార్టీ నాయకులు రఘుకాంత్, రాజ్‌కుమార్, సురేందర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాంపులు ఇలా.. ప్రారంభం ఎలా?

ఉక్కు వంతెన ముహూర్తం వాయిదా

యాకుత్‌పుర (మాదన్నపేట), న్యూస్‌టుడే : సంతోష్‌నగర్ ఉక్కు వంతెన ప్రారంభోత్సవం వాయిదా పడడం ఇక్కడి వాహనదారుల్లో చర్చనీయాంశంగా మారింది. మూసారాంబాగ్ వంతెనకు ముందుగానే సంతోష్‌నగర్ ఉక్కు వంతెన ప్రారంభానికి సిద్ధమౌతుందని అధికారులు, మంత్రులు తెలిపారు. జులై నెలలో ఇక్కడి వంతెన పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు, మంత్రులు వంతెన ప్రారంభానికి తేదీని ముఖ్యమంత్రి అనుమతిని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15న వంతెన ప్రారంభం కోసం గుత్తేదారు, సిబ్బంది రాత్రింబళ్లు చిన్నాచితకా పనులను పూర్తి చేశారు. మూసారాంబాగ్ వంతెన ముఖ్యమంత్రి చేత ప్రారంభింప చేసి ఉక్కు వంతెన ప్రారంభాన్ని వాయిదా వెయ్యడం పట్ల ఇక్కడి వాహనదారుల్లో అసంతృప్తి వెల్లడవుతోంది. చంపాపేట వైపు, మాదన్నపేట దోభీ ఘాట్ రోడ్డు అవతలి వైపు ర్యాంపులు పూర్తి కాకపోవడమే వంతెన ప్రారంభం వాయిదా పడినట్లు సమాచారం. ఆదివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్, ప్రాజెక్టు ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు సైతం వంతెన పనులను పరిశీలించారు. ర్యాంపులు సిద్ధం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రెండు రోజుల్లో ర్యాంపులు పూర్తి చేసి వంతెనను ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వంతెన కింద విభాగినుల్లో పచ్చదనం కోసం మలక్‌పేట ఉద్యాన విభాగం అధికారులు మొక్కలను సైతం నాటిన సంగతి తెలిసిందే.

చంపాపేట వైపు నిర్మాణంలో ఉన్న ర్యాంపు

శిలాఫలకం దిమ్మె నిర్మించి..

చంచల్‌గూడ జైలు శిక్షణా సంస్థ ముందున్న వంతెన చివర ప్రారంభానికి అధికారులు శిలాఫలకాన్ని సైతం నిర్మించారు. నాలుగేళ్లుగా ఊరిస్తూ వచ్చిన వంతెన పనులు ప్రారంభానికి తీవ్ర జాప్యం కావడంతో వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇరుకు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఇక్కడ నరకం అనుభవిస్తున్నారు. రూ.620 కోట్ల వ్యయంతో 87 పిల్లర్లతో 3.4 కి.మీ పొడవుతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం ఆది నుంచి వివాదాలకు గురవుతూనే ఉంది. ప్రారంభం కానున్న వంతెనకు పెట్టే పేరుపై కూడా ఇంకా స్పష్టత రాలేదు. కాంగ్రెస్, భాజపా, భారాస, ఎంఐఎం పార్టీలు ఎవరికి వారే తమకు నచ్చిన నేతల పేర్లను వంతెనకు పెట్టాలంటున్నారు. వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారా లేక నగర ఇన్‌ఛార్జి మంత్రితో ప్రారంభిస్తారా అనేది కూడా తేలలేదని పేరు వెల్లడించని ఓ అధికారి చెప్పారు.

ఘనంగా సీఆర్‌పీఎఫ్ సెకండ్ సిగ్నల్ వ్యవస్థాపకోత్సవాలు

మేళాలో వేంకటేశ్వరస్వామి వేషధారణతో ఆకట్టుకున్న జవాన్‌తో ఐజీపీ, డీఐజీ, కమాండెంట్

కేశవగిరి, న్యూస్‌టుడే: 'సీఆర్‌పీఎఫ్'లో అత్యంత కీలకమైన 'సెకండ్ సిగ్నల్ బెటాలియన్ 58వ వ్యవస్థాపక ఉత్సవాలు చాంద్రాయణగుట్ట గ్రూప్ సెంటర్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, జవాన్లు, మాజీ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో 'మేళా' (జాతర) ఏర్పాటు చేశారు. మేళాను డీఐజీపీ అఖిలేష్ కుమార్ సింగ్, సెకండ్ సిగ్నల్ బెటాలియన్ కమాండెంట్ ధర్మేంద్ర కుమార్ సింగ్, సెకండ్ ఇన్ కమాండ్ ఉత్తమ్‌కుమార్ బెనర్జీలతో కలిసి సీఆర్‌పీఎఫ్ సౌత్‌జోన్ ఐజీపీ ఎ.శ్రీనివాస్ ప్రారంభించారు. సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 35 మంది అధికారులు, జవాన్లు సోమవారం సిగ్నల్ కమాండ్ హాలులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సెకండ్ సిగ్నల్ కమాండెంట్ ధర్మేంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ.. 1968 సెప్టెంబరు 1న ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ బెటాలియన్ ఏర్పాటైందని, 1971లో హైదరాబాద్‌కు తరలివచ్చిందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లోని సీఆర్‌పీఎఫ్ కేంద్రాలకు నిరంతరాయ సమాచార వ్యవస్థను కల్పించడంలో సెకండ్ సిగ్నల్ బెటాలియన్ ఉత్తమ సేవలను అందిస్తోందన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందికి విందు భోజనం ఏర్పాటు చేశారు.

రక్తదానం చేస్తున్న అధికారి

తెలుగులోనే మాట్లాడడం అలవాటు చేసుకోండి

శేఖర్ కమ్ముల

విద్యార్థులతో సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: మనిషిలోని భావాలను సహజంగా వ్యక్తీకరించగలిగే శక్తి మాతృభాషకే ఉందని ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. తెలుగు భాషలోని మాధుర్యం, భావోద్వేగం సాహిత్య గొప్పతనాన్ని నేటి తరానికి చేరువ చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో సోమవారం తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా వ్యావహారిక భాషోద్యమకారుడు గిడుగు వెంకటరామమూర్తికి నివాళులర్పించారు. మాతృభాష అయిన తెలుగులోనే మాట్లాడడం అలవాటు చేసుకోవాలని శేఖర్ కమ్ముల సూచించారు. తెలుగు పద్యాల్లోని మాధుర్యం అనుభవిస్తేనే తెలుస్తుందని, ఈ కార్యక్రమం ఉగాది వేడుకలా ఉందని ఆయన ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ డా.అల్లం విజయరాణి, తెలుగు విభాగాధిపతి విష్ణుప్రియ, డా.రాధాయ్, డా. శ్రీకళ, డా.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో గుర్తుతెలియని ఇద్దరి మృతి

చార్మినార్, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల్లో అసస్మార స్థితిలో పడిపోయిన ఇరువురు వ్యక్తులు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. సోమవారం మృతి చెందారు. మృతుల్లో ఒకరికి 50 ఏళ్లు, మరొకరికి 55 ఏళ్లు ఉన్నాయి. కామాటిపుర పోలీసుస్టేషన్ పరిధిలోని పురానాపూల్ సమ్మక్క సారక్క వైన్స్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై ఒకరు, హుస్సేనిఆలం పోలీసుస్టేషన్ పరిధిలోని ఆనంద్‌గల్లీ సమీప బాత్రీ ఆలావా ప్రాంతంలో మరో వ్యక్తి పడిపోయి ఉన్నారు. వీరు అపస్మారక స్థితిలో ఉండటాన్ని పోలీసులు గమనించి చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు. వారిద్దరూ సోమవారం మృతిచెందారు.

తొలి విఘ్నం తొలగిందిలా..

వినాయక విగ్రహాలకు తరలింపునకు ఫలక్‌నుమా బ్రిడ్జి సైన్ బోర్డు అడ్డంగా ఉంది. దీనిపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి బహదూర్‌పుర కన్వీనర్ ఉదయ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు జీహెచ్‌ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో సోమవారం భారీ క్రేన్ సహాయంతో దాన్ని తొలగించారు. -చార్మినార్, న్యూస్‌టుడే

నూతన పైపులైన్ ఏర్పాటుకు శ్రీకారం

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ డివిజన్‌లోని నరహరినగర్‌లో నూతన మంచినీటి పైపులైన్ ఏర్పాటు పనులను భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదరి చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలో మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు జలమండలి రూ.5.30 లక్షల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. భాజపా నాయకులు వేణు, నరేందర్‌రాజ్, బస్తీ నాయకులు గంగయ్య, శ్యామ్‌శర్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న భాజపా నేతలు చంద్రశేఖర్, శ్యామ్‌శర్మ

హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (టీఎన్‌వోడబ్ల్యూఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం రాత్రి ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం వద్ద నర్సింగ్ ఆఫీసర్స్ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. నేతలు మాట్లాడుతూ.. హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు.

రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపిక కసరత్తు షురూ

మహేశ్వరం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇందుకోసం ఏఐసీసీ నియమించిన పరిశీలకుడు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ ఎంవీ మోహన్ సోమవారం గాంధీభవన్‌లో ఆ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. మొత్తం 42 మంది దరఖాస్తు చేసుకోగా.. సోమవారం 38 మంది హాజరయ్యారు.

డా. పద్మజ సేవలు ఎనలేనివి

డా.పద్మజను సత్కరిస్తున్న డా. అయేషా తస్లీమ్, డా. ప్రత్యూష, రామలక్ష్మి తదితరులు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో పని చేసిన డా.పద్మజ అందించిన సేవలు ఎనలేనివని వైద్యులు, సిబ్బంది కొనియాడారు. సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్‌ఎంఓ డా.పద్మజ సోమవారం పదవీవిరమణ చేసిన సందర్భంగా సత్కరించి వీడ్కోలు పలికారు. వైద్యాధికారి డా.అయేషా తస్లీమ్, పీహెచ్‌ఎన్ రామలక్ష్మి, గాడిఖానా బస్తీ దవాఖానా వైద్యాధికారి డా.ప్రత్యూష, కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

అదృష్టవంతులు మీరే.. అందుకోండి ఇళ్లు

కేటగిరీల వారీగా డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక

జియాగూడ, కార్వాన్, న్యూస్‌టుడే: కుల్సుంపురా పోలీస్ కాలనీలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం డ్రా ప్రక్రియ నిర్వహించారు. శాసనసభ్యులు కౌసర్‌మొహియుద్దీన్ డ్రా ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజినీర్ జి.వి.రమణారెడ్డి, డిప్యూటీ సీఈ నరేందర్‌రెడ్డిల నేతృత్వంలో మొదట ఎస్సీ కేటగిరీలో ఎంపికను చేపట్టారు. చీటీని ఓ చిన్నారితో తీయించి ఎంపికైన వారికి శుభాభినందనలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఫిజికల్ హ్యాండికేప్డ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జనరల్ కేటగిరీల వారీగా వరుస క్రమంలో డ్రా కొనసాగింది. కుల్సుంపురా పోలీస్ కాలనీలో సుమారు 4.3 ఎకరాల స్థల విస్తీర్ణంలో 480 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. 480 ఇళ్లకు 2,062 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఎస్టీ, ఫిజికల్ హ్యాండికేప్డ్, ఔట్‌సోర్సింగ్ కేటగిరీల్లో కేటాయించిన ఇళ్ల కోటా కన్నా దరఖాస్తులు తక్కువగా రావడంతో దరఖాస్తుదారులందరికీ ఇళ్లను కేటాయించారు. 480 కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయించడంలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎంతగానో చొరవ చూపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంలో 5వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనుందని, డ్రాలో ఎంపికకాని వారి కోసం రెండో దశలో కూడా కేటాయింపు ఉంటుందని తెలిపారు. వారం రోజుల్లోగానే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమౌతాయని హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తెలిపారు.

అర్హత ఉన్నా పక్కన పెట్టేశారంటూ ఎమ్మెల్యే ముందు పలువురి ఆందోళన

లబ్ధిదారుల ఎంపికకు డ్రా తీయిస్తున్న ఎమ్మెల్యే

అర్హులమైనా పక్కకు పెట్టడం అసమంజసం

తాము దరఖాస్తు చేసుకున్నా అనర్హులని పేర్కొన్నారంటూ పలువురు సభా వేదిక వద్ద ఆందోళన చేపట్టారు. ఎప్పుడో కొన్నేళ్ల క్రితం తమ పేరిట ఉన్న ఆస్తులను తాము కాలక్రమంలో తమ కుటుంబ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితుల కారణంగా అమ్మేసుకుని ప్రస్తుతం అద్దె ఇళ్లల్లో నివాసముంటున్నా కూడా తమను అనర్హుల జాబితాలో పక్కకు పెట్టడం సరికాదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తమను కూడా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మండగిరి స్వామియాదవ్, నజీరుద్దీన్, హారున్ ఫర్హాన్, వజీర్‌సమాహ్, అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

● భర్త చనిపోయి బాధలు పడ్డా:

గత కొన్ని యేళ్ల క్రితం నీటి సంపులో పడి నా భర్త హఠాన్మరణం చెందాడు. నా కూతురు, కుమారుడిని మోచీ కుల వృత్తి చేసుకుంటూ పోషిస్తున్నాను. సొంతిల్లు లేక అనేక అవస్థలపాలయ్యాం. కొన్నేళ్లుగా మా కుటుంబానికి అన్నీ కష్టాలే.. ఇన్నాళ్లకు సొంతిల్లు రావడం ఆనందంగా ఉంది.

-గైకోట్ లక్ష్మీబాయి

మాకు దక్కిన గొప్ప వరం

-మా కుటుంబం మూడు సార్లు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తులు చేశాం.. ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగాం.. కూలీ పనులు చేసుకుంటూ.. అద్దె ఇళ్లల్లో అనేక అవస్థలు, అవమానాలకు గురయ్యేవారం. ఇప్పుడు సొంతిల్లు దక్కడం మా ఆత్మాభిమానాన్ని నిలుపుకునేలా చేసింది. ఇది మా కుటుంబానికి దక్కిన గొప్ప వరం.

-బానోత్ విజయ, ఇమాంపుర

డ్రాలో ఎంపికవ్వడంతో సభావేదికపై కన్నీటిపర్యంతమౌతున్న లబ్ధిదారుడు

డబ్బు చెల్లింపులో వెసులుబాటు కల్పించాలి

గత 40 యేళ్లుగా మా కుటుంబం అద్దె ఇళ్లల్లో ఉంటూ ఆర్థికంగా ఎంతో నష్టపోవడమే కాకుండా స్థిర నివాసం లేక ఎన్నో ఏరియాలు తిరుగుతూ అద్దె ఇళ్లల్లో అనేక అవమానాలు భరించాల్సి వచ్చేది. మాకూ ఒక సొంతిల్లు ఏర్పడాలనే ఈ వార్త కోసం ఇంతకాలం తపించిపోయాం.. నేడు సాకారమవడం ఆనందంగా ఉంది. కాకపోతే లబ్ధిదారుడి వాటా రూ.6లక్షల డబ్బును చెల్లించే వాయిదాల్లో మరింత వెసలుబాటు కల్పించాలి.

- మద్దిరాల శోభారాణి, కార్వాన్

అత్యవసరం సరే.. అప్రమత్తం చేయరా?

టోలిచౌకి చౌరస్తా సమీపంలోని రద్దీ రహదారిలో ఏర్పాటు చేసిన మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఇది.. సాధారణంగా అత్యవసర సమయాలలోనే దీన్ని ఏర్పాటు చేస్తారు. అప్రమత్తం చేస్తూ వాహనదారులకు కనిపించేలా సూచికలను ఏర్పాటు చేస్తారు. ఆ తరువాత ఒకట్రెండు రోజుల్లో కొత్తది ఏర్పాటు చేస్తారు. కానీ ఇక్కడ అటు పైవంతెన, ఇటు ఇరుకైన దారి ఉండగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పెట్టి ప్రమాదకరంగా ఇలా వదిలేశారు. ఇకనైనా అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు. -ఈనాడు, హైదరాబాద్

జియాగూడలో దోమల నివారణకు కృషి

జియాగూడ, న్యూస్‌టుడే: దోమల బెడద నివారణ కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తగిన చర్యలు ముమ్మరం చేయిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేత ఉస్మాన్ బిన్ మొహమ్మద్ అల్ హజ్రీ పేర్కొన్నారు. సోమవారం మూసీనది ఒడ్డున ఫాగింగ్, రసాయనాల పిచికారీని ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ నేతలు వినోద్‌చౌగ్లే, దర్శన్‌కుమార్, నవీన్‌కుమార్, ఆనంద్‌కుమార్ ముదిరాజ్, మాధవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేపాల్ వరదల్లో మృతులకు నివాళులు

చార్మినార్, న్యూస్‌టుడే: అకాల మరణం పొందిన నేపాల్ మృతుల కుటుంబాలకు తెలంగాణ బసవ కేంద్రం తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం కోకరివాడిలోని తెలంగాణ బసవ కేంద్రం కార్యాలయంలో ఆ కేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగనాథ్ మాశెట్టి, ప్రతినిధులు బాబు మాశెట్టి, నాగరాజు శీల్వంత్, రాజేష్, బీమ్, శివ తదితరులు మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

మహేష్‌బాబు ఫౌండేషన్‌తో బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ భాగస్వామ్యం

అబిడ్స్, న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణ, వెల్‌నెస్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, మహేష్‌బాబు ఫౌండేషన్ మధ్య సాంకేతిక భాగస్వామ్యం కుదిరింది. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. సమాజ ఆరోగ్య, వెల్‌నెస్ కార్యక్రమాలకు మద్దతుగా బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ రూపొందించిన 'బ్లూహెల్త్' ప్లాట్‌ఫామ్‌ను వినియోగించేందుకు ఈ భాగస్వామ్యం ఏర్పడింది. దీన్లో తొలి కార్యక్రమంగా ఆగస్టు 31న 'జీఎంబీ లైఫ్' పేరుతో నివారణాత్మక ఆరోగ్య పరీక్షలు, వెల్‌నెస్ సేవల కోసం ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించారు. తర్వాతి దశలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో బ్లూహెల్త్ ఆధారిత ఆరోగ్య కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని బ్లూ క్లౌడ్ సాఫ్టెక్, మహేష్‌బాబు ఫౌండేషన్ నిర్ణయించాయి.

దివ్యాంగుడికి తిరిగొచ్చిన సెల్

ప్రసాద్‌గౌడ్‌కు మొబైల్‌ఫోన్ అప్పగిస్తున్న నాంపల్లి పోలీసులు

నాంపల్లి, న్యూస్‌టుడే: మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఓ దివ్యాంగుడికి నాంపల్లి పోలీసులు వెతికి తిరిగి అతడి ఫోన్‌ను అప్పగించి తమ వృత్తిధర్మాన్ని చాటుకున్నారు. ఈ మేరకు నాంపల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.సైదులు కథనం ప్రకారం... మేడ్చల్‌లో ఓ హాస్టల్‌లో ఉంటున్న దివ్యాంగుడు మోడెం ప్రసాద్‌గౌడ్ ఇటీవల ఊబెర్ బైక్‌పై నాంపల్లిలోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లాడు. ఆ సమయంలో అతడి సెల్ పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు ప్రకారం నాంపల్లి పోలీసులు సీసీ ఫుటేజీలు, సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎట్టకేలకు ఆ మొబైల్ ఫోన్‌ను ఓ వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు హాస్టల్‌కు వెళ్లి తిరిగి బాధితుడు ప్రసాద్‌గౌడ్‌కు ఫోన్ అప్పగించారు. ఐబీపీఎస్ ఆస్పిరెంటైన ప్రసాద్‌గౌడ్‌కు తన లిపికి సంబంధించిన పలు యాప్‌లు పొందుపర్చి ఉన్న ఆ ఫోన్ తిరిగి దక్కడంతో ఆనందం వ్యక్తం చేశాడు.

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం

కేశవగిరి, న్యూస్‌టుడే: ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ కె.సత్యనారాయణ అన్నారు. సోమవారం చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను తమకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ రాజారావు, వెటర్నరీ సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వదలం

కార్వాన్, న్యూస్‌టుడే: టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఆదివారం రాత్రి పొద్దుపోయాక మిషన్ చబుత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల్సుంపురా ఏసీపీ వి.తిరుపతి, ఇన్‌స్పెక్టర్ జి.బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. అర్ధరాత్రి దాటినా వీధుల్లో తిరిగే యువకులను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ చేశారు. అనవసరంగా వీధుల్లో తిరిగితే శిక్షలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని వదలబోమని స్పష్టం చేశారు. అనుమానం కలిగించే వ్యక్తులను, వాహనాలను, ప్రదేశాలను తనిఖీ చేశారు.

బోడకాకర.. తినండి కరకరా

నారాయణగూడ, న్యూస్‌టుడే: వర్షాకాలం వచ్చిందంటే కూరగాయల మార్కెట్‌లో, తోపుడు బండ్ల మీద కాకరకాయ పోలికలతో ఆకుపచ్చరంగులో చిన్నగా గుండ్రంగా లేదా కోలగా ఉండి పైభాగంలో మృదువైన ముళ్లు, కుచ్చులుగా కనిపించే 'ఆగాకరకాయ' గురించి ఎంత మందికి తెలుసు. అదేనండి వాడుకలో 'బోడకాకర, ఆకాకర, బొంత కాకర, అడవి కాకర', 'కకోడా', ఆంగ్లంలో 'స్పైనీ గౌర్డ్, టీసెల్ గౌర్డ్' ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. ఇది కాకరకాయలాగున్నా.. చేదుగా ఉండదు. సాధారణంగా జూన్ నుంచి అక్టోబరు వరకు ఇవి దొరుకుతాయి. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.200 వరకు ధర పలుకుతోంది. విటమిన్‌లు, ఖనిజాలు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వీటిని తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యనిపుణుడు శ్రీనివాస్‌రావు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా పండే ఈ రకమైన కాకరకాయను ప్రస్తుతం రైతులు నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నారు. నగరంలోని రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లతో పాటు తోపుడు బండ్లపై నిగనిగలాడుతూ కనిపిస్తున్నాయి. వీటితో వేపుడు చేసుకోవచ్చు, కూరగా వండుకోవచ్చు. పచ్చడి కూడా చేసుకోవచ్చు.

ఆగాకరకాయలు

వీటిని వండినప్పుడు మాత్రం ఆహ్లాదకరమైన, మట్టి వాసనతో కూడిన రుచి ఉంటుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఇవి

● రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించడానికి సహాయపడుతుంది. అందువల్ల మధుమేహంతో బాధపడేవారికి ఎంతో ఉపయోకరమైంది. ● ఇందులో ఫైటో-న్యూట్రియంట్లు, విటమిన్-సి, ఫోలేట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్లను దరిచేరనివ్వదు. ● అలాగే బోడకాకరలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేసేలా చేస్తుంది. ● ఇందులో ఉండే ఫోలేట్‌లు గర్భిణులకు ఎంతో మేలు. గర్భస్థ శిశువు ఎదుగుదలకు, కొత్త కణాల వృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ● విటమిన్-ఏ పుష్కలంగా ఉండటం వల్ల కంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. కంటి చూపు మెరుగవుతుంది. ● వీటిలోని న్యూట్రియంట్లు శరీరంలోని క్యాన్సర్ కారకాలను నాశనం చేయడంలో సహాయపడుతుంది. దీంతో పాటు ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకం. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అలాగే కాలేయ సమస్యలు అంటే పచ్చకామెర్లు, అర్షమొలలు (పైల్స్) నివారణకు బోడకాకర మంచి ఔషధమని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాదూ..శరీరంలోని కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదండి ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ● గుండెకు ఆరోగ్యాన్నిస్తుంది. పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

భారతీయ జీవిత బీమా సంస్థ
LIC 70 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
LIC
(70th Anniversary) Guaranteed by (Govt of India)
SABSE PHALE LIFE INSURANCE
+ Children Financial Secure Future goal
+ Daughter Marriage Plan
Age Limit 0 to 65 Male/Female
B. KUMAR Ph : 9550879643
B. SWARUPA Ph: 8801223143
Office Address : Gudimalkapur Road LIC Office Cb-13 City Branch, Mehdipatnam, Hyd, TG - 500028

LIC
LIC FORMATION DAY GREETINGS
HAPPY 70th BIRTHDAY TO LIC OF INDIA
70 సంవత్సరాల విశ్వాసం, సేవల పరంపర...
ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించిన LIC కి
హృదయపూర్వక శుభాకాంక్షలు
70 OF TRUST & SERVICE 1956-2026
మీ LIC సేవల కోసం సంప్రదించండి.(Agent)
90 3000 6774
ప్రశాంత్ గౌడ్ (Agent)
శుభాకాంక్షలు

LIC కార్పొరేషన్ 70వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ పిల్లల ఉన్నత చదువులు, కుమార్తె వివాహం లేదా మీ రిటైర్మెంట్ లైఫ్... ప్లాన్ ఏదైనా, సరైన బీమా రక్షణతో మీ కలలను నిజం చేసుకోండి పూర్తి వివరాల కోసం మరియు మీ సంపాదనకు తగ్గ ఉత్తమ పాలసీల కోసం ఈరోజే వెంటనే సంప్రదించండి.
మీ కుటుంబ భవిష్యత్తుకు నమ్మకమైన రక్షణ - లైఫ్ ఇన్సూరెన్స్!
జీవితంలో అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు మీ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఉండాలంటే సరైన బీమా ఎంతో ముఖ్యం.
తక్కువ ప్రీమియంతో ఎక్కువ రక్షణ పొందే సువర్ణావకాశం.
పాలసీల రకాలు: టర్మ్ ప్లాన్స్, సేవింగ్స్, రిటైర్మెంట్ మరియు పిల్లల చదువుల కోసం ప్రత్యేక ప్లాన్స్.
ఆదాయపు పన్ను మినహాయింపు (Tax Benefits)
ఈ రోజే మమ్మల్ని సంప్రదించండి. K. NARAYANA
Ph: 9100995651, 7993544047

(c) eenadu

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

షాబాద్, న్యూస్‌టుడే: పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. సోమవారం రుద్రారంలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు బంద కృష్ణ, సంజీవరెడ్డి, నర్సింహులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

'అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు'

షాద్‌నగర్, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేస్తుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 150 మంది లబ్ధిదారులకు రూ.50 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ ఛైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్: 8008573330	చేవెళ్ల: 9866948348
మణికొండ: 6305837226	షాద్‌నగర్: 8008573907
శంషాబాద్: 9963096353	బండ్లగూడజాగీర్: 8008573269

చేవెళ్ల, కొందుర్గు, షాబాద్, న్యూస్‌టుడే:

? సంగారెడ్డి నగర్ కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.
– శ్రీనివాస్, చేవెళ్ల

✓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
– నరేందర్, మున్సిపల్ మేనేజర్, చేవెళ్ల

? శాస్త్రిపురం మైలార్‌దేవుపల్లి రైల్వేస్టేషన్ (బ్రిడ్జి పరిసరాల్లో) నేరగాళ్లు హల్‌చల్ చేస్తున్నారు.
– వంశీ, మైలార్‌దేవుపల్లి

✓ నిఘా పెట్టి శాంతి భద్రతలను కాపాడతాం.
– శ్రీనివాస్, మైలార్‌దేవుపల్లి ఠాణా ఇన్‌స్పెక్టర్

? హైతాబాద్‌లో రోడ్డుపై మురుగునీరు పారుతోంది. సమస్య పరిష్కరించండి.
– రవి, హైతాబాద్

✓ సమస్య పరిష్కరిస్తాం.
– కర్రి శాంతమ్మ, సర్పంచి హైతాబాద్

వెలవెలబోతున్న ప్రజావాణి

• ప్రభుత్వ ఉత్తర్వులను పట్టించుకోని యంత్రాంగం

మొయినాబాద్‌లో ఖాళీగా కూర్చున్న అధికారులు

'ప్రజావాణిని మండల స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించాం. అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించే కార్యక్రమంలో విధిగా హాజరుకావాలి. వచ్చిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కరించాలి'.
–సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

'అన్ని మండలాల్లోనూ ప్రజావాణిని తప్పనిసరిగా నిర్వహించాలి. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది'.
–రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరిక

మొయినాబాద్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజావాణి' కార్యక్రమంపై అధికారులు ఉదాసీనత వీడట్లేదు. మూడు వారాల క్రితమే ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో ప్రారంభించింది. అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండల పరిషత్ కార్యాలయంలో 24 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు హాజరుకావాల్సి ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. సోమవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. కార్యక్రమం నిర్వహణలో డొల్లతనం వెలుగు చూసింది. మండల స్థాయిల్లో కొన్ని కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమ నిర్వహణలో అన్నీ తానై వ్యవహరించాల్సిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు హాజరుకాలేదు. దీంతో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా పోలీసు, సాంఘిక సంక్షేమ, మున్సిపల్, విద్యుత్తు, అటవీ, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు ప్రజావాణికి రాలేదు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆరు వినతులు మాత్రమే వచ్చాయి. రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ విభాగాలకు సంబంధించిన వినతులు అందాయి.

• కొన్ని శాఖల అధికారుల గైర్హాజరు

ప్రచారం కరవు..

గతంలో కలెక్టరేట్‌లోనే కొనసాగిన ప్రజావాణిని.. ఇటీవల ఆర్డీవో పరిధిలోనూ చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం.. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోనూ నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చింది. ప్రజావాణిపై పల్లెల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. అధికారులు మాత్రం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికీ కొంతమంది బాధితులు.. కొంగరకలాన్‌లోని కలెక్టరేట్‌కు పరుగులు తీస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు ప్రజావాణికి సహకరించాల్సి ఉండగా.. ఆ దిశగా ఎలాంటి అడుగులు ముందుకు పడట్లేదు. ప్రచారలేమి స్పష్టంగా ఉంది. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో ఇచ్చే వినతులకు పరిష్కారం లభించదేమోనన్న అనుమానం బాధితుల మదిలో బలంగా ఉంది.

• ప్రజావాణికి 24 శాఖల మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలి. సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోతే.. ఎంపీడీవోకు సమాచారం ఇవ్వాలి. కిందిస్థాయి అధికారిని కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలి. • పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొనాలి. • డివిజన్, జిల్లా స్థాయికి సంబంధించిన వినతులు వస్తే.. అక్కడికి నివేదించాలి. ఇక్కడ మాత్రం అలాంటి చర్యలు తీసుకోవట్లేదు. • వచ్చిన వినతుల్లో అప్పటికప్పుడు ఎన్ని పరిష్కరించారు.. ఎప్పటిలోపు పరిష్కరిస్తారన్న దానికి సంబంధించి రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇదే సమాచారాన్ని కలెక్టరేట్‌కు పంపించాలి. • కార్యక్రమానికి హాజరైన అధికారుల్లో ఎక్కువ మంది ఫోన్లలో బిజీగా కనిపించారు.

కేసులను సత్వరమే పరిష్కరించాలి

పోలీసులతో సమీక్షిస్తున్న అదనపు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పోలీసులకు సూచించారు. రాజేంద్రనగర్ ఏసీపీ కార్యాలయంలో సోమవారం వివిధ ఠాణాల పోలీసులతో ఆయన సమీక్షించారు. గణపతి నవరాత్రులు సందర్భంగా తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి వారికి తగిన సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ ఎస్.శ్రీనివాస్, అదనపు డీసీపీ ఏఎస్ రావు, ఏసీపీ టి.శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య, రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో పనిచేస్తే గుర్తింపు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

షాద్‌నగర్, న్యూస్‌టుడే: సేవాభావంతో పని చేస్తే గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. పాపిరెడ్డిగూడ జీహెచ్‌ఎం కొప్పునూరి శ్రీశైలం పదవీవిరమణ కార్యక్రమం సోమవారం షాద్‌నగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు లేకపోతే సమాజంలో అక్షరచైతన్యం ఉండదన్నారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మాజీ ఛైర్మన్ కొందూటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్, న్యూస్‌టుడే: సమాజసేవలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని భాజపా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పేర్కొన్నారు. సోమవారం తాళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నార్సింగి, న్యూస్‌టుడే: సీఎంసీ నార్సింగి సర్కిల్-45 పరిధి గిరిగిరిగడ్డలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను నార్సింగి సర్కిల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సోమవారం కూల్చి వేశారు. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన 5 అక్రమ నిర్మాణాలను గుర్తించిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.. వాటిని కూల్చి వేశారు.

గ్రామ కార్యదర్శిపై ఫిర్యాదు

శంషాబాద్, న్యూస్‌టుడే: చౌదరిగూడ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మల్లేష్, సుధాకర్, పెంటయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ సోమవారం శంషాబాద్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ ఆదాయ, వ్యయాలపై సమగ్ర విచారణ చేయాలని వినతిపత్రంలో కోరారు.

బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: కిస్మత్‌పూర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నాలుగు వినతులు వచ్చాయి. డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: పెంజర్ల గ్రామ శివారులోని మామిడి చెరువును ఆక్రమించి షెడ్లు నిర్మిస్తున్నారని స్థానిక వ్యాపారి మొయినుద్దీన్ సోమవారం మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివిధ అంశాలపై 5 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.

క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

శంకర్‌పల్లి, న్యూస్‌టుడే: శంకర్‌పల్లి, చేవెళ్ల మండల జోన్ లెవెల్ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక సోమవారం బీపీఆర్ స్టేడియంలో సందడిగా జరిగింది. అండర్ 14, 17 విభాగాల్లో జరిగిన ఎంపికలో చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఆడేందుకు 34 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జోన్ జనరల్ సెక్రటరీ అరుంధతి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీందర్‌రావు, క్రీడా ఉపాధ్యాయులు బసవరాజు, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

చేవెళ్ల, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) హైదరాబాద్ చాప్టర్ ఛైర్‌పర్సన్ గడ్డం సీతారంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలో ఫిక్కీ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం, టైలరింగ్‌లో 45 రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సోమవారం ఆమె ధ్రువపత్రాలు అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవర సమత, కౌన్సిలర్లు శైలజ, కల్యాణి, మనీషా, సువర్ణ, మాధవి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి ఎంపికకు కసరత్తు షురూ

మహేశ్వరం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇందుకోసం ఏఐసీసీ నియమించిన పరిశీలకుడు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ ఎంపీ మోహన్ సోమవారం గాంధీభవన్‌లో ఆ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మొత్తం 42 మంది దరఖాస్తు చేసుకోగా.. సోమవారం 38 మంది హాజరయ్యారు. వారితో మోహన్ ముఖాముఖి(ఒక్కొక్కరితో విడివిడిగా) మాట్లాడారు. వివిధ అంశాలకు సంబంధించిన మొత్తం 18 ప్రశ్నలున్న పత్రాన్ని అందించి, దాన్ని పూరించాక మళ్లీ తీసుకున్నారు. హాజరైన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి, జగదీశ్‌గౌడ్, భీంభరత్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పారిజాత ఉన్నారు.

విద్యార్థులకు సమగ్ర విద్యపై అవగాహన

నార్సింగి, న్యూస్‌టుడే: గండిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, డిజిటల్ విద్య, పర్యావరణ పరిరక్షణపై జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గండిపేట సీ1 ఇండియా ఎండీ, కంట్రీ హెడ్ చంద్ బద్రోజు, సీనియర్ డైరెక్టర్లు రాజేష్ తాటినేని, రామస్వామి, చంద్రశేఖర్, హారిక తోట, శ్రీనివాస్ తేజపు, మేనేజరు శైలజ కుమారి పాల్గొన్నారు. కార్యక్రమంలో గుడిమెట్ల రవీంద్రరెడ్డి, జాగృతి ఫౌండేషన్ సభ్యులు రామచంద్ర, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 5 కంప్యూటర్లు, 230 మంది విద్యార్థులకు బ్యాగులు అందజేశారు.

'భాజపా కార్యాలయంపై దాడి హేయం'

కొందుర్గు, న్యూస్‌టుడే: భాజపా కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్యగా కొందుర్గు మండల భాజపా అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి అభివర్ణించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే హక్కు ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఉందని పేర్కొన్నారు.

మూసీ ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదు

శంకర్‌పల్లి, న్యూస్‌టుడే: మూసీనది బఫర్ జోన్‌లో ఆక్రమణలను తొలగించాలని కోరుతూ పొద్దటూర్ గ్రామస్థులు సోమవారం శంకర్‌పల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మోకిల, పొద్దటూరు పరిధిలో మూసీనది కాలువ బఫర్ జోన్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి: సీపీఎం

నార్సింగి, న్యూస్‌టుడే: పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గండిపేట మండల సీపీఎం కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ నాయకులు సోమవారం గండిపేటలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులు అశోక్, మేకల అశోక్, కవిత, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు ఎస్సైకి సన్మానం

కొందుర్గు, న్యూస్‌టుడే: శాంతి భద్రతలను కాపాడడంలో అందరూ సహకరించాలని కొందుర్గు ఎస్సై వరప్రసాద్ కోరారు. సోమవారం భారాస, భాజపా నేతలు.. ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్ పటేల్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, రాములు, లక్ష్మీకాంత్‌రెడ్డి, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అపహరణకు యత్నం

కొత్తూరు, న్యూస్‌టుడే: మూడేళ్ల చిన్నారిని అపహరించేందుకు యత్నించిందని ఓ మహిళను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నారాయణగూడ కాలనీలో ఆదివారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఓ ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని గుర్తుతెలియని మహిళ తన వెంట తీసుకెళుతుండగా స్థానికులు పట్టుకున్నారు. పోలీసులకు అప్పగించారు. పులిచర్లకుంటతండాకు చెందిన పాత్లావత్ బుజ్జిగా గుర్తించారు.

ద్విచక్ర వాహనాలకు నిప్పు

నార్సింగి, న్యూస్‌టుడే: హైదర్షాకోట్‌లోని సాయిహర్షకాలనీలో సోమవారం తెల్లవారుజామున ఓ భవనం పార్కింగ్ స్థలంలో నిలిపిన నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. మరో నాలుగు వాహనాలు, వాషింగ్ మిషన్ పాక్షికంగా కాలిపోయాయి. అక్కడకు నార్సింగి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించి.. ఈ ఘటనకు చైతన్య అనే వ్యక్తి కారణంగా గుర్తించారు. భవనంలో నివసిస్తున్న ఓ వ్యక్తితో అతనికి ఉన్న వివాదం కారణంగా ఓ వాహనానికి నిప్పు పెట్టాడు. ఆ మంటలు పక్కనే ఉన్న వాహనాలకు వ్యాపించాయి. నిందితుడిని అరెస్టు చేస్తామని ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి

విద్యార్థులతో చేవెళ్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవర సమత

చేవెళ్ల, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని చేవెళ్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవర సమత పేర్కొన్నారు. సంస్కృతి స్కూల్ ఆధ్వర్యంలో పామెనలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రెహనా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, శైలజ, కల్యాణి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు లభిస్తుంది

షాబాద్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

షాబాద్, న్యూస్‌టుడే: పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్‌లో పార్టీ సమావేశం మండల నూతన అధ్యక్షుడు పెంటారెడ్డి అధ్యక్షతన జరిగింది. నర్సింహారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ చేవెళ్ల నియోజకవర్గ బాధ్యుడు భీంభరత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, సర్దార్‌నగర్ మార్కెట్ ఛైర్మన్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని వినతి

చేవెళ్ల, న్యూస్‌టుడే: 58 సంవత్సరాల పైబడి అర్హులైన పేదలకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కౌన్సిలర్ మీనాక్షి, సత్యనారాయణ, పార్టీ నాయకులు పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, మధు, సామ కృష్ణారెడ్డి, రవి, గణేష్, వెంకటేశ్, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాపులో గంజాయి చాక్లెట్ల విక్రయం

నిందితుడికి ఐదేళ్ల కారాగారం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: పాన్‌షాపు ముసుగులో నిషేధిత గంజాయి చాక్లెట్లను విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితుడికి న్యాయస్థానం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.25వేల జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్‌లోని గణేష్‌నగర్‌లో రవీంద్ర బెహ్రా(42) నిర్వహిస్తున్న పాన్‌షాపులో గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్నట్లు శంషాబాద్ జోన్ (ప్రస్తుతం చార్మినార్) ఎక్సైజ్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఉన్నతాధికారుల అనుమతితో 2018 అక్టోబరు 28 సాయంత్రం తనిఖీ నిర్వహించారు. అతడు కూర్చునే సీటు పక్కనే ఉన్న తెల్లని సంచిలో 28 అనుమానాస్పద ప్యాకెట్లు గుర్తించారు. ఒక దాంట్లో 40 గంజాయి చాక్లెట్లు లభ్యమయ్యాయి. అన్ని ప్యాకెట్లలో కలిపి సుమారు ఐదున్నర కిలోల చాక్లెట్లున్నట్లు అధికారులు కనుగొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ఒడిశాలో 50 ప్యాకెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి పాన్‌షాపులో పెట్టి 22 ప్యాకెట్లను అధిక ధరకు అమ్మేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. మిగితా వాటిని స్వాధీనం చేసుకొని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండుకు తరలించారు. అదనపు పీపీ మంజులాదేవి కోర్టులో ప్రాసిక్యూషన్ నిర్వహించగా.. రంగారెడ్డిజిల్లా 13వ అదనపు సెషన్స్ కోర్టు జడ్జి ఎం.వాణి సోమవారం తీర్పునిచ్చారు.

మట్టి నింపి.. ప్లాట్లు చేసి.. పరిశీలన

కొత్తచెరువు కబ్జాకు యత్నం

చెరువులో పోసిన కుప్పలు

శంకర్‌పల్లి, న్యూస్‌టుడే: శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలోని కొత్తచెరువు ఆక్రమణకు గురవుతోంది. అక్రమార్కుల కన్ను చెరువు భూములపై పడింది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆది, సోమవారం టిప్పర్లతో మట్టిని కుప్పలుగా పోసి చెరువులో నింపుతున్నారు. వాటిని గుట్టుగా చదును చేస్తున్నారు. ఇక్కడ గుంట స్థలం రూ.40 లక్షలకు పైగా పలుకుతోంది. దీంతో చెరువును పూడ్చి స్థలాలుగా అమ్మేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ వరప్రసాద్‌ను వివరణ కోరగా.. పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీ కార్యవర్గం ఎన్నిక

మణికొండ, న్యూస్‌టుడే: అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఫ్లోరా గేటెడ్ కమ్యూనిటీ నూతన కార్యవర్గం కొలువుదీరింది. సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. అనంతరం డైరెక్టర్లు సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయవాది గట్టు కుమార్ కార్తీక్ ఎన్నికలను పర్యవేక్షించారు. అధ్యక్షుడిగా చేతని గోరు, ఉపాధ్యక్షుడిగా రాజ్‌కుమార్ అల్లంరాజు, కార్యదర్శిగా సత్య శ్రీనివాస పవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా వీర శశిధర్ కంచర్ల, కోశాధికారిగా రత్న నలజాల, మహిళా ప్రతినిధిగా జ్ఞానదీప్తి రాయపాటి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ హుస్సేన్, జాన్ వెస్లీ గుమ్మడి, నయన నాయర్ బాధ్యతలు చేపట్టారు. నూతన కార్యవర్గ సభ్యులను ఫెడరేషన్ ప్రతినిధులు కుట్టారి వినోద్ కుమార్, ఆకుల శ్రీనివాస్ అభినందించారు.

సహజ నాలా మళ్లింపు

శంకర్‌పల్లి, న్యూస్‌టుడే: కొండకల్ గ్రామంలో సహజంగా పారుతున్న నాలాను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమకు అనుకూలంగా మళ్లింపు పనులు చేస్తున్నారు. దీంతో ఎగువ నుంచి వచ్చే వరద దిగువన స్థలాలను ముంచెత్తే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాలా ప్రహించే ప్రాంతం నుంచి.. అర ఎకరం దూరానికి వ్యాపారులు పైపులు వేసి నాలాను మళ్లిస్తున్నారు. దీంతో వరద ఎక్కువగా వచ్చిన సమయంలో ముంపు సమస్య వస్తుందని పలువురు వివరిస్తున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ ఏఈ వరప్రసాద్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా... పనులు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

నాలాను తరలిస్తూ పైపులైన్ ఏర్పాటు

కేఎల్‌హెచ్‌లో అవగాహన ఒప్పందం

ఒప్పంద పత్రాలతో రామకృష్ణ, శ్రీరాం

మొయినాబాద్, న్యూస్‌టుడే: సైబర్ భద్రత విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేసే లక్ష్యంగా హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో అజీజ్‌నగర్‌లోని కేఎల్‌హెచ్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీరాం సంతకాలు చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ భద్రత రంగంలో విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనకరమైన అవకాశాలను కల్పించేందుకు విద్యా బోధనతో పరిశ్రమల నైపుణ్యాన్ని అనుసంధానం చేయడం ఈ భాగస్వామ్య ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ రామకృష్ణ పేర్కొన్నారు. కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కోనేరు లక్ష్మణ్ హవీష్ ఈ ఒప్పందం జరగడంపై హర్షం వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం


హసన్‌నగర్‌లో పర్యటిస్తున్న ఎంఐఎం ఇన్‌ఛార్జి మహ్మద్ ముబీన్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్‌ఛార్జి, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అన్నారు. సోమవారం హసన్‌నగర్ ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో తాగునీటి సమస్య గురించి స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ కొత్తగా తాగునీటి పైపులైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరీఫ్, ఎంఐఎం నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

కొందుర్గు: గ్రామాభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని కొందుర్గు ఎంపీడీవో శ్రీరామ్ అన్నారు. సోమవారం గంగన్నగూడ సర్పంచి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనచైతన్య కాలనీలో వసతులు కల్పించండి

మణికొండ, న్యూస్‌టుడే: మణికొండ జనచైతన్య కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి కోరారు. ఆయన ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు.. స్థానిక సమస్యలను సోమవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వివరించారు.

అంగన్‌వాడీ టీచర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

శంషాబాద్, న్యూస్‌టుడే: మహేశ్వరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రాజెక్టు అధికారి శాంతిశ్రీ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన మహిళలు(19-40) అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్ సైట్‌లో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడికి సన్మానం

శంషాబాద్: తెలంగాణకు విచ్చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు విజయ్‌కుమార్‌కు టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జల్‌పల్లి నరేందర్ ఆధ్వర్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో సోమవారం ఘన స్వాగతం పలికారు.

ఎమ్మార్పీఎస్ కమిటీల నియామకం

చేవెళ్ల: ఎమ్మార్పీఎస్ బలోపేతంలో భాగంగా నూతన కమిటీల నియామకం చేపట్టినట్లు జిల్లా మాజీ అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శివశంకర్ మాదిగ తెలిపారు. మండల కమిటీ అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, విజయ్‌కుమార్, ప్రవీణ్, ప్రధాన కార్యదర్శులుగా యాదయ్య, రాజేందర్, మున్సిపల్ శాఖ అధ్యక్షుడిగా కె.యాదయ్య, ఉపాధ్యక్షులుగా నగేష్, చందు, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా శాంతికుమార్, మహేందర్‌ను ఎన్నుకున్నారు.

'విలీనాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి'

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విద్యార్థి సేన వ్యవస్థాపకులు శివప్రసాద్ డిమాండ్ చేశారు. సేన షాద్‌నగర్ శాఖ నాయకులు షాద్‌నగర్‌లో ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రిషబ్‌జైన్, పవన్, నర్సింహ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా బోనాల ఊరేగింపు

షాబాద్, న్యూస్‌టుడే: మల్లారెడ్డిగూడ, కొమరబండ గ్రామాల్లో సోమవారం పోచమ్మ, మైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోతరాజుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. గ్రామస్థులు బోనాలను అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమాల్లో సర్పంచులు పద్మమ్మ, సబితా రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్, జంగయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

శంషాబాద్, న్యూస్‌టుడే: బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి చోరీ జరిగిన సంఘటన చౌదరిగూడలో సోమవారం చోటు చేసుకుంది. శంషాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. చౌదరిగూడకు చెందిన బి.ప్రభాకర్, వసంత దంపతులు. శుక్రవారం ఇంటికి తాళం వేసి షాబాద్‌లోని బంధువుల వద్దకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగింది. రూ.2 లక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT VIKARABAD
I.A. No. 316 of 2025
IN
O.S. No. 38 of 2023
BETWEEN:
Y. RAMCHANDRA REDDY ...PETITIONERS/PLAINTIFFS
Vs
MOHD. MOINUDDIN & Others ...RESPONDENTS/DEFENDANTS
11. Dharma Reddy Poreddy.
12. Karnam Naresh Kumar Goud ...Respondents/ Proposed Defendants No. 11 and 12
NOTICE
To,
11. Sri. Dharma Reddy Poreddy, S/o. Narsimha Reddy, aged about 44 years, Occ: Business, R/o H.No. 2-1-112/7, Venkateshwara Colony, Upparpally, Attapur, K.V. Ranga Reddy-500048.
12. Sri. Karnam Naresh Kumar Goud, S/o. Karnam Srinivas Goud, aged about 27 years, Occ: Business, R/o H. No. 4-10-181/A/148, Bopal Nagar, Attapur, K.V. Ranga Reddy-500048.
Whereas, the above said Petitioners have filed I.A. No. 316 of 2025 in O.S. No. 38 of 2023 praying the Hon'ble Court to Implead Respondents/Proposed Defendants No. 11 & 12.
Take Notice that the Hon'ble Senior Civil Judge's Court ordered notice to Respondent/ proposed Defendant No. 11 & 12 in I.A. No. 316 of 2025 in O.S. No. 38 of 2023 which is posted on 17-09-2026 for your appearance either in person or through your authorized agent or through counsel duly instructed before this Hon'ble Senior Civil Judge's Court at Vikarabad, Vikarabad District at 10:30 O' clock to file their objections, failing which the matter will be heard and determined exparty.
// BY ORDER OF THE COURT //
Sd/- K.SRINIVAS RAO, C.KAPIL DEV, Advocates
Office. H.No. 4-2-173, LIG Colony, Opposite. Passport Office, Ramaiahguda Road, Vikarabad.
Ph: 9246362213.

(c) eenadu

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
LIC FORMATION DAY GREETINGS
70th ANNIVERSARY - LIC OF INDIA
మాయొక్క ఇబ్రహీంపట్నం ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్లకు,
శ్రేయోభిలాషులకు మరియు పాలసీదారులకు శుభాకాంక్షలు
LIC ఏజెంట్‌గా చేరి ప్రతి నెల 7,000/-
స్థిర ఆదాయంతో పాటు కమీషన్ పొందండి
వివరాలకు సంప్రదించండి కృష్ణ గౌతమ్ (DEVELOPMENT OFFICER)
PH: 9948482512, LIC - IBRAHIMPATNAM BRANCH

CAN FIN HOMES LIMITED
Your trusted Housing Finance Company now @ MAHESHWARAM
Can Fin Homes Limited
opens its new branch on 31/08/2026 @
MAHESHWARAM
Plot No 33 Sy No 319/1A&D, 2nd Floor,
Thukkuga Village & GP, H/o Mankhal, Maheshwaram,
Rangareddy District Telangana-501359.
Tel: +91 9187699366
ALL ARE WELCOME
Attractive Interest Rates*
Can Fin Homes Ltd (Sponsor : CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
*Conditions apply.
Regd. Office: No.29/1, Sir M N Krishna Rao Road, Lalbagh West, Basavanagudi, Bengaluru - 560 004. CIN: L85110KA1987PLC008699. www.canfinhomes.com
Call Toll Free: 1800-203-4488

నియామకం

మహేశ్వరం: భాజపా రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యుడిగా సిద్దోజు మాధవచారి నియమితులయ్యారు. ఆ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ రాజమౌళి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

మహేశ్వరం

• మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

ప్రజావాణికి 70 అర్జీలు

ఆదిభట్ల: ప్రజావాణిలో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం కొంగరకలాన్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 70 ఫిర్యాదులు అందినట్లు వివరించారు.

అదృష్టం కలిసొచ్చి.. సొంతింటి కల నెరవేరి

• లక్కీ డ్రాతో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

ఎంపికైనవారి పేర్లు చదువుతున్న హౌసింగ్ బోర్డు అధికారిణి

బాలాపూర్, న్యూస్‌టుడే: క్యూర్ పరిధిలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లిలో నిర్మించే హౌసింగ్ టవర్స్‌లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతున్నామని తెలంగాణ హౌసింగ్ బోర్డు హైదరాబాద్ సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.బాబురావు తెలిపారు. వివిధవర్గాల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన నేపథ్యంలో.. లబ్ధిదారుల ఎంపిక కోసం బడంగ్‌పేటలోని ప్రజాభవన్‌లో సోమవారం హౌసింగ్ సొసైటీ అధికారులు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం నాలుగు బ్లాక్‌లు నిర్మిస్తున్నామని.. ఒక్కో బ్లాక్‌లో 10 అంతస్తులు, ఒక్కో అంతస్తుకు 12 ఫ్లాట్లు ఉంటాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మొత్తం 1080 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 653 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 480 ఫ్లాట్లు నిర్మిస్తుండటంతో.. రిజర్వేషన్ ప్రక్రియ ఆధారంగా సంబంధిత ఇళ్లు కేటాయిస్తున్నామన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇంటి విలువ రూ.11 లక్షలని, ప్రభుత్వ రాయితీ రూ.5 లక్షలు పోను.. మిగతా రూ.6 లక్షలను లబ్ధిదారులు భరించాలన్నారు. ఇళ్ల కేటాయింపు జరిగినవారి ఫోన్లకు సంక్షిప్త సమాచారం వస్తుందని.. ఆ తర్వాత రూ. లక్ష కట్టాల్సి ఉంటుందని, మిగతా మొత్తాన్ని విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

చివరివరకు నిరీక్షించాం: - పెద్దమాల చందన, అల్మాస్‌గూడ

ఏళ్లుగా అద్దెకు ఉంటూ అనేక కష్టాలు ఎదుర్కొంటున్న మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రావడం ఆనందంగా ఉంది. డ్రా ప్రక్రియలో మా పేరు వస్తుందో లేదోనన్న భయంతో చివరివరకు నిరీక్షించాం. ఎట్టకేలకు అధికారులు పేరు చదవడంతో ఒక్కసారిగా కళ్లల్లో ఆనందబాష్పాలు ఆగలేదు.

అద్దె కష్టాలు తీరనున్నాయి: -మాలోతు శ్రీలత, కొత్తపేట

ఇళ్లలో పనిచేసుకుంటూ ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తున్నాం. ప్రతి నెలా రూ.5 వేలు అద్దెగా చెల్లించాల్సి రావడం భారంగా మారింది. ఇందిరమ్మ ఇంటికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా.. లక్కీ డ్రాలో నా పేరు రావడం అదృష్టంగా భావిస్తున్నాను.

హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న సబితారెడ్డి

బాలాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి దాదాపు వెయ్యి రోజులవుతున్నా.. ఎన్నికల హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అధికారమే లక్ష్యంగా ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజలకు హామీలిచ్చిన కాంగ్రెస్, అనంతరం వాటి అమలును విస్మరించిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో అర్హుల జాబితాను సేకరించి సంక్షేమ పథకాలను అందించామని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలనూ రద్దు చేయాలని యోచిస్తుండటం తగదన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

ఇబ్రహీంపట్నం: 'కాంగ్రెస్ 420 మోసాల' పేరిట పోరుబాట నిర్వహిస్తున్నట్లు భారాస జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చెప్పారు. శేరిగూడలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. నేతలు ప్రశాంత్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ శుభాకాంక్షలు
నాన్న - అమ్మ
కీ॥శే॥ రెడ్డిగళ్ళ నాగయ్య
కీ॥శే॥ రెడ్డిగళ్ళ మల్లమ్మ
తుక్కుగూడ డివిజన్ - 66 (GHMC) ప్రజానీకానికి, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు భక్తజనులకు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ... విచ్చేయుచున్న అతిరథ మహారథులకు స్వాగతం - సుస్వాగతం
అమ్మవారి కళ్యాణ మహోత్సవం & అన్నదానం నిర్వహిస్తున్నవారు - రెడ్డిగళ్ళ రత్నం
రెడ్డిగళ్ళ రత్నం
ఫౌండర్ ట్రస్టీ చైర్మన్, శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం
గ్రా॥ రావిరాల, మం॥ మహేశ్వరం
ఫోన్ : 9848650704

బోనాల పండుగ శుభాకాంక్షలు
మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు, తుక్కుగూడ డివిజన్-66 (GHMC) ప్రజానీకానికి, మా విలువైన వినియోగదారులకు, బంధుమిత్రులకు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు
శ్రీ సరాపు రత్న కుమార్ గారు
సరాపు మనీష్ సరాపు సాయి సచిన్
శ్రీ సూర్యగిరి మెడికల్ & జనరల్ స్టోర్
తుక్కుగూడ డివిజన్-66 (GHMC) మం॥ మహేశ్వరం
Sri Mahathi SILVER HOUSE Wholesale & Retail
Mayur Kushal Complex, Abids, Hyderabad.
9052515354
9848515354

జన్మదిన శుభాకాంక్షలు
ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ కామండ్ల యాదగిరి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కామండ్ల యాదగిరి
ఆదిబట్ల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్
డొంకని అంజన్‌గౌడ్
MAHALAKSHMI REAL ESTATES
Sagar Main Road, Bonguluru - X - Road

బోనాల పండుగ శుభాకాంక్షలు
కొంగరఖుర్దు, రావిరాల, జన్నాయిగూడ గ్రామాల ప్రజలకు, ముదిరాజ్ సోదరులకు, భక్తజనులకు, బంధుమిత్రులకు
శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు
లింగం నర్సింహా ముదిరాజ్
ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు
కొంగరఖుర్దు, రావిరాల, జన్నాయిగూడ
9848650403

బోనాల పండుగ శుభాకాంక్షలు
తుక్కుగూడ డివిజన్-66 (GHMC) ప్రజానీకానికి అధికారులకు, భక్తజనులకు, బంధుమిత్రులకు మా సిబ్బందికి
"శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ" శుభాకాంక్షలు
శ్రీ ఈదులకంటి చిరంజీవి గౌడ్
Managing Director
ఉన్నతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ - జూబ్లీహిల్స్, హైదరాబాద్
UNNATHI INFRA PROJECTS
Plot No.3, Phase-3, Road No.76, Jubilee Hills, Hyderabad.
UNNATHI CONSULTANTS
FINANCIAL SERVICES PROVIDER
G-2, Laxmi Nilayam, 3-4-543, YMCA, Narayanaguda, Hyderabad.

బోనాల పండుగ శుభాకాంక్షలు
కొంగర రావిరాల ప్రజలకు తుక్కుగూడ డివిజన్-66 (GHMC), ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బంధుమిత్రులకు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు.
శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గారు
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి
మహేశ్వరం నియోజకవర్గం.
బోనాల పండుగకు విచ్చేయుచున్న కాంగ్రెస్ పార్టీ అతిరథమహారథులకు, భక్త జనులకు
స్వాగతం - సుస్వాగతం
బోద పాండు రంగారెడ్డి
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
తుక్కుగూడ డివిజన్ - 66 (GHMC)
మార్కెట్ కమిటీ డైరెక్టర్ - మహేశ్వరం

బోనాల పండుగ శుభాకాంక్షలు
శ్రీలాస్య జ్యువెలర్స్
ఇ.నెం.3-43/ఎ, గ్రా. రావిరాల, మం. మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా.
మంఖాల్ కమాన్ ఎదురుగా, మీసేవ వెనకాల - తుక్కుగూడ.
SHRILAASYA JEWELLERY WORKS
మా వద్ద వెండి మరియు 91.6 KDM బంగారు ఆభరణాలు ఆర్డరుపై తయారు చేయబడును
ఒక్కసారి వచ్చి చూడండి
యం. శ్రీనివాసచారి 9676672361
యం. చంద్రప్రకాశ్ 9390442205
యం. సనీత్‌చారి 7995989361

బోనాల పండుగ శుభాకాంక్షలు
కోరుకున్న వారి కొంగు బంగారం, మహిమగల అమ్మవారు, ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు
ముద్దగౌని శ్రీనివాస్‌గౌడ్ (కొండల్)
రియల్టర్ - హైదరాబాద్
VISHNU ROOF INDUSTRIES
IBRAHIMPATNAM, R.R. DIST.
VISHNU NIVAS
KADTAL, R.R. DIST.

బోనాల పండగ శుభాకాంక్షలు
రావిరాల గ్రామ ప్రజానీకానికి, బంధుమిత్రులకు, భక్తజనులకు, మన ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండగ శుభాకాంక్షలు.
ముత్యాల బ్రదర్స్
ముత్యాల నాగేశ్వర్ ముత్యాల రమేష్
అయ్యప్ప రియల్ ఎస్టేట్స్
గ్రా॥ రావిరాల, మం॥ మహేశ్వరం, జి॥ రంగారెడ్డి
Ph: 9848224317, 7095147920, 8008983534

బోనాల పండుగ శుభాకాంక్షలు
రావిరాల ప్రజలకు, తుక్కుగూడ డివిజన్-66 (GHMC) ప్రజానీకానికి, BJP నాయకులకు, కార్యకర్తలకు, బంధుమిత్రులకు, అధికారులకు శ్రీశ్రీశ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి (సూరంగుట్ట) అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు
తూర్పు జయరాజ్
Managing Director
9848153669
JLM IMFRA GROUP
JR INFRA SINCE 2003
Raviral (V), Maheshwaram (M), R.R. Dist.

మహేశ్వరం

• మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

కాంగ్రెస్ జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపికకు కసరత్తు షురూ

కర్ణాటక ఎమ్మెల్సీ ఎంవీ మోహన్‌తో చల్లా నర్సింహారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, తీగల అనితారెడ్డి తదితరులు

మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఏఐసీసీ నియమించిన పరిశీలకుడు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ ఎంవీ మోహన్ సోమవారం గాంధీభవన్‌లో జిల్లా నేతలతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 42 మంది దరఖాస్తు చేసుకోగా.. సోమవారం 38 మంది హాజరయ్యారు. వారితో మోహన్ ముఖాముఖి(ఒక్కొక్కరితో విడివిడిగా) మాట్లాడారు. 18 ప్రశ్నలున్న పత్రం అందించి, దాన్ని పూరించాక మళ్లీ తీసుకున్నారు. హాజరైనవారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితోపాటు కిచెన్నగారి లక్ష్మారెడ్డి, జగదీశ్‌గౌడ్, భీంభరత్, తీగల కృష్ణారెడ్డి, అనితారెడ్డి, చిగురింత పారిజాత ఉన్నారు.

గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, ఆమనగల్లు: గుడిసెలు లేని గ్రామాలుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రేవంత్‌రెడ్డి సర్కార్ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జూలపల్లి గ్రామ పరిధిలోని రోడ్ల విస్తరణ, నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లనూ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండోవిడతలో నియోజకవర్గానికి 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. • రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు రైతు వేదిక భవనంలో రాయితీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఆమనగల్లులో పోచమ్మ బోనాల ఉత్సవాల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలకు సొంత భవనాలు కేటాయించాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో ఆర్.కృష్ణయ్య, మల్లేష్ యాదవ్ తదితరులు

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ కళాశాలతోపాటు బీసీ హాస్టళ్లకు సొంత స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని.. బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ తదితరులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలల, బీసీ వసతిగృహాలకు స్థలాలు కేటాయిస్తే భవనాల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

తమిళనాడు సీఎంను కలిసిన ఎంపీ చామల

హైదరాబాద్: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం చెన్నైలో జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టడీ టూర్‌లో చామల పాల్గొన్నారు. అనంతరం సీఎం విజయ్‌ని కలిసి.. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం.. తదితర అంశాలపై చర్చించారు.

రాజీ మార్గమే రాజమార్గం

మాట్లాడుతున్న న్యాయమూర్తి అరుణ్‌కుమార్

ఆమనగల్లు, న్యూస్‌టుడే: క్షణికావేశంలో చేసిన తప్పులను రాజీ కుదుర్చుకోవడం ద్వారా పరిష్కరించుకోవాలని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి నారం అరుణ్‌కుమార్ అన్నారు. ఈ నెల 12న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్న దృష్ట్యా సోమవారం ఆమనగల్లు కోర్టులో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పోలీసు కేసుల్లో రాజీ కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు. ఈ దిశగా వారిలో అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులనూ కోరారు. సమావేశంలో పీపీ కార్తిక్ ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల సీఐలు వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, జానకిరామ్‌రెడ్డి, వేణుగోపాల్, ఎస్సైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

'హామీల అమలులో జాప్యం తగదు'

ఇబ్రహీంపట్నం: ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు డా.పరమేష్ కోరారు.

అమ్మవారి ఘటం ఊరేగింపు

మహేశ్వరం, న్యూస్‌టుడే: రావిర్యాల గ్రామంలో శ్రీసూర్యగిరి రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఘటం ఊరేగింపు సోమవారం ఘనంగా జరిగింది. కేరళ వాయిద్యాల మధ్య పోతరాజుల విన్యాసాలు భక్తులను అలరించాయి. ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంతో పాటు పరిసరాల్లో 300 మంది పోలీసు బందోబస్తు కొనసాగుతుందని శంషాబాద్ డీసీపీ రాజేష్ తెలిపారు. అమ్మవారిని ఆయన సోమవారం దర్శించుకున్నారు.

SIDDHARTHA College of Physical Education TSPECET CODE: SIDD
(Approved by NCTE, Affiliated to OU)
Vinobha Nagar, Ibrahimpatnam, Ranga Reddy (Dist)

B.P.Ed & B- CATEGORY ADMISSION NOTIFICATION 2025-26

Applications are invited from the eligible candidates for admission into B.P.Ed 1st year under B-category seats for the academic year 2026-27. The students can apply by taking application from either from college office on or before 03.09.2026. The admission will be as per the orders of the Govt. of Telangana and the guidelines issued by the competent authority. For further details please contact :
Contact: 9177607659, 8074387742 Principal

తెలుగు భాషను పరిరక్షించుకుందాం

ఇబ్రహీంపట్నం: తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఛైర్మన్ సదా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమగ్ర వికాసానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలోభాగంగా తెలుగు భాషను భావి తరాలకు భద్రంగా అందించాలనే ఆశయంతో 'పద్యాల తోరణం'కు రూపకల్పన చేశారు. సెప్టెంబరు మొదటి వారంలో అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం జరగనున్నందున.. సంబంధిత పుస్తకాన్ని సోమవారం ఇబ్రహీంపట్నంలో ఆవిష్కరించారు.

అత్యాపత్యా పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు

తలకొండపల్లి: నిర్మల్‌లో ఆగస్టు 29 నుంచి 30 వరకు జరిగిన అత్యాపత్యా రాష్ట్రస్థాయి జూనియర్ ఛాంపియన్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలుర జట్టు రన్నర్‌గా, బాలికల జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఆదివారం రాత్రి వరకు కొనసాగిన పోటీల్లో.. బాలుర జట్టు రన్నర్‌గా నిలవడంతో క్రీడాకారులను పీడీ పరమేశ్ బృందం సన్మానించింది.

పదవీ విరమణ వేడుకలో విషాదం

తెలకపల్లి: పదవీ విరమణ వేడుకలో ఓ వ్యక్తి హఠాన్మరణం చెందడంతో విషాదం నెలకొంది. ఉపాధ్యాయుల కథనం మేరకు... పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు బీరం మురళీధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుక సజావుగా సాగింది. చివరలో మురళీధర్‌రెడ్డి బావమరిది వడ్డె విజేందర్‌రెడ్డి(51).. వేదికపై ఉన్న బావను కలిసి ఇంటికి వెళ్లిపోదామనుకునే తరుణంలో కుప్పకూలిపోయారు. 108 వాహనంలో నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే ఆయన చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నారు.

'నిందితుడిని శిక్షించాలి'

హిమాయత్‌నగర్: తుక్కుగూడలోని ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సోమవారం రాత్రి ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం వద్ద నర్సింగ్ ఆఫీసర్స్ కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. నేతలు మాట్లాడుతూ.. నర్సును హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

DOCUMENT LOST

I, AKULU MANJULA, W/o. AKULU NAGENDER, aged about 67 Years, Occ: House wife: R/o. H.No. 17-14, Sai Nagar Colony, Road No: 01, near Sai Baba Temple, P & T Colony Gaddiannanaram, Hyderabad-500060, Aadhaar No. 6911 0951 4153, do hereby solemnly affirm and state on oath as follows:- I submit that I am the Deponent herein as such well acquainted with the facts deposed hereunder I submit that, I have lost my original Registered Sale Deed vide Document No.1273/1996, Dated.27/03/1996, Registered at S.R.O. Pedda Amberpet, in respect of Plot No.133, admeasuring 247.00 Square Yards, Survey No.128 and 130, Situated at Koheda Village, Presently Abdullapurmet Mandal, Previously Hayathnagar Mandal, Ranga Reddy District,T.G., original Registered sale deed document has been lost by my son, travelled on a bike and brought Xerox at Dilsukhnagar Area on 05/08/2026 for the purpose of processing of LRS, I have lost my Document on the road or any where. Later We searching the document again for LRS processing purpose we check the document at home but I could not trace my Original sale deed Document in any where Therefore, Anyone who finds the original Registered sale deed document, or anyone to whom it has been pledged/mortgaged, is requested to provide the original Registered sale deed document details present to my Advocate OR inform to Phone No. 9963178171 within 15 days."

Sd/- **P. MALLIKARJUN,** Advocate
Office: H.No: 4-8-71, Sudharaj, Complex, Sub Register Officer Line, Hayathnagar, R.R.Dist, Telangana-501505. **Cell: 9963178171**

PUBLIC NOTICE

This is for the information of Public in General and any person or persons who may be concerned in particular, that my client namely: **ADIBATLA APARNA KAMESWARI W/o. LAKKIREDDY MADHUSUDHAN REDDY,** intend to purchase the land scheduled below from **Sri. MANDAVILLI VENKATA SUBBARAYUDU & MANDAVILLI BHASKAR RAMA RAO.** My client has paid substantial amount as advance and intend to register the same. If anybody is having any objection of whatsoever may contact the undersigned along with documents within **THREE DAYS (3)** from the date of publication. Thereafter we will not entertain any claim or objection and they will proceed further in the matter for getting the sale deed executed by the above said owner in respect of below said property.

SCHEDULE

All that the House Nos. 6-3-595/61 (PTIN:1100609739) & 6-3-595/61/1 (PTIN:1100612705), Consisting of Ground and First Floor, admeasuring 378 Square Yards, Or equivalent to 316.12 Sq. Meters, on Plot No.5, Situated at Padmavathi Nagar, Khairatabad, Hyderabad-500004, Telangana State and bounded as under: NORTH: Plot No.4. SOUTH: Plot No.6. EAST: Plot Nos.9 & 10. WEST: Road

Sd/- **M/S. P. VISHNUVARDHANA REDDY**
Advocate
O/o. Flat No. 402 & 403, R. K. Residency, Opp: Communist Office Behind Hotel Blue Fox, Street No. 15, Himayathnagar, Hyderabad-500 029.
Cell: **9848023375**
Mail: vishnuvardhan885@gmail.com

సార్వత్రిక ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ మోరా కృపా చారి తండ్రి స్వర్గీయ లక్ష్మీపతి, చంపాపేట్, రంగారెడ్డి జిల్లా, శిఖర ఎన్‌క్లేవ్ నివాసి 01-06-2017 తేదీ నాటి కుటుంబ పరిష్కార ఒప్పంద పత్రం ఆధారంగా, కృపా చారి మరియు భీష్మ చారి ఉమ్మడిగా కొనుగోలు చేసిన ఆస్తులకు సంబంధించి తన సోదరుడైన మోరా భీష్మ చారి, మోరా రవితేజ మరియు మరొకరిపై విభజన మరియు యాజమాన్య హక్కుల వెల్లడి కొరకు ఎల్.బి.నగర్‌లోని గౌరవనీయ రెండవ అదనపు జిల్లా జడ్జి, రంగారెడ్డి జిల్లా వారి న్యాయస్థానంలో O.S.No.135/2026 ద్వారా సివిల్ దావా దాఖలు చేశారు. ఇదిలా ఉండగా, 24-08-2026 తేదిన సదరు కృపా చారి గారు, రంగారెడ్డి జిల్లా, హయాత్‌నగర్ మండలం, మన్నెగూడ గ్రామంలోని సర్వే నంబర్ 12 లో గల, ప్లాట్ నంబర్ 63, విస్తీర్ణం 216 చదరపు గజాలు గల మరొక ఖాళీ ప్లాట్ ఆస్తిని కూడా ఈ దావాలో చేర్చవలసిందిగా గౌరవనీయ కోర్టు వారిని కోరుతూ ఒక పిటిషన్ దాఖలు చేశారు. సదరు పిటిషన్ ప్రస్తుతం గౌరవనీయ కోర్టు వారి ఉత్తర్వుల కొరకు అపరిష్కృతంగా ఉన్నది. 01-06-2017 తేదీ నాటి కుటుంబ పరిష్కార ఒప్పంద పత్రం ప్రకారం సదరు ప్లాట్ నంబర్ 63 అనేది కృపా చారి మరియు భీష్మ చారిల ఉమ్మడి ఆస్తి అనే నిజాన్ని దాచిపెట్టి, నా క్లయింట్ సోదరుడైన భీష్మ చారి మరియు అతని కుమారుడైన రవితేజలు సదరు ప్లాట్‌ను మూడవ పార్టీలకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు నా క్లయింట్‌కు తెలిసింది. కావున, సాధారణ ప్రజలందరికీ దీని ద్వారా హెచ్చరించునది ఏమనగా, సదరు ప్లాట్‌ను భీష్మ చారి మరియు అతని కుమారుడైన రవితేజల నుండి ఎవ్వరూ కొనుగోలు చేయరాదు.

తేది: 31-08-2026

సం/- **(రాపర్తి కుమార్ గౌడ్)** అడ్వకేట్,
ప్లాట్ నెం. 16, శ్రీ సాయి నిలయం,
శ్రీ సాయి నగర్ కాలనీ, మన్సూరాబాద్,
హైదరాబాద్ - 68. సెల్ నెం: 98483 67780.

(c) eenadu

సాయం అనుకునేరు.. నిండా ముంచేస్తారు!

"పాతబస్తీకి చెందిన వ్యాపారి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో ఇంటి పత్రాలు తనఖా పెట్టి రూ. 6 లక్షలు తీసుకున్నాడు. సకాలంలో వాయిదాలు చెల్లించాడు. అదనంగా మరో రూ.3 లక్షలు చెల్లించాలని నోటీసు రావటంతో అవాక్కయ్యాడు. ఆరాతీస్తే తనకు రుణం ఇచ్చేందుకు సహకరించిన కన్సల్టెన్సీ నిర్వాహకుడు చేసిన మోసమని గ్రహించాడు.

• ముషీరాబాద్‌కు చెందిన మహిళ ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు బ్యాంకు రుణం కోసం ప్రయత్నించారు. సిబిల్‌స్కోర్ తక్కువగా ఉండటంతో విఫలమయ్యారు. బ్యాంకు ఉద్యోగి సూచనతో దళారి సాయంతో 300 చదరపు అడుగుల స్థలాన్ని మరో వ్యక్తి పేరిట సేల్‌డీడ్ చేసి రూ.75 లక్షలు రుణం తీసుకొని అసలు యజమానికి రూ.58లక్షలు ఇచ్చాడు."

ఈనాడు, హైదరాబాద్

మహానగరంలో సామాన్యుల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకొని మాయగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీ వ్యాపారుల నుంచి రుణం ఇప్పిస్తామంటూ ఆర్థిక, సైబర్ నేరస్థులు మోసాలకు తెగబడుతున్నారు. నకిలీ కన్సల్టెన్సీలు, దళారులు ఆస్తిపత్రాలు ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. భారీఎత్తున రుణం తీసుకొని ముఖం చాటేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నకిలీ కన్సల్టెన్సీలు, దళారులను నమ్మి ఆస్తిపత్రాలు అప్పగించొద్దని సీసీఎస్ డీసీపీ చైతన్య కుమార్ సూచించారు. యుగంధర్ అనే వ్యక్తి ఏపీ, తెలంగాణలో బ్యాంకు రుణాలిప్పిస్తానంటూ 20 మందిని మోసగించినట్టు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు.

ఎవరి మోసాల లెక్క వారిదే

వ్యక్తిగత వివరాలు సరిగా లేకపోవటం, సిబిల్‌స్కోర్ తక్కువగా ఉన్న సందర్భాల్లోనే ఎక్కువమంది రుణాల కోసం కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. కొందరు నిర్వాహకులు సామాన్యుల ఇబ్బందులను తమకు అనువుగా మలచుకుంటున్నారు. రుణం రావటం కష్టమని మాయమాటలు చెప్పి నాలుగైదు ఖాళీస్థలాలు, భూములను తమ ఏజెంట్లు, అనుచరుల పేరిట సేల్‌డీడ్ చేయిస్తున్నారు. బ్యాంకు రుణం తీర్చాక ఆస్తిపత్రాలు ఇస్తామని నమ్మిస్తున్నారు. భారీమొత్తంలో రుణాలు పొంది కొంత సొమ్ము అసలు యజమానులకు ఇస్తున్నారు. తీసుకున్న సొమ్ము పూర్తిగా చెల్లించినా, బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుంచి నోటీసులు వచ్చిన సందర్భాల్లో మోసపోయినట్టు గ్రహించి పోలీసులను ఆశ్రయిస్తున్నారని సీసీఎస్ ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు. కమీషన్‌కు ఆశపడే బ్యాంకు ఉద్యోగులు ఏజెంట్లుగా మారుతున్నారు. బ్యాంకుల్లో తిరస్కరించిన దరఖాస్తులను, దళారుల వద్దకు పంపుతున్నారు. వారి ద్వారా దరఖాస్తు చేస్తే తేలికగా రుణాలు వస్తాయని ఆశచూపుతున్నారు.

షరతులు వర్తిస్తాయి..

రూ.10లక్షల నుంచి రూ.100 కోట్ల వరకు తక్కువ వడ్డీతో రుణాలు. కనీస నిబంధనలు, పత్రాలతో పని లేకుండా క్షణాల్లో మీ ఖాతాలో డబ్బులు జమచేస్తామంటూ సామాజిక మాధ్యమాలు, నకిలీ వెబ్‌సైట్లలో ప్రకటనలు గుప్పిస్తున్నారు. ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకుల పేరిట ప్రకటన కనిపించగానే అధిక శాతం ఆకర్షితులవుతున్నారు. రుణం మంజూరు కావాలంటే బీమా పాలసీ తీసుకోవాలని షరతు విధిస్తున్నారు. నిజమని నమ్మి బాధితులు బీమా సొమ్ములు చెల్లిస్తున్నారు. అనంతరం అట్నుంచి స్పందన రాకపోవటం, ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాక మోసపోయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు

అరుదైన నేత్ర వ్యాధుల రోగులకు ఊరట

దూర ప్రాంతాల నుంచి శాంపిళ్లు సులువుగానే తరలించే అవకాశం

ఈనాడు, హైదరాబాద్: కంటి సంబంధిత అరుదైన, తీవ్రమైన వ్యాధులను గుర్తించడంలో ఎదురవుతున్న భౌగోళిక, సాంకేతిక అడ్డంకులకు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ శాస్త్రవేత్తలు కీలక పరిష్కారాన్ని గుర్తించారు. ఆక్యులర్ మ్యూకస్ మెంబ్రేన్ పెంఫిగోయిడ్(ఓఎంఎంపీ) లాంటి ఆటో ఇమ్యూన్ వ్యాధి కంటి రెప్పల లోపలి పొరను దెబ్బతీస్తూ, దీర్ఘకాలిక మంట, మచ్చలు చివరికి దృష్టి లోపానికి దారి తీస్తుంది. ఏటా వేలాది మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఇలాంటి రోగులకు తాజా అధ్యయనం ఎంతో ఉపశమనాన్ని కల్పిస్తోంది. ఈ వ్యాధిని నిర్ధారించడానికి డైరెక్ట్ ఇమ్యూనోఫ్లోరెసెన్స్(డీఐఎఫ్) అనే ప్రత్యేక పరీక్ష అవసరం. దీనికి కంటి పొర(కన్జంక్టివా) నుంచి కొద్దిపాటి కణజాలాన్ని తీసి ప్రయోగశాలకు పంపుతారు. సంప్రదాయ పద్ధతి ప్రకారం, ఈ కణజాలం పాడవకుండా ఉండటానికి అతి చల్లటి ఉష్ణోగ్రత వద్ద గడ్డకట్టించాలి. అయితే గ్రామీణ, చిన్న పట్టణాల్లోని కంటి ఆసుపత్రుల్లో ద్రవ నైట్రోజన్, క్రయోస్టాట్ మైక్రోటోమ్ వంటి ఆధునిక పరికరాలు అందుబాటులో లేవు. దీంతో ఇలాంటి అరుదైన కంటి వ్యాధుల రోగులు సుదూర ప్రాంతాల్లో ఉండే నగరాల్లోని ఆసుపత్రులకు రావాల్సి వస్తోంది. ఓఎంఎంపీ నిర్ధారణకు బయాప్సీ శాంపిళ్లను తక్షణం అతి చల్లదనంలో(స్నాప్ ఫ్రీజింగ్) ఉంచాల్సిన అవసరం లేదని, సాధారణ ఐస్ ప్యాక్‌ల ద్వారా రవాణా చేసినా పరీక్ష ఫలితాల్లో ఎలాంటి మార్పు ఉండదని అధ్యయనంలో స్పష్టమైంది. శాంపిళ్లు చేర్చడంలో ఆలస్యం వల్ల వ్యాధి నిర్ధారణ నాణ్యత తగ్గలేదని ఈ అధ్యయనం నిరూపించిందని ఎల్వీపీఈఐ ప్రధాన పరిశోధకులు డాక్టర్ మారియా.బి పేర్కొన్నారు.

చేతబడి అనుమానంతోనే స్థిరాస్తి వ్యాపారి హత్య?

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: చేతబడి చేయించాడనే అనుమానంతోనే స్థిరాస్తి వ్యాపారి మహబూబ్ అలీని నిందితులు హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలోని వట్టేపల్లిలో మహబూబ్ అలీ దారుణ హత్యకు గురైన విషయం విదితమే. మహబూబ్ అలీ బావమరిది, వట్టేపల్లికి చెందిన ఖలీల్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మహబూబ్ అలీ చేతబడి చేయించడం వల్లనే ఖలీల్ చనిపోయాడని అనుమానంతో అతని మేనల్లుడు మోసిన్ మహబూబ్ అలీపై కక్ష పెంచుకున్నాడని, మరో ఐదుగురితో కలిసి మహబూబ్ అలీపై దాడి చేసి కత్తులతో పొడిచి చంపినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఇప్పటికే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

బాలికపై అత్యాచారం.. ఆటోడ్రైవరుకు 20 ఏళ్ల జైలు

రంగారెడ్డి జిల్లాకోర్టులు, న్యూస్‌టుడే: ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డ ఆటోడ్రైవరుకు కోర్టు 20 ఏళ్లజైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించింది. బాలాపూర్ మండలం ఎర్రకుంటకు చెందిన సయ్యద్ ముఖ్రమ్ ఆటోడ్రైవర్. అతడు 2023లో పహాడీషరీఫ్ ఠాణా పరిధిలో ఉండే బాలిక(16)ను ప్రేమిస్తున్నట్లు వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు సమగ్ర దర్యాప్తు తర్వాత కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. బాధితురాలికి కోర్టు రూ. లక్ష నష్టపరిహారాన్ని మంజూరు చేసింది.

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

మియాపూర్: పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్సై సంగయ్య కథనం ప్రకారం.. మియాపూర్ సుభాష్‌చంద్రబోస్ నగర్‌కు చెందిన విద్యార్థి (16) స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఆదివారం వివాహానికి హాజరయ్యేందుకు నిజామాబాద్ వెళ్లారు. రాత్రి ఫోన్ చేసిన స్పందించకపోవడంతో సమీపంలో ఉన్న బంధువులకు సమాచారమిచ్చారు. వారు ఇంటికి వచ్చి తలుపు పగలగొట్టి చూడగా ఫ్యానుకు చీరతో ఉరేసుకొని కనిపించాడు. కొంతకాలంగా చదువుల్లో ప్రతిభ చూపలేక పోతున్నాడని, ఈ కారణంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చన్న తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యులను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నిమ్స్: నిమ్స్ అత్యవసర విభాగం డ్యూటీ వైద్యులను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని పంజాగుట్ట పోలీసులకు ఆసుపత్రి డైరెక్టర్ ప్రొ.రాహుల్ దేవ్‌రాజ్ ఫిర్యాదు చేశారు. 'ఆదివారం రాత్రి 12 గంటలకు మణెమ్మ అనే మహిళను ఎలాంటి కదలికలు లేని స్థితిలో తీసుకొచ్చారని, వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీంతో రోగి బంధువు.. వైద్యులు, ఇతర సిబ్బందిని తీవ్ర పదజాలంతో దూషించడంతో పాటు బెదిరింపులకు పాల్పడి ఓ సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాల'ని ఫిర్యాదులో కోరారు.

సంతకాలు ఫోర్జరీ చేసి.. ఆస్తికే ఎసరు పెట్టి

రామశర్మ, ప్రమీలారాణి

నిజాంపేట: విదేశాలకు వెళ్తూ తాళాలు అప్పగిస్తే ఇంట్లోని ధ్రువపత్రాలు కాజేసి యజమానుల సంతకాలను ఫోర్జరీ చేసి వారి ఆస్తికే ఎసరుపెట్టారు. బాచుపల్లి పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్‌లోని శ్రీకల్ప ప్రిస్టిన్ సముదాయంలో మందనపు భవ్య, నవీన్‌కుమార్ దంపతులు ఉంటున్నారు. వీరి పక్కింట్లోనే పూజారి చామర్తి రామలతారావు అలియాస్ రామశర్మ (50), ప్రమీలారాణి దంపతులు ఉంటున్నారు. రామశర్మ 2023లో నవీన్‌రావు నుంచి రూ.20 లక్షలను అప్పుగా తీసుకున్నారు. ఆ తర్వాత ఏడాదికి అమెరికా పారిపోయాడు. బాధితులు గతేడాది ఏప్రిల్‌లో బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఈ ఏడాది జూన్ 25న శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ధ్రువపత్రాలు చోరీచేసి..: 2020లో నవీన్‌రావు దంపతులు విదేశాలకు వెళ్తూ తమ ఇంట్లో ఉన్న అక్వేరియం చేపలకు ఆహారం వేయాల్సిందిగా చెప్పి రామశర్మ కుటుంబానికి ఇంటి తాళాలు అప్పగించారు. దీన్ని ఆసరాగా చేసుకున్న వారు నవీన్, భవ్య ఆధార్, పాన్‌కార్డులు, కరెంట్ బిల్లు చోరీచేసి, వాటి సాయంతో ఇద్దరి సంతకాలను ఫోర్జరీ చేశారు. అదే చిరునామాలో 'శ్రీ గురుదత్త లక్ష్మీనర్సింహ గురువాంబిక పీఠం'ను స్థాపించినట్లు నకిలీ వెబ్‌సైట్‌ను సైతం రూపొందించారు. తద్వారా భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఆశ్రమం పేరుతో కేపీహెచ్‌బీకాలనీలోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఖాతా తెరచి లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన యజమానులు గతనెల 27న పోలీసులకు మరోమారు ఫిర్యాదు చేశారు. రామశర్మ దంపతుల కోసం గాలిస్తున్నట్లు సీఐ దాలినాయుడు తెలిపారు.

అక్రమ నిర్మాణాలను తొలగించండి

నెట్ నెట్ వెంచర్స్ సంస్థకు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: జూబ్లీహిల్స్ నందగిరి హిల్స్ పరిధిలోని ఓ భారీ వాణిజ్య భవన నిర్మాణ వివాదంలో సిటీ స్మాల్ కాజెస్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. నిబంధనలు, మంజూరైన ప్లాన్‌ను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టారంటూ జీహెచ్‌ఎంసీ జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్‌ను. సవాలు చేస్తూ నెట్ నెట్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్ దాఖలు చేసిన అప్పీలును కోర్టు కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ జారీ చేసిన ఆర్డర్ సరైనదేనని, అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని ఆదేశించింది.

కేసు నేపథ్యం ఇదీ..: నెట్‌నెట్ వెంచర్స్ సంస్థ నందగిరి హిల్స్‌లో హెచ్‌ఎండీఏ వేలంలో కొన్న భూమితోపాటు, జూబ్లీహిల్స్ సొసైటీ పరిధిలోని కొంత స్థలాన్ని కలిపి వాణిజ్య సముదాయం, హోటల్ నిర్మాణానికి అనుమతులు పొందింది. ఒక సెల్లార్, 5 స్టిల్ట్ అంతస్తులు, ఎన్విరాన్‌మెంటల్ డెక్, 13 పైఅంతస్తుల నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ 2023లో సవరించిన ప్లాన్‌ను మంజూరు చేసింది. ఈ నిర్మాణంలో భారీగా ప్లాన్ మార్పులు, ఉల్లంఘనలు జరిగాయని నందగిరి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, స్థానికులు జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు నిర్మాణాన్ని నిలిపి వేయాలని షోకాజ్ నోటీసులు జారీ చేసి, విచారణ అనంతరం ఉల్లంఘనలను తొలగించాలని స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ కోర్టును ఆశ్రయించింది.

తల్లిదండ్రులపై దాడి.. బాలిక అపహరణ

ఆపై లైంగిక దాడి.. పోక్సో కేసు నమోదు

పటాన్‌చెరు అర్బన్: అర్ధరాత్రి స్నేహితులతో కలిసి బాలిక తల్లిదండ్రులపై దాడి చేసి, ఆమెను అపహరించారు... అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో వెలుగు చూసింది. సీఐ రవీందర్ కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన దంపతులు, ఇద్దరు కుమార్తెలతో బతుకుతెరువు కోసం నగరానికి వలస వచ్చారు. కొంతకాలంగా ముత్తంగి డివిజన్ పోచారం శివారులోని ఓ భవన నిర్మాణ ప్రదేశంలో గుడిసె వేసుకొని నివసిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి రామేశ్వరం బండ వీకర్స్ సెక్షన్ కాలనీకి చెందిన మహ్మద్ అలీమ్ పాషా, తన స్నేహితులైన ముద్దం రాజు, వడ్డే రాజేశ్‌లతో కలిసి వారుంటున్న గుడిసె వద్దకు వచ్చారు. వారి పెద్ద కుమార్తె(17)ను అపహరించేందుకు యత్నించగా.. తల్లిదండ్రులు అడ్డుకోవడంతో వారిపై కర్రలతో విచక్షణరహితంగా దాడి చేశారు. అడ్డొచ్చిన బాలిక సోదరిని మద్యం సీసాలతో కొట్టారు. అనంతరం బాలికను తీసుకెళ్లిపోయారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పాషా ఇంటి సమీపంలో సోమవారం ఉదయం బాలికను గుర్తించారు. బాలికపై పాషా లైంగిక దాడికి పాల్పడినట్లు తేలడంతో.. ఆమెను భరోసా కేంద్రానికి తరలించారు. పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిన్న ప్రేమమయం.. నేడు మాయం



ఖైరతాబాద్ వంతెన వద్ద 'లవ్ హైదరాబాద్' అని తెలిపే అక్షరాలను మొక్కలతో ఏర్పాటు చేశారు. చుట్టూ పచ్చని మొక్కలతో అలంకరించారు. నెలక్రితం అక్షరాల మొక్కలు ఎండిపోవడంతో వాటిని తొలగించారు. కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో అందవిహీనంగా మారింది. – ఈనాడు, హైదరాబాద్

నగరానికి క్షేమంగా చేరిన మానసరోవర్ యాత్రికులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: సుందరదాస్ ఎంఎస్ రామారావు మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ పి. శ్రీనివాస్‌స్వామి ఆధ్వర్యంలో 34వ కైలాస మానసరోవర్ వెళ్లిన 31 మంది బృందం సోమవారం క్షేమంగా నగరానికి చేరుకుంది. శ్రీనివాస్‌స్వామి చిక్కడపల్లిలో మాట్లాడుతూ.. నేపాల్‌లో అకస్మాత్తుగా వచ్చిన వరదలతో తాము వెళ్లిన మార్గం దెబ్బతినడంతో మూసివేశారన్నారు. దీంతో కొంత ఇబ్బందికరంగా మారిందన్నారు. టిబెట్‌లోని సాగానుంచి 12 గంటల పాటు అత్యంత కఠినమైన రోడ్డు మార్గంలో ప్రయాణించి నేపాల్‌కు చేరుకున్నామన్నారు. ప్రయాణంలో కనీసం టీ తాగేందుకు సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మండు నుంచి ఎయిర్ ఇండియా విమానంలో దిల్లీ మీదుగా హైదరాబాద్ చేరుకున్నామన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

నిరసన తెలుపుతున్న సీపీఎం కార్యకర్తలు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సీపీఎం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేశ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, పింఛను మొత్తం పెంచుతామని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకోసం 9 లక్షల మంది మంది దరఖాస్తు చేసుకున్నా నేటి వరకు ఇళ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాసరావు, కేఎన్ రాజన్న, దశరథ్, వరలక్ష్మి, మారయ్య, సి.మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

'అంబేడ్కర్‌పై తప్పుడు ప్రచారం ఆపాలి'

నారాయణగూడ, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, జీవితం, రాజ్యాంగ నిర్మాణంపై సామాజిక మాధ్యమాల్లో నిరాధారమైన అంశాలను ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు తీగల అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఐజీ చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రియుడితో పెళ్లికి ఒప్పుకోలేదని ఆత్మహత్య

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రేమించిన వ్యక్తితో పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పుకోలేదని మనస్తాపం చెంది ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జేపీ కాలనీలో నివాసం ఉంటున్న వెంకటేశ్ పెద్ద కుమార్తె వైష్ణవి (23), అదే భవనంలో అద్దెకుంటున్న అభి అనే యువకుడిని ప్రేమించింది. కులాలు వేరు కావడంతో యువతి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదు. ఇటీవల ఆమెకు పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రాత్రి ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు.. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెయిల్‌పై భరోసా ఇవ్వని భార్య.. ఖైదీ బలవన్మరణం

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: బెయిల్ ఇప్పించాలని ఫోన్‌లో ప్రాధేయపడినా భార్య భరోసా ఇవ్వక పోవడంతో జైల్లోనే ఖైదీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన చంచల్‌గూడ జైల్లో జరిగింది. నిజామాబాద్ జైల్లో రోడ్డుప్రమాదం కేసులో విచారణ ఖైదీగాఉన్న కంది సాగర్(30) కంటి వైద్యం కోసం చంచల్‌గూడ జైలుకు బదిలీపై జులై25న వచ్చారు. సోమవారం ఉదయం జైలు నుంచి తన భార్యతో జైలు అధికారులు కల్పించిన ఫోన్ ద్వారా మాట్లాడారు. ఆ తర్వాత కొంతసేపటికి బాత్‌రూమ్‌లోకి వెళ్లి తలుపుకున్న కొక్కానికి మెడలోని టవల్‌తో ఉరేసుకున్నారు. అర గంటైనా తలుపు తెరవక పోవడంతో ఖైదీలు తలుపు పైకెక్కి చూస్తే వేలాడుతున్నట్లు కనిపించింది. వెంటనే జైలు అధికారులు ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. బెయిల్‌పై తీసుకెళ్లాలని ఫోన్‌లో భార్యను వేడుకున్నా పట్టించుకోకపోవడంతోనే మనస్తాపానికి గురయ్యాడని జైలు అధికారులు పేర్కొన్నారు. డబీర్‌పుర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలి: కూనంనేని

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే : కేంద్రం ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు, భాజపా మత రాజకీయాలను నిరసిస్తూ సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సెప్టెంబరు 1న దిల్లీలో లక్షల మందితో నిరసన చేపట్టనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే **కూనంనేని సాంబశివరావు** తెలిపారు. సోమవారం నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ప్రతీ మార్పు వెనక యువత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం ఆ యువతే విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ఆందోళనతో ఉందన్నారు. వారిలో ఎన్నోఏళ్లుగా పేరుకుపోయిన నిరాశ, ఆగ్రహం యువతను తిరుగుబాటు వైపు అడుగులువేయిస్తోందన్నారు. నీట్ సహా పలు పోటీ పరీక్షల్లో చోటు చేసుకున్న వివాదాలు విద్యార్థుల్లో ప్రభుత్వంపై అసంతృప్తిని పెంచాయన్నారు. ప్రైవేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గి ఔట్ సోర్సింగ్ కొలువులు పెరిగాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అమెరికా పర్యటనలో భారత్ అందరిదని చెప్పటంతో పాటు భిన్నత్వంలో ఏకత్వం, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇది విదేశాల్లో మాట్లాడటమే కాదు..ఇదే వైఖరిని దేశంలో ఆచరించి చూపించాలన్నారు. మతంపేరుతో రాజకీయ లబ్ధి పొందే విధానాన్ని విడనాడాలని, హిందూ మతాన్ని, రాముడిని ఒక పార్టీకే చెందినవారిగా చూపడం సరికాదన్నారు.

ఎసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్

మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

నల్లకుంట, న్యూస్‌టుడే: అన్యాక్రాంతం అవుతున్న పేదల భూములు తిరిగి వారికి దక్కేలా ప్రభుత్వంతో పోరాడతానని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. ఎసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ భూరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో చేపట్టిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన భూములకు ఇప్పుడే ఆ పార్టీయే హక్కులు కల్పించాలన్నారు. పేదల సంక్షేమం కోసం జరిగే పోరాటాలకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, సమితి పొలిట్ బ్యూరో సభ్యుడు తాళ్లపల్లి లింగం, శ్రీశైలం, కరుణాకర్‌గౌడ్, విజయ్‌కుమార్, హేమ, కడారి నాగేశ్వర్‌రావు, మల్లేష్, చింత స్వామి, కలకోటి రాములు,నాగమణి, వరలక్ష్మి, భారతి, రోజారాణి పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జికి లక్ష్మీబాయి పేరు పెట్టాలని ఆందోళన

ఆందోళనకు దిగిన జాజుల శ్రీనివాస్‌గౌడ్, మధుసూదనాచారి, వీహెచ్, గుజ్జ కృష్ణ తదితరులు

నారాయణగూడ: ఎలాంటి అర్హత లేకపోయినా ప్రభుత్వ స్థలాలు, పార్కులు, జిల్లాలకు, ఫ్లైఓవర్లకు అగ్రకులాల వారి పేర్లు పెడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. అన్ని అర్హతలు ఉన్నా బీసీ కులమే అనర్హత అన్నట్లు బీసీల నాయకుల పేర్లు ఏ కట్టడానికి, జిల్లాకు పెట్టడం లేదన్నారు. సైదాబాద్‌లో నూతనంగా నిర్మించిన 'స్టీల్ బ్రిడ్జి'కి స్వాతంత్ర్య సమర యోధురాలు, తొలి మహిళా పార్లమెంటేరియన్ సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐకాస వర్కింగ్ ఛైర్మన్ గుజ్జ కృష్ణ, కో-ఛైర్మన్ నందగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన చేపట్టారు.

శోభాయాత్ర రహదారులకు మరమ్మతులు

ఈనాడు, హైదరాబాద్: బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు, అలాగే వినాయకుడి శోభాయాత్ర జరిగే మిగిలిన రహదారులపై గుంతలన్నీ పూడ్చేందుకు ఇంజినీర్లు పనులు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా అదనపు కమిషనర్ బి. సంతోష్, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. పారిశుద్ధ్య చర్యలు మెరుగ్గా ఉండాలని, అదనపు సిబ్బందిని నియమించుకోవాలని కమిషనర్ సూచించారు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 122–00	డ్రెస్డ్ 231–00	
రిటైల్ 149–00	స్కిన్‌లెస్ 261–00	

PUBLIC NOTICE

This is for the information of Public in General and any person or persons who may be concerned in particular, that my client namely: **ADIBATLA APARNA KAMESWARI W/o. LAKKIREDDY MADHUSUDHAN REDDY,** intend to purchase the land scheduled below from **Sri. MANDAVILLI VENKATA SUBBARAYUDU & MANDAVILLI BHASKAR RAMA RAO.** My client has paid substantial amount as advance and intend to register the same. If anybody is having any objection of whatsoever may contact the undersigned along with documents within **THREE DAYS (3)** from the date of publication. Thereafter we will not entertain any claim or objection and they will proceed further in the matter for getting the sale deed executed by the above said owner in respect of below said property.

SCHEDULE

All that the House Nos. 6-3-595/61 (PTIN:1100609739) & 6-3-595/61/1 (PTIN:1100612705), Consisting of Ground and First Floor, admeasuring 378 Square Yards, Or equivalent to 316.12 Sq. Meters, on Plot No.5, Situated at Padmavathi Nagar, Khairatabad, Hyderabad-500004, Telangana State and bounded as under: NORTH: Plot No.4. SOUTH: Plot No.6. EAST: Plot Nos.9 & 10. WEST: Road

Sd/- **M/S. P. VISHNUVARDHANA REDDY**
Advocate
O/o. Flat No. 402 & 403, R. K. Residency, Opp: Communist Office Behind Hotel Blue Fox, Street No. 15. Himayathnagar, Hyderabad-500 029.
Cell: **9848023375**
Mail: vishnuvardhan885@gmail.com

ఉల్లి.. సామాన్యుడు తల్లడిల్లి

ఈనాడు, హైదరాబాద్

మహానగరంలో ఉల్లి ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మూడు వారాల్లోనే ధర రెట్టింపు కాగా మార్కెట్లకు వస్తున్న సరకు సగానికి సగం తగ్గి డిమాండ్ పెరుగుతోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట దిగుబడి బాగా తగ్గడమే కారణం. గతంలో రోజుకు 20-25 వేల క్వింటాళ్లు వచ్చేవి. సోమవారం 11870 క్వింటాళ్లు రాగా నాణ్యత మేరకు హోల్‌సేల్ ధరలు కిలో రూ.26 ఉండగా నాణ్యమైనవి కిలో రూ.36-42 ఉన్నాయి.

మధ్యప్రదేశ్ నుంచి అధికంగా..

నగరానికి ప్రధానంగా ఉల్లి మహారాష్ట్ర నాసిక్ నుంచి అత్యధికంగా వస్తోంది. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి తక్కువ వస్తోంది. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంట సాగు ఆలస్యమైంది. నిల్వ ఉన్న పాత ఉల్లి తడిసిపోవడంతో దెబ్బతిని సరఫరా తగ్గింది. కొత్త పంట మార్కెట్‌లోకి రాకపోవడం, పాత నిల్వలు ముగింపు దశకు చేరుకోవడంతో హోల్‌సేల్ మార్కెట్లకు రోజువారీ వచ్చే ఉల్లి పరిమాణం తగ్గింది. మరింత డిమాండ్ ఏర్పడే అవకాశముందని కొందరు వ్యాపారులు నిల్వ చేసుకుంటుండటంతో సరకు లభ్యత తగ్గి ధరలు పెరుగుతున్నాయి. సాధారణ మార్కెట్లలో కనీస ధర కిలో రూ.40గా ఉండగా నాణ్యతను బట్టి కిలో రూ.60 వరకు పలుకుతోంది. రైతుబజార్లలో రూ.35-40 వరకు ఉండగా మహబూబ్‌మాన్షన్, బోయిన్‌పల్లి, గుడిమల్కాపూర్ మార్కెట్లలో క్వింటాల్ రూ.3,200 నుంచి రూ. 4,000 వరకు ఉంది.

హోటళ్లకు సగభాగం

నగరంలో హోటళ్లు, ప్రధానంగా బిర్యానీ పాయింట్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సర్వీసులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు మొత్తం డిమాండ్‌లో దాదాపు సగం వాటాను ఆక్రమిస్తుండగా మిగిలిన సగం గృహోపయోగంగా ఉంది. మహారాష్ట్ర నాసిక్ మార్కెట్‌లో మూడువారాల క్రితం సగటు ధర కిలోకి రూ. 20గా ఉండగా ప్రస్తుతం క్రమంగా పెరుగుతూ రూ.35 ఉన్నట్లు వ్యాపార వర్గాలు తెలిపాయి. రోజువారీ కూడా ఎంత సరకు వస్తుందో స్పష్టత ఉండటం లేదని ఒక రోజు ఐదువేల క్వింటాళ్లే రాగా తర్వాత రోజు 10వేల క్వింటాళ్లు వచ్చిందని మహబూబ్‌మాన్షన్ ఉల్లి వ్యాపారి మహమూద్ తెలిపారు.

యాదాద్రి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చించాలి

ఐక్యత చాటుతున్న అనురాధ, నరసింహారావు, సీతారాములు, జాన్‌వెస్లీ, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి బాబు తదితరులు

నల్లకుంట, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసి ప్రాజెక్టులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. యాదాద్రి జిల్లాలో అధిక శాతం ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్నారని, ప్రస్తుతం బీడు భూములుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సాగు, తాగునీటికి ఉపయోగపడే ప్రాజెక్టుల పనులు ముందుకు సాగడంలేదన్నారు. ప్రాణహిత-చేవెళ్ల రీ డిజైన్ కారణంగా తిమ్మాపూర్, చౌక్లానాయక్ తండా, లప్పనాయక్ తండాలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

(c) eenadu

మాట్లాడుతున్న రామచందర్‌రావు

మోదీ @ 25 'సేవా సంకల్ప్ అభియాన్'
ఈనెల 17 నుంచి కార్యక్రమాలు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సేవలందిస్తూ అక్టోబరు 7 నాటికి పాతికేళ్లు పూర్తి చేసుకోవడంతోపాటు మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మోదీ @ 25 పేరిట నెలపాటు సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహించనున్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు జరపనున్నారు. సోమవారం బర్కత్‌పురలోని నగర పార్టీ కార్యాలయంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యశాల నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కార్యక్రమ దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్త, ఏపీ మంత్రి సత్యకుమార్, పార్టీ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్.గౌతంరావు, టి.వీరేందర్‌గౌడ్, రాష్ట్ర నేతలు, జిల్లాల అధ్యక్షులు హాజరయ్యారు. విద్యాసంస్థల్లో పలు వ్యాసరచన, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మేడ్చల్ ఆబ్కారీ కార్యాలయానికి తాళం

తాళం వేస్తున్న యజమాని

మేడ్చల్, న్యూస్‌టుడే: మూడేళ్లుగా ఇంటి అద్దె చెల్లించకపోవడంతో మేడ్చల్ పట్టణంలోని ఆబ్కారీ కార్యాలయానికి ఇంటి యజమాని సోమవారం తాళం వేశారు. మేడ్చల్‌కు చెందిన విఠల్‌రెడ్డి 2011లో ఆబ్కారీ కార్యాలయానికి తన భవనాన్ని అద్దెకిచ్చారు. నెలకు రూ.7,550 చొప్పున బాకీ ఉందని చెప్పారు. కార్యాలయంలో సంప్రదిస్తే అద్దె ఇవ్వకపోగా భవనం బాగు చేసి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు.

ట్రిప్పులు తగ్గాయ్.. కష్టాలు పెరిగాయ్

బస్టాపుల్లోనే ప్రయాణికుల పడిగాపులు

ఇబ్రహీంపట్నం మార్గంలో ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

ఈనాడు, హైదరాబాద్: మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక నగరంలో బస్సు ప్రయాణికుల సంఖ్య దాదాపు 40 శాతం పెరిగింది. దానికి అనుగుణంగా బస్సుల ట్రిప్పులు పెరగకపోగా పలు కీలక మార్గాల్లో సర్వీసుల ఫ్రీక్వెన్సీ తగ్గింది. ఒకప్పుడు ప్రతి 15 నిముషాలకు వచ్చే బస్సులు ఇప్పుడు గంటకోసారి కూడా రాకపోవడంతో ప్రయాణికులు స్టాపుల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఆర్టీసీ 'గమ్యం' యాప్‌లో బస్సు వచ్చే సమయం సూచిస్తున్నప్పటికీ రాకపోకలకు దాంతో పొంతన ఉండటం లేదు.

- కోఠి మెడికల్ కాలేజీ నుంచి గౌలిదొడ్డి రూట్(116ఎన్), చాంద్రాయణగుట్ట నుంచి గౌలిదొడ్డి(116జి), కోఠి నుంచి కొల్లూరు(116/220కె) మార్గంలో బస్సులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి 30- 40 నిమిషాల ఫ్రీక్వెన్సీతో బస్సులు వస్తుండటంతో మెహిదీపట్నంలోనే బస్సులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. దీంతో మిగిలిన స్టాపుల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచడంతో పాటు ప్రతి 15 నిమిషాలకో బస్సు నడిపితే సమస్య పరిష్కారం అవుతుంది.
- దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సులను మొదట్లో ఇబ్రహీంపట్నం నుంచి దిల్‌సుఖ్‌నగర్(277డి రూట్) వరకు నడిపేవారు. ఇటీవల రూట్‌ను '277ఎల్'గా మార్చి ఎల్బీనగర్ వరకే పరిమితం చేయడంతో దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలోని విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.
- కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ నుంచి మెహిదీపట్నం రూట్‌లో బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచాలి. ఈ మార్గంలో మధ్యాహ్నం 12 గంటల తర్వాత కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌కు బస్సులు లేవని అన్నీ టెంపుల్ బస్టాప్ వద్దే ఆగిపోతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.
- ఉప్పల్- మెహిదీపట్నం మార్గం(113ఎం)లో బస్సుల షెడ్యూల్‌లో మార్పులు చేయాలని, ప్రతి 10 నిమిషాలకో బస్సు ఉండేలా చూడాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.
- ఉప్పల్- మెహిదీపట్నం మార్గంలో నడిపే (113ఐ/ఎం) బస్సులు హిమాయత్‌నగర్ వైపు నుంచి కాకుండా తెలుగుతల్లి పైవంతెన మీదుగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, చే నంబర్, అంబర్‌పేట్ మీదుగా ఉప్పల్ చేరుకుంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లోనే ఈ బస్సులుంటాయి. పైగా 'గమ్యం యాప్'లో బస్సులున్నాయని చూపిస్తుండటం గమనార్హం.
- ఘట్‌కేసర్ నుంచి అఫ్జల్‌గంజ్ సెంట్రల్ లైబ్రరీ(3కె/281) మార్గంలో ఎక్కువగా ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ఉదయం 6.30, 7.30 గంటల సమయంలో బస్సులు తక్కువ ఉన్నాయి. ఈసీఐఎల్ డిపో మేనేజర్‌కు వినతి పత్రాచ్చినా సమస్య పరిష్కారం కాలేదు.

రాత్రయితే బస్సు ఆపరు..

ఉదయం ఫ్రీక్వెన్సీ కష్టాలుంటే రాత్రివేళ కొందరు డ్రైవర్లు స్టాపుల్లో బస్సులు ఆపడం లేదు. ఖైరతాబాద్ ఆర్టీవో బస్టాప్‌లో రాత్రి 9 దాటితే ఒక్క బస్సునూ ఆపడం లేదు. ప్రయాణికులు చెయ్యెత్తి ఆపండి అని మొత్తుకుంటున్నా డ్రైవర్లు పట్టనట్టు వెళ్లిపోతున్నారు. ఉన్నతాధికారులకు దీనిపై ఫిర్యాదులందాయి. అయినా చర్యలు శూన్యం. యాప్రాల్ తదితర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందంటూ ఆర్టీసీ కాల్‌సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి.

దేశానికి గర్వకారణం రాజా రిత్విక్

రిత్విక్‌ను సత్కరించిన శివసేనారెడ్డి

నారాయణగూడ, న్యూస్‌టుడే: చెస్ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ సోమవారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఛైర్మన్ కె.శివసేనారెడ్డి, ఎండీ డా.ఎ.సోనీబాలాదేవిలను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ టోర్నమెంట్‌లో రజత, కాంస్య పతకాలు సాధించిన ఆయన్ని సత్కరించారు. శివసేనారెడ్డి మాట్లాడుతూ.. రిత్విక్ వరుస విజయాలు తెలంగాణ యువతలోని అపార క్రీడా ప్రతిభకు నిదర్శనమన్నారు. రాజా రిత్విక్ మాట్లాడుతూ.. రాబోయే అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు.

యువ స్కేటర్ ప్రణవ్‌కు అభినందనలు

అభినందిస్తున్న సోని బాలదేవి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: నగరానికి చెందిన సూరపనేని ప్రణవ్ మాదవ్ ఆగస్టు 17 నుంచి 26 వరకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఏషియన్ షార్ట్ ట్రాక్ ఛాంపియన్‌షిప్ 2026లో ప్రతిభ చూపి ఒక రజతం, 2 కాంస్య పతకాలు సాధించారు. సోమవారం నగరానికి వచ్చిన ప్రణవ్.. స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో ఛైర్మన్ శివసేనా రెడ్డి, వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ సోని బాలదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో జరిగే అంతర్జాతీయ పోటీలు, శిక్షణ అవసరాలు, దీర్ఘకాలిక లక్ష్యాలను ప్రణవ్ అధికారులకు వివరించారు. శిక్షణ, సదుపాయాలు, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి సహకారం అందిస్తామని సోని బాలదేవి తెలిపారు.

జర్మనీ వర్సిటీతో ఓయూ ఒప్పందం

జర్మనీ వర్సిటీ ప్రతినిధులతో ఎంఓయూ మార్చుకుంటున్న ఓయూ వీసీ

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విద్యా సహకారంలో భాగంగా జర్మనీలోని రాయిట్‌లింగ్ వర్సిటీతో ఓయూ సోమవారం ఎంఓయూ కుదుర్చుకుంది. విద్యార్థులకు అంతర్జాతీయ విద్య, పరిశ్రమల అనుభవం, ప్రపంచ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఒప్పందం చేసుకున్నట్లు ఓయూ అధికారులు తెలిపారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేడ్ బ్యాచిలర్స్, మాస్టర్స్ ప్రోగ్రాంతోపాటు విద్యార్థుల ఇమ్మర్షన్ ప్రోగ్రాంలు నిర్వహించనున్నారు. తొలుత కంప్యూటర్ సైన్స్, ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డిజిటల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 2026లో 30 మంది ఓయూ విద్యార్థులను ఎంపిక చేసి జర్మనీలో మూడేళ్లపాటు శిక్షణ, పరిశ్రమల్లో అనుభవం కల్పించనున్నారు. ఓయూ వీసీ కుమార్ మొలుగరం మాట్లాడారు.

ఇన్‌డోర్ స్టేడియం.. ఔట్‌డోర్ అధ్వానం
యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆటల సంగతి ఎలా ఉన్నా బయటి నుంచి చూస్తే నిర్వహణ కరవై కళావిహీనంగా ఉంది. – ఈనాడు, హైదరాబాద్

గ్రామీణ కళాకారులకు 'పద్మ' పురస్కారాలు అభినందనీయం

మురళీమోహన్‌ను సత్కరించిన కళాకారులు

రవీంద్రభారతి: దాదాపు 140 కోట్ల మంది ఉన్న దేశంలో తనలాంటి వాళ్లకి గుర్తింపు రావడం సంతోషమే అయినా.. కేంద్ర ప్రభుత్వం ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఉండే కళాకారుల ప్రతిభను గుర్తించి వారికి 'పద్మ' పురస్కారాలు అందించడం చాలా గొప్ప విషయమని ప్రముఖ నటుడు మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సారిపల్లి కొండలరావు ఫౌండేషన్, యువ కళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో 'ప్రపంచ జానపద దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఇటీవల 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్న మురళీమోహన్‌ను జానపద కళాకారుల పక్షాన ఘనంగా సత్కరించారు. మురళీమోహన్ మాట్లాడుతూ.. జానపద కళాకారుల మధ్య జరిగిన ఈ సత్కారం మరచిపోలేనంటూ ఉద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘానికి రూ.5 లక్షలు ప్రకటించిన ఆయన మొదటి విడతగా రూ.2.50 లక్షలు చెక్కును రమణాచారి చేతుల మీదుగా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగ శ్రీనివాస్‌గౌడ్, సుంచు లింగయ్యలకు అందజేశారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా.ఏనుగు నరసింహారెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సారిపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

సమావేశంలో పాల్గొన్న అమరేందర్‌రెడ్డి, కల్యాణ్ సింగ్, అమిత్ సంఘీ, పి.మల్లారెడ్డి, అశోక్ కుమార్

బంజారాహిల్స్: తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ (టీఆర్ఏ) 13వ వార్షిక సర్వసభ్య సమావేశం సోమవారం బంజారాహిల్స్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు. హైకోర్టు న్యాయవాది పి.అమరేందర్‌రెడ్డి రిటర్నింగ్ అధికారిగా, పరిశీలకులుగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి కల్యాణ్‌సింగ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి మల్లారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధి అశోక్ కుమార్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా అమిత్ సంఘీ, సీనియర్ ఉపాధ్యక్షుడిగా వసీఫ్ హసన్ లతీఫ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సోహైల్ ఉద్దీన్ ఫరూఖీ, డా.మహమ్మద్ సలీమ్ మూసా, ప్రధాన కార్యదర్శిగా జమాల్‌పురి కిరణ్, కోశాధికారిగా డా.వంశీధర్ నాలి, సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ ముస్తఫా ఖాన్, కార్యవర్గ సభ్యులుగా ఏడుగురు ఎన్నికయ్యారు.

ఐజీపీ శ్రీనివాస్ సేవలు ఆదర్శం

తాళ్లతో జీపు లాగి శ్రీనివాస్ దంపతులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్న ఏడీజీ రవిదీప్ సింగ్ సాహి, డీఐజీలు

కేశవగిరి, న్యూస్‌టుడే: పదవీ విరమణ చేసిన సీఆర్‌పీఎఫ్ సౌత్‌జోన్ ఐజీపీ ఎ.శ్రీనివాస్‌కు అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. చాంద్రాయణగుట్టలోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్‌సెంటర్ ఏడీజీ కార్యాలయంలో ఆయన సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను సౌత్‌జోన్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) రవిదీప్ సింగ్ సాహి, డీజీపీలు సతీష్‌కుమార్, విశ్వనాథ్, అఖిలేష్ కుమార్ సింగ్ తదితరులు సత్కరించారు. జీపును ఉన్నతాధికారులు, జవాన్లు తాళ్లతో లాగి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఏడీజీ రవిదీప్ సింగ్ సాహి మాట్లాడారు.

అమెరికాలో ఘనంగా 'రన్ ఫర్ తెలుగు'

ఈనాడు, హైదరాబాద్: అమెరికాలో 'సిలికానాంధ్ర మన బడి' ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ 'తెలుగుకు పరుగు- రన్ ఫర్ తెలుగు-2026' కార్యక్రమం నిర్వహించారు. మనబడి అధ్యక్షుడు చమర్తిరాజు మాట్లాడుతూ.. భాషా సేవే భావితరాల సేవ అనే మనబడి నినాదాన్ని గుర్తుచేశారు. తెలుగు భాష గొప్పతనాన్ని చాటిచెప్పడంతో పాటు ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని సమాజానికి అందించాలనే లక్ష్యంతో 'మన బడి' భాషా సైనికుల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టినట్లు వల్లభాపురపు బాలాజీ, అల్లం శ్రీదేవి పేర్కొన్నారు.

2030 నాటికి 500 గిగావాట్లు లక్ష్యంగా భారత్

కార్యక్రమంలో పాల్గొన్న అనుపమ్ కుమార్, ముషారఫ్ అలీ ఫరూఖి తదితరులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దేశంలో ఇంధన రంగం కొత్త దశలోకి ప్రవేశించిందని, 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ ఫ్యూయల్ విద్యుత్ సామర్థ్యాన్ని సాధించే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి అనుపమ్ కుమార్ పేర్కొన్నారు. నవంబరు 2 నుంచి 5 వరకు దిల్లీలో జరగనున్న 'భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026'కు ముందు నిర్వహిస్తున్న దేశవ్యాప్త రోడ్‌షోలలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలతోపాటు ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్ వంటి భారీ ప్రాజెక్టులతో విద్యుత్ అవసరాలు మరింత పెరగనున్నాయని టీజీరెడ్‌కో వైస్ ఛైర్మన్, ఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అన్నారు. ఎన్ఆర్ఈడీసీఏపీ వైస్ ఛైర్మన్, ఎండీ కమలాకర్ బాబు, తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ డైరెక్టర్ బి.రాజేశ్వరి, గవర్నమెంట్ కౌన్సిల్ సభ్యుడు రవి వర్మ, సంజయ్ జి కరంధర్, సురేందర్ కుమార్, చిరంజీవి సింగ్ సుల్జా పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ సీఈ రత్నాకర్ పదవీ విరమణ

ఈనాడు, హైదరాబాద్: జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీరు సహదేవ్ రత్నాకర్ సోమవారం పదవీ విరమణ పొందారు. ముఖ్య ఇంజినీరుగా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి ఆయన నగరంలో హెచ్-సిటీ ప్రాజెక్టు పనులు, రెండోదశ ప్రైవేటు రోడ్ల నిర్వహణ ప్రాజెక్టు, రెండోదశ వీధిలైట్ల నిర్వహణ ప్రాజెక్టులకు విధివిధానాలను రూపొందించడంలో కీలకంగా పనిచేశారు. సీఎం చేతుల మీదుగా జరిగిన మూసారంబాగ్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంతో సర్వీసు ముగిసిందని, సంతోష్‌నగర్ స్టీలు బ్రిడ్జిని కూడా ప్రారంభోత్సవానికి సిద్ధం చేశామని ఈ సందర్భంగా రత్నాకర్ సంతోషం వ్యక్తం చేశారు. రత్నాకర్ పదవీ విరమణతో తర్వాతి సీనియర్ ఇంజినీరు జ్యోతిర్మయికి సీఈ బాధ్యతలు అప్పగించేందుకు దస్త్రం సిద్ధమైంది.

ఈఈపై వేటు?.. సెలవు విషయంలో నిబంధనలను పాటించనందుకుగాను గోల్కొండ సర్కిల్ కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలకు కమిషనర్ ఆర్వీ.కర్ణన్ సిఫార్సు చేసినట్లు తెలిసింది. దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.

లక్ష్యాన్ని వదులుకోవద్దు.. మళ్లీ మొదలెట్టండి

పుస్తకాన్ని పరిశీలిస్తున్న డా.ప్రీతిరెడ్డి, ఆంచల్ బన్సల్

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: 'జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వదులుకోవద్దు. ఎప్పుడైనా మనల్ని మనం మార్చుకోవచ్చు. మళ్లీ కొత్తగా మొదలుపెట్టొచ్చు. ప్రతిఒక్కరి జీవితంలో ఏదో ఒకదశలో రీసెట్ అవసరమని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్‌పర్సన్ డా.ప్రీతిరెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ సీబీఐ కాలనీలో ఆదివారం రచయిత, విద్యావేత్త ఆంచల్ బన్సల్ రచించిన 'ద రీసెట్ - రీక్లెయిమ్ యువర్ ఐడెంటిటీ, రైజ్ విత్ ఇన్నర్ అథారిటీ' పుస్తకాన్ని డా.ప్రీతిరెడ్డి సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. రచయిత ఆంచల్ బన్సల్ తన అనుభవాలు, ఆలోచనలకు పుస్తక రూపమిచ్చారని అభినందించారు. ఈ పుస్తకాన్ని మహిళలే కాదు.. ప్రతి పురుషుడూ చదవాలన్నారు.

మాజీ డీజీపీ అంజనీకుమార్‌కు జీవిత సాఫల్య పురస్కారం

ఈనాడు, హైదరాబాద్: విశ్రాంత డీజీపీ అంజనీకుమార్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. డెహ్రాడూన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తరాఖండ్ గవర్నర్, లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్‌సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిసెంబరులో కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తాం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: జీసీసీ, డేటా సెంటర్లు, లెదర్ అండ్ లైఫ్‌సైన్సెస్, ఇండస్ట్రియల్ పాలసీ 2.0తో సహా మరిన్ని కొత్త పారిశ్రామిక విధానాలను డిసెంబరులో జరిగే తెలంగాణ రైజింగ్ సమిట్‌లో ప్రకటించబోతున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి వెల్లడించారు. సమిట్ 2.0 ప్రచారానికి త్వరలోనే రోడ్‌షోలు ప్రారంభిస్తామన్నారు. సోమవారం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ భవనంలో తెలంగాణలోని సంస్థలు జర్మనీతోపాటు యూరప్ మార్కెట్‌లోకి తమ వ్యాపార కార్యకలాపాలు విస్తరించడానికి వీలుగా ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ), జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ (జీఐబీఏ), ఇన్నోవేషన్ హబ్ రైన్‌మైన్‌లు సంయుక్తంగా 'ఇండో-జర్మన్ గేట్‌వే ప్రోగ్రామ్' ప్రారంభించాయి. ఈ సందర్భంగా 'ఫ్రమ్ తెలంగాణ టు జర్మనీ' ఇంటర్నేషనలైజేషన్ పాత్‌వేస్ ఫర్ ఎంఎస్ఎంఈఎస్' అంశంపై సదస్సు నిర్వహించారు. నిఖిల్ చక్రవర్తి మాట్లాడుతూ.. డిసెంబరు 7 నుంచి 9 వరకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట జరిగే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2.0 రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేసే కీలక వేదికగా నిలుస్తుంద'న్నారు. రీజినల్ పాస్‌పోర్టు అధికారి మాధవ్ ఆర్.సుల్భులే, ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు కేకే మహేశ్వరి, శ్రీనివాస్ గరిమెళ్ల, పంకజ్ దివాన్, జీఐబీఏ సీఈఓ నిర్మల్ రామన్ కన్నయ్యన్, ఛైర్మన్ సెల్వకుమార్ పెరియస్వామి, ఇన్నోవేషన్ హబ్ రైన్‌మైన్ సీఈఓ స్టీఫెన్ విట్టెకిండ్, జర్మన్ ప్రతినిధి బృందంలో కెల్టర్‌బాచ్ మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ తదితరులున్నారు.

'ఉల్లాస్'లో మేడ్చల్ జిల్లాకు జాతీయ గుర్తింపు

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నవ భారత సాక్షరతా మిషన్ ఉల్లాస్ కింద వినూత్న కార్యక్రమాలను చేపట్టడంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వీసీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉల్లాస్ డిప్యూటీ డైరెక్టర్ కె.అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఎంహెచ్ఎం కోర్సుకు దరఖాస్తు గడువు పెంపు

నిమ్స్: నిమ్స్‌లో మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో 2026 విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసే గడువును పొడిగించినట్లు ఆసుపత్రి ఇన్‌ఛార్జి డీన్ ప్రొ.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీని సెప్టెంబర్ 18 వరకు పొడిగించామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తిచేశాక హార్డ్ కాపీని 21వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. వివరాలకు nims.edu.in ను సందర్శించాలని కోరారు.

టీఎంఈసీవోడబ్ల్యూసీ అధ్యక్షుడిగా రాజిరెడ్డి ఎన్నిక

మాట్లాడుతున్న మొగుళ్ల రాజిరెడ్డి. చిత్రంలో ఆదిల్ షరీఫ్, చంద్రశేఖర్, నాగన్నగౌడ్

నారాయణగూడ, న్యూస్‌టుడే: తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ కాంగ్రెస్ - టీఎంఈసీవోడబ్ల్యూసీ (ఐఎన్‌టీయూసీ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడిగా మొగుళ్ల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నారాయణగూడలోని ఐఎన్‌టీయూసీ భవనంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించగా రాజిరెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఎంప్లాయీస్, ఔట్‌సోర్సింగ్, ఒప్పంద కార్మికుల సమస్యలపై పోరాటంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శులు నాగన్నగౌడ్, ఆర్‌డీ చంద్రశేఖర్, రాష్ట్ర నేత ఆదిల్ షరీఫ్, ఐఎన్‌టీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేశ్, గ్రేటర్ సంఘం అధ్యక్షుడు పాశం రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

EDUCATION

Andhra University Recognized by UGC- NAAC 'A' Grade. Degree Pass Certificate Join/ B.Sc, BBA, B.Com. Brilliant College, BHEL 'Y' Road, Hyd. ✆ 9491677226

REAL ESTATE

LAND FOR SALE

జనగాం- హుస్నాబాద్ హైవే దగ్గరలో 1.35 ఎకరం ఎర్ర నేల తూర్పు ఫేసింగ్‌తో 600ft పొడవు 150ft వెడల్పుతో బోర్ & జాలీ ఫెన్సింగ్‌తో అమ్మబడును. పౌల్ట్రీ ఫామ్స్/ ఏ ఫామ్ కైనా/ ఏ తోటకైనా అనుకూలం. ✆ 8019095973.

INDUSTRIAL LAND FOR SALE
Industrial Plot N/A Converted, Ac. 2.80 Cents, Near NTPC Plant Parawada, Anakapalli District.
CONTACT:
7386776877

WANTED

Petrol Pump purpose 20 Yrs. Land Lease Wanted in Medchal- Malkajgiri and R.R. Dist, Financial City, within ORR limits. ✆ 9391026717

TO LET

COMMERCIAL

Commercial Space Rent. 6000 Sft at NGO's Colony, Vanasthalipuram, Hyd. 4 Floors, 1500 Sft each. ✆ 9550009075, 9550002075.

JOBS

Job Opportunity: Executive Assistant: Seeking a tech- savvy Executive Assistant under 30 with strong organizational and communication skills. Must be proficient in AI tools (ChatGPT, Gemini, Claude), cloud systems, advanced computer applications, file management, data handling, and software integration. Send resume and portfolio to: anaaafoundation@gmail.com

Wanted Sales Staff for Aggregate/ RMC/ Power Tools Sales Minimum 1 Year Experience. Interested Call: 8885041166 (Srinivas)

PVC పైప్స్ డిస్ట్రిబ్యూటర్‌కు హెల్పర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Sal: 20,000/-, Age: 21-45Y. Near కాళీమందిర్, కిస్మత్‌పూర్. Hyd. ✆ 8977873712/ 16

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ టెక్నికల్ ఆపరేషన్స్ లో అనుభవంగల M/F 8 మంది కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ నందు మాత్రమే పని చేయుటకు కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt. Ltd., ✆ 9100233999, 9866248160.

ప్రముఖ రియల్ ఎస్టేట్‌కు మార్కెటింగ్ మేనేజర్స్ VRS, Rtd. LIC, హౌస్ వైఫ్స్ P/F టైం (M/F) కావలెను. Age: 30+, జీతం+ కమీషన్ & ఫారన్ ట్రిప్స్. లక్ష్మి: 9505883856

ప్రముఖ అగర్‌బత్తి కంపెనీకి సేల్స్ మేనేజర్ హైద్రాబాద్ నందు అనుభవం గలవారు కావలెను. Attractive Salary. ✆ 9059960946, 9177699743

అనుభవంతో కావలెను. కొత్త ఇన్నోవా క్రిస్టా హైక్రాస్ డ్రైవర్- 25 వేలు, గ్రాఫిక్ డిజైనర్- 40 వేలు, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్- 20 వేలు, సూపర్‌వైజర్- 15 వేలు, లోడింగ్ బాయ్- 14 వేలు. ✆ 9100222333, 8885992363

స్కూల్‌లో పని చేయుటకు వాచ్‌మెన్- ఆయా (జంట) కావలెను. గది ఇవ్వబడును. రూ. 13K+ 13K. నోట్‌బుక్ స్కూల్, పిల్లర్: 179, అత్తాపూర్. ✆ 7207888177

NAVATA ROAD TRANSPORT
A Leading Logistics Organisation requires the following personnel to work at MAHESWARAM, RR DIST., and HYDERABAD CITY.
- CLERKS
- FIELD AREA COORDINATORS
- PICKERS / HELPERS

Qualification: SSC to PG
Freshers / Experienced
Interested candidates may walk in at: Plot No.1, Block No.1, Auto Nagar, Hyderabad – 70
7995545407

MARKETING/ SALES

Wanted Marketing Executives for a reputed Educational Institution. Experienced/Fresh MBA candidates may apply. Contact: 8790551173

రియల్‌ఎస్టేట్ శాలరీ బేస్ మార్కెటింగ్ డైరెక్టర్ కావలెను. స్మార్ట్ సిటీ, జహీరాబాద్ NIMZ 5KM, కే. 3,50,000/- ప్లాట్, EMI, స్పా. రిజి. Sal+inc= 50K ✆ 9281447559

షాద్‌నగర్- పరిగి హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు ప్రాజెక్ట్స్ కోసం మార్కెటింగ్ డైరెక్టర్స్, టీమ్ మెంబర్స్ కావలెను. సంప్ర: 6281299738.

FACULTY/ TEACHERS

Wanted JL's (NEET/IIT) MATHS/ PHY/ CHE/ BIO(B/Z), Office Boy (A.25y) Lady Recpt. (Deg) Sri Chaitanya Academy, DSNR. ✆ 9885734904

ACCOUNTING

Wanted accountant male or female, should have experience in tally & GST Location at Saroornagar. ✆ 8297368368

TOURS AND TRAVELS

గోకర్ణ, శృంగేరి సౌత్ & నార్త్ గోవా, ధర్మస్థల, కుక్కే+ 28 క్షేత్రాలు 10 రోజులు SEP 27న, దసరాకు రామేశ్వరం+ 30 క్షేత్రాలు OCT 9న లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై 13వేలు, 8రో॥ 7-10. కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం,అయోధ్య 14వేలు, 10రో॥ 26-9. అన్నిటూర్స్ మాస్వంత భో+రూం. సత్యసాయి. 9618933189

సాయి టూర్స్ Sep-16 రాజస్థాన్ జైపూర్. Sep-29 కేరళ Oct-12 కర్ణాటక టూర్ OCT-22 మహారాష్ట్ర NOV-15 కాశీ 9నిద్రలు Nov 29 శ్రీలంక ✆ 9848664831

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR CLASSIFIED
Ad ₹1450/- (5 Lines B/w)
3 Ads Package ₹ 3695/-
7 Ads Package ₹ 8580/-
★ GST 5% Extra
Call: 9908016959
Ph: 040-23440304, 23318181, Extn: 6422
Through online
www.eenaduclassifieds.com

నిర్యాణం

(c) eenadu

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

ముగిసిన అధ్యయనోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: శ్రీనగర్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గత నెల 29 (శనివారం) నుంచి ప్రారంభమైన శ్రీవారి అధ్యయనోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సోమవారం ఆళ్వారాదులకు తిరుమంజనోత్సవం, ప్రబంధ సేవా కాలం, ఆరగింపు, తీర్థ ప్రసాదగోష్ఠి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

నేటి నుంచి పవిత్రోత్సవాలు : శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబరు 1 నుంచి 4 వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబరు 5 నుంచి శ్రీ శత చండీ సహిత మహా రుద్రయాగాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ తెలిపారు.

తనువు చాలించి.. నలుగురికి కొత్త జీవితాన్నిచ్చి

నిమ్స్, న్యూస్‌టుడే : జీవన్మృతుడైన ఓ యువకుడి అవయవ దానం.. నలుగురికి పునర్జన్మను ప్రసాదించింది. నగరంలోని అల్వాల్ యాప్రాల్ బాపూజీనగర్‌కి చెందిన విశాల్(25).. తండ్రి చేసే వ్యాపార నిర్వహణలో అండగా ఉండేవారు. గత నెల 23న తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో బ్రెయిన్‌డెడ్ (జీవన్మృతుడు) అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌వోటీటీవో తెలంగాణ (రాష్ట్ర, అవయవ, కణజాల మార్పిడి సంస్థ - జీవన్‌దాన్) వైద్య బృందం విశాల్ తండ్రి బాలు, కుటుంబ సభ్యులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో గుండె, రెండు కిడ్నీలు, కాలేయం సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు శస్త్రచికిత్స ద్వారా అమర్చినట్లు నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్‌రాజు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
యూసుఫ్‌గూడ	80085 73352
బంజారాహిల్స్	80085 73348
ఫిల్మ్‌నగర్	80085 73346
పంజాగుట్ట	8008573350
రహ్మత్‌నగర్	80085 73351
షేక్‌పేట	80085 73413

బంజారాహిల్స్, న్యూస్‌టుడే :

? బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని అంబేడ్కర్ విగ్రహం సమీపంలోని హైమాస్ట్ దీపాల్లో.. ఒక్క దీపమే వెలుగుతోంది. ఈ ప్రాంతంలో వెలుగు తక్కువగా ఉంటుంది. సమస్యను పరిష్కరించండి. – వీరస్వామి

✓ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– మోహన్‌రావు, జీహెచ్‌ఎంసీ ఏఈ

వీధి దీపాలకు మరమ్మతులు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తెచ్చారు. జీహెచ్‌ఎంసీ ఏఈ మోహన్‌రావు స్పందించి పోలీస్ స్టేషన్ వీధితోపాటు పరిసర ప్రాంతాల్లోని వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

రక్షణ చర్యలు లేక.. ప్రాణాపాయం తప్పక

ప్రమాదాలకు నిలయాలుగా విద్యుత్తు నియంత్రికలు

ఫిల్మ్‌నగర్ రౌండ్ టేబుల్ స్కూల్ ముందు..

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: ఫిల్మ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్తు నియంత్రికల వద్ద రక్షణ చర్యలు లేక ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మరి కొన్ని ప్రదేశాల్లో తీగలు కిందికి వేలాడుతూ ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఫిల్మ్‌నగర్, ఎమ్మెల్యే కాలనీ, గౌతంనగర్, భగత్‌సింగ్‌కాలనీ, దుర్గాభవానీనగర్, వినాయక్‌నగర్, ఎంజీనగర్, బసవతారకనగర్, బీజేఆర్‌నగర్, అంబేడ్కర్‌నగర్ తదితర బస్తీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీంతో కాలనీలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఒకరు మృతిచెందినా.. ఫిల్మ్‌నగర్‌లోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ గేటు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తగిలి గతంలో ఒకరు మృతి చెందిన ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు. కొందరు మృత్యువు ఒడిలోకి వెళ్లి బయట పడిన ఘటనలూ ఉన్నాయి. అయినప్పటికీ నియంత్రికల వద్ద రక్షణ చర్యలపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఫిల్మ్‌నగర్‌లోని రౌండ్ టేబుల్ పాఠశాల ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు లేక విద్యార్థులు భయపడుతున్నారు. వర్షాకాలంలో ముప్పు మరింత పెరుగుతోందంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నీరు చేరినా, తీగ తెగి పడినా ప్రమాదం తప్పదని భయపడుతున్నారు. కొందరు వీటి పక్కనే చిరు వ్యాపారాలు చేసుకుంటుండగా, చిన్నారులు, వృద్ధులు నిత్యం ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తున్నారు.

గౌతంనగర్‌లో ప్రమాదకరంగా నియంత్రికలు, పక్కనే చిరు వ్యాపారులు

ఇంకెప్పుడు మేల్కొలుపు.. ప్రమాదాలు జరగక ముందే రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా విద్యుత్తు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి చుట్టూ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు వేలాడుతున్న తీగలను సరిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. 'ప్రాణం పోయాక పరిహారం రాదు.. పోకముందే రక్షణ కావాలి' అని కోరుతున్నారు.

హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న నర్సింగ్ ఆఫీసర్లు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (టీఎన్‌వోడబ్ల్యూఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం రాత్రి హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్స్ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. నర్సుపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నర్సింగ్ సిబ్బందికి భద్రత కల్పించాలని, ప్రతి ఆసుపత్రి డ్యూటీ స్టేషన్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక భద్రత చట్టం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నర్స్ పనిచేసిన ప్రైవేటు ఆసుపత్రిని ప్రభుత్వం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

మహేశ్‌బాబు ఫౌండేషన్‌తో బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ భాగస్వామ్యం

అబిడ్స్, న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణ, వెల్‌నెస్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, మహేశ్‌బాబు ఫౌండేషన్ మధ్య సాంకేతిక భాగస్వామ్యం కుదిరింది. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. సమాజ ఆరోగ్య, వెల్‌నెస్ కార్యక్రమాలకు మద్దతుగా బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ రూపొందించిన 'బ్లూహెల్త్' ప్లాట్‌ఫామ్‌ను వినియోగించేందుకు ఈ భాగస్వామ్యం ఏర్పడింది. దీన్లో తొలి కార్యక్రమంగా ఆగస్టు 31న 'జీఎంబీ లైఫ్' పేరుతో నివారణాత్మక ఆరోగ్య పరీక్షలు, వెల్‌నెస్ సేవల కోసం ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించారు. తర్వాతి దశలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో బ్లూహెల్త్ ఆధారిత ఆరోగ్య కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని బ్లూ క్లౌడ్ సాఫ్టెక్, మహేశ్‌బాబు ఫౌండేషన్ నిర్ణయించాయి.

గురుకులంలో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే: హెచ్‌ఆర్‌సీ

నారాయణగూడ, న్యూస్‌టుడే: జులై 23న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సూమోటోగా విచారణ చేపట్టింది. దీనిపై జిల్లా కలెక్టర్ కమిషన్‌కు నివేదికను సమర్పించారు. అందులో బాధిత విద్యార్థినులకు చికిత్సం అందించామని, పిల్లలంతా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని పేర్కొన్నారు. వైద్య పరీక్షల్లో పిల్లల అస్వస్థతకు వారు తీసుకున్న ఆహారం, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలేవి నిర్ధారణ కాలేదన్నారు. దీనిపై కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్పందిస్తూ.. విద్యార్థులకు అందించే ఆహారం తయారీ, వడ్డించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిర్దేశిత ఆరోగ్య పదార్థాలు, పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా హాస్టల్ అధికారులను ఆదేశించి, చర్యలు చేపట్టాలని సిఫార్సు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశించారు.

భారతీయ సంస్కృతి మహోన్నతం

కళాకారులకు జ్ఞాపికలు అందజేసిన అతిథులు డా.వ్యాసకృష్ణ, లంక లక్ష్మీనారాయణ, పాలపర్తి సంధ్యారాణి తదితరులు

రవీంద్ర భారతి, న్యూస్‌టుడే : భారతీయ సంస్కృతి మహోన్నతమైందని, ప్రపంచ దేశాలు కూడా ఇప్పుడు అనుసరిస్తున్నాయని ఉగాండాలోని.. ఉగాండా (కంపాల) తెలుగు సంఘం ప్రతినిధి డా.వ్యాసకృష్ణ బూరుగుపల్లి అన్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతిలో తత్వ అకాడమీ, తరంగిణి సంస్థ సహకారంతో శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహణలో 'శ్రావణ సౌరభాలు' ప్రత్యేక సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి వ్యాసకృష్ణ మాట్లాడుతూ.. కళలు, కళాకారులను ప్రోత్సహిస్తూ.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించే ప్రయత్నం చేస్తున్న శ్రీఆకాంక్ష సంస్థ నిర్వాహకులను అభినందించారు. యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్వాహకురాలు పాలపర్తి సంధ్యారాణి పర్యవేక్షించారు. తరంగిణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు, గాయకులు వినుత, ప్రీతి, రవి, శంకర్, రాధారాణి పాటలను అద్భుతంగా పాడారు. మోహన్ కృష్ణ, సుబ్రహ్మణ్యం, రమణ, ఎల్ఎస్ఆర్ మూర్తి, రామచంద్రమూర్తి తమ హాస్యవల్లరితో కడుపుబ్బా నవ్వించారు. కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి

కదిరావన్ పలనికి వినతిపత్రం ఇస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నేతలు

నారాయణగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్ కమల్ రెడపాక డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్టీ నాయకులు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కదిరావన్ పలనిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజ్‌కమల్ రెడపాక మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు కళాశాలల్లో చదువు పూర్తి చేసుకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆయా కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి సంజయ్, సైదులు, పి.నర్సింగ్‌రావు, మల్లేష్, హర్షవర్ధన్, మోదీ రమేశ్, యాకూబ్ పాషా, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు విరాళం బాండు అందిస్తున్న సూపరింటెండెంట్ వాసు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన వెంకట శివప్రసాద్‌రెడ్డి రూ.1,00,116 మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడుకు సోమవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందించారు.

టిఫిన్ సెంటర్‌లో ఘర్షణ

నారాయణగూడ: బిల్లు విషయంలో ఓ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు, కస్టమర్ల మధ్య జరిగిన వాగ్వాదం కాస్త ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటన నారాయణగూడ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీవాణి కథనం ప్రకారం.. హిమాయత్‌నగర్ వీధి నంబరు 12లో నివాసముండే ఆశీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి నారాయణగూడలోని బత్తడ్ కీ ఇడ్లీ సెంటర్‌కు వచ్చారు. అక్కడే టిఫిన్ చేస్తూ.. తన సోదరీమణులతో రాఖీలు కట్టించుకుంటుండగా టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు యోగేశ్ బత్తడ్ అభ్యంతరం చెప్పారు. ఇతర కస్టమర్లకు ఇబ్బంది కలుగుతుందని చెప్పడంతో అదనంగా కొంత చెల్లిస్తామని ఆశీష్ చెప్పారు. దీంతో టిఫిన్‌కు రూ.5 వేలు, అదనంగా రూ.3 వేలు కలిపి మొత్తం రూ.8 వేలు బిల్లు వేశారు. అదనంగా ఇస్తామంటే ఏకంగా రూ.3 వేలు ఏంటని ఆశీష్ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో టిఫిన్ సెంటర్ సిబ్బంది వచ్చి ఆశీష్ కుటుంబ సభ్యులను దూషిస్తూ.. బయటకు గెంటివేశారు. యోగేశ్ సోదరుడు రితేష్ బత్తడ్ ఆశీష్, అతడి సోదరుడిపై దాడి చేయడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాధితుడు నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ టిఫిన్ సెంటర్‌లో మూడు గంటల పాటు గడిపి తమ కస్టమర్లకు ఇబ్బంది కలిగించారని యోగేశ్ కూడా ఫిర్యాదు చేశారు.

యువతి అదృశ్యం

బంజారాహిల్స్ : యువతి అదృశ్యమైన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. బంజారాహిల్స్ సింగాడికుంట ప్రాంతానికి చెందిన యువతి కొండాపూర్‌లోని ఓ కార్యాలయంలో ఉద్యోగం చేస్తోంది. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ఉద్యోగం చేసేందుకు ఇంటి నుంచి బయలుదేరింది. ఉదయం 7.30 గంటల సమయంలో ఆ యువతి ఉద్యోగం చేసే కార్యాలయం సూపర్‌వైజర్.. ఆమె ఇంటికి ఫోన్‌చేసి కార్యాలయానికి రాలేదని సమాచారం ఇచ్చారు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు యువతికి ఫోన్ చేయగా అందుబాటులో లేదు. ఆచూకీ దొరకకపోవటంతో యువతి తల్లి బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బిల్లులు చెల్లించకుండా మోసం.. కేసు నమోదు

యూసుఫ్‌గూడ: ట్రావెల్స్ సేవలను పొంది బిల్లులు చెల్లించకుండా మోసం చేసిన సంస్థపై మధురానగర్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట్‌లో ఉండే రిషి అండ్ లక్ష్య ట్రావెల్స్ సంస్థ గచ్చిబౌలిలోని జ్యోలో సంస్థకు ట్రావెల్స్ సేవలను అందిస్తోంది. వాటికి సంబంధించి రూ.8.48 లక్షల బకాయిలు ఉన్నాయి. బిల్లులు చెల్లించకపోవడంతో ట్రావెల్స్ సంస్థ ప్రతినిధి అనురాధ మధురానగర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టుబడి పేరిట రూ.16 లక్షల టోకరా

యూసుఫ్‌గూడ: షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు పొందొచ్చని నమ్మించి రూ.16 లక్షలు కాజేసిన వ్యక్తిపై మధురానగర్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. సనత్‌నగర్‌కు చెందిన చంద్ర కోటేశ్వర్‌రావు 2024-25 మధ్య కాలంలో ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో అద్దెకున్న సమయంలో పద్మారావునగర్‌కు చెందిన అబ్దుల్ మాజిద్‌తో పరిచయం ఏర్పడింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడిపెడితే అధిక లాభాలను పొందొచ్చని కోటేశ్వర్‌రావును నమ్మించాడు. 2024 ఏప్రిల్‌లో అబ్దుల్ మాజిద్‌కు రూ.16 లక్షలు ఇచ్చాడు. అదే నెల 19న నకిలీ షేర్ పత్రాలను కోటేశ్వర్‌రావుకు అంటగట్టాడు. ఆ షేర్లు నకిలీవని తెలుసుకున్న కోటేశ్వర్‌రావు తన డబ్బు తిరిగిచ్చేయాలని అడగగా దాటవేస్తూ వస్తున్నాడు. దీంతో కోటేశ్వర్‌రావు మధురానగర్ పోలీసులను ఆశ్రయించాడు.

బహుభాషా కోవిదుడు ఆదిభట్ల నారాయణదాసు

మాట్లాడుతున్న నాయుడు సత్యనారాయణ. చిత్రంలో జయరాములు, హనుమంతరావు, కళా జనార్దనమూర్తి, గీతాదేవి

గాంధీనగర్ , న్యూస్‌టుడే: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు హరికథలో గొప్ప విద్వాంసుడని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమవారం రాత్రి గుండవరపు హనుమంతరావు హాలులో నారాయణదాసు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారాయణదాసు బహుభాషా కోవిదుడని కొనియాడారు. తెలుగునాటనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు జయరాములు, ఎస్‌వీ శ్రీరామభట్టర్, హనుమంతారావు, గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందితో అదనపు సీపీ ఎం.శ్రీనివాస్ తదితరులు

బంజారాహిల్స్, రహ్మత్‌నగర్: హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన 21 మంది పోలీస్ అధికారులకు ఆ శాఖ సోమవారం ఘనంగా వీడ్కోలు పలికింది. సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు సీపీ (క్రైమ్స్ అండ్ సిట్) ఎం.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని పదవీవిరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. సొసైటీ తరఫున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను అందించారు. డీసీపీ (అడ్మిన్) వెంకటలక్ష్మి, ఏవో యాదగిరి, జూనియర్ ఏడీవో మహమ్మద్ ఇస్మాయిల్, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ ఖాన్, కోశాధికారి జీఎంఎస్ విక్టర్, డైరెక్టర్లు రత్నకుమారి, శాంతి, లక్ష్మణ్ కుమార్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పదవీ విరమణ చేసిన బోరబండ ఎస్సై దీప్ కౌర్‌ను బోరబండ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

విద్యుత్తు శాఖ కార్యాలయంలో..

ఖైరతాబాద్: విద్యుత్తు సంస్థల్లో పని చేస్తున్న ఇద్దరు అధికారులు పదవీ విరమణ పొందారు. వారిని ఆయా విభాగాల్లో ఘనంగా సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆర్‌పీడీసీఎల్ సీఎండీ, రెడ్కో వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ పారూఖీ పుష్పగుచ్ఛం, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఆర్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) డా.ఎన్.నరసింహులు, చీఫ్ ఇంజినీర్ శ్రవణ్ కుమార్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో అన్నదానం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే : బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని హనుమాన్ దేవాలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ ప్రాంగణంలోనే శివాలయం సహా ఎనిమిది ఆలయాలు ఉన్నాయి. శ్రావణ మాసం పూజల నేపథ్యంలో ఆలయ కమిటీ ఛైర్మన్ దయానంద్ ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఏఐ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

కార్యశాలలో పాల్గొన్న డా.మురళీకృష్ణ, అధ్యాపకులు

షేక్‌పేట,న్యూస్‌టుడే: అధ్యాపకులు ఏఐ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మరింత ఉత్తమంగా బోధించవచ్చని ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఫొటోగ్రామెట్రి అండ్ రిమోట్ సెన్సింగ్ (ఐఎస్‌పీఆర్ఎస్) ఛైర్మన్, జేఎన్‌టీయూ మాజీ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డా.మురళీ కృష్ణ అన్నారు. సోమవారం షేక్‌పేట జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు కాంపోజిట్ ఏఐ ఫ్రం డేటా ఫ్యూజన్ టు డెసిషన్ ఇంటెలిజెన్స్ ఇన్ స్మార్ట్ సిటీస్, హెల్త్ కేర్, ఇండస్ట్రీ అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. వివిధ వనరుల నుంచి లభించే డేటాను సమన్వయం చేసి మెరుగైన నిర్ణయాలు తీసుకోవడంలో కాంపోజిట్ ఏఐ కీలకంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జీనీట్స్ ప్రిన్సిపల్ డా.కె.రమేష్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు కె.రాగిణి, డా.ఎల్‌బీ రాజ్‌కుమార్, డా.టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభ 16న

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పిడమర్తి రవి తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డు, బస్సు పాస్ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. ఈ మేరకు ఈనెల 16వ తేదీన కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు భారీ సంఖ్యలో ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రహీం, కన్వీనర్ చందనాయక్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేశ్, ప్రతినిధులు గడ్డ యాదయ్య, కందుల శ్రీను పాల్గొన్నారు.

ద్వారకాపురి కాలనీలో భారాస నేతల పర్యటన

సోమాజిగూడ: ఎర్రమంజిల్ డివిజన్‌లోని ద్వారకాపురి కాలనీలో భారాస నేతలు పర్యటించారు. సమస్యలపై సమరం కార్యక్రమంలో భాగంగా పార్టీ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలపై జీహెచ్‌ఎంసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. నాగార్జున సర్కిల్ పూల దుకాణాల చెంత ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు కేబుళ్ల సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. నాయకులు నిశాంత్ ముదిరాజ్, రవి కిశోర్, బిట్ల శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

బోడకాకర.. తినండి కరకరా


ఆగాకరకాయలు

వీటిని వండినప్పుడు మాత్రం ఆహ్లాదకరమైన, మట్టి వాసనతో కూడిన రుచి ఉంటుంది.

నారాయణగూడ, న్యూస్‌టుడే: వర్షాకాలం వచ్చిందంటే కూరగాయల మార్కెట్‌లో, తోపుడు బండ్ల మీద కాకరకాయ పోలికలతో ఆకుపచ్చరంగులో చిన్నగా గుండ్రంగా లేదా కోలగా ఉండి పైభాగంలో మృదువైన ముళ్లు, కుచ్చులుగా కనిపించే 'ఆగాకరకాయ' గురించి ఎంత మందికి తెలుసు. అదేనండి వాడుకలో 'బోడకాకర, ఆకాకర, బొంత కాకర, అడవి కాకర', 'కకోడా', ఆంగ్లంలో 'స్పైనీ గౌర్డ్, టీసెల్ గౌర్డ్' ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. ఇది కాకరకాయలాగున్నా.. చేదుగా ఉండదు. సాధారణంగా జూన్ నుంచి అక్టోబరు వరకు ఇవి దొరుకుతాయి. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.200 వరకు ధర పలుకుతోంది. విటమిన్‌లు, ఖనిజాలు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వీటిని తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యనిపుణుడు శ్రీనివాస్‌రావు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా పండే ఈ రకమైన కాకరకాయను ప్రస్తుతం రైతులు నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నారు. నగరంలోని రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లతో పాటు తోపుడు బండ్లపై నిగనిగలాడుతూ కనిపిస్తున్నాయి. వీటితో వేపుడు చేసుకోవచ్చు, కూరగా వండుకోవచ్చు. పచ్చడి కూడా చేసుకోవచ్చు.

ఆరోగ్య ప్రయోజనాలు ఇవి

● రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించడానికి సహాయపడుతుంది. అందువల్ల మధుమేహంతో బాధపడేవారికి ఎంతో ఉపయోకరమైంది. ● ఇందులో ఫైటో-న్యూట్రియంట్లు, విటమిన్-సి, ఫోలేట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్లను దరిచేరనివ్వదు. ● అలాగే బోడకాకరలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేసేలా చేస్తుంది. ● ఇందులో ఉండే ఫోలేట్‌లు గర్భిణులకు ఎంతో మేలు. గర్భస్థ శిశువు ఎదుగుదలకు, కొత్త కణాల వృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ● విటమిన్-ఏ పుష్కలంగా ఉండటం వల్ల కంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. కంటి చూపు మెరుగవుతుంది. ● వీటిలోని న్యూట్రియంట్లు శరీరంలోని క్యాన్సర్ కారకాలను నాశనం చేయడంలో సహాయపడుతుంది. దీంతో పాటు ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకం. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అలాగే కాలేయ సమస్యలు అంటే పచ్చకామెర్లు, అర్షమొలలు (పైల్స్) నివారణకు బోడకాకర మంచి ఔషధమని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాదూ..శరీరంలోని కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదండి ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ● గుండెకు ఆరోగ్యాన్నిస్తుంది. పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

(c) eenadu

కూకట్‌పల్లి

జోనల్ కార్యాలయంలో అర్జీలను పరిశీలిస్తున్న ఏఎంసీ ఉదయ్‌కుమార్, అధికారులు

ప్రజావాణికి 37 ఫిర్యాదులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు అందాయి. జోనల్ కార్యాలయంలో ఏఎంసీ ఉదయ్‌కుమార్ ఫిర్యాదులు తీసుకోగా ఇక్కడ 10 అర్జీలు వచ్చాయి. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 12, మూసాపేట 5, మాదాపూర్ 1, ఆల్విన్‌కాలనీ 9 వినతులు రాగా వాటి పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా భావించాలి

వన మహోత్సవంలో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా భావించాలని జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం నిర్వహించారు. ఆయన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ భవనం చుట్టూ, సైన్స్‌బ్లాక్ తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రఘురాం, జాయింట్ రిజిస్ట్రార్ సుధామాధురి, భాస్కర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

ఐసెట్ కౌన్సెలింగ్ నేడు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం మంగళవారం ఐసెట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ చెప్పారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం వరకు ప్రవేశాల విభాగంలో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

మల్లికార్జునుడికి రుద్రాభిషేకం

శ్రావణమాసం సందర్భంగా సోమవారం బాలానగర్ సాయి నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, రుద్రాభిషేకం చేశారు. స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. -న్యూస్‌టుడే, బాలానగర్

ఆలయాభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు రూ.5 లక్షల విరాళాన్ని అందించినట్లు ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం చెక్కును అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు వీడ్కోలు

వేడుకల్లో రెక్టార్ దామోదరం, రిజిస్ట్రార్ జయలక్ష్మి తదితరులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.వెంకటకృష్ణ పదవీ విరమణ వీడ్కోలు వేడుకలు సోమవారం ఆడిటోరియంలో జరిగాయి. రెక్టార్ డాక్టర్ ఎ.దామోదరం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జయలక్ష్మి ఆయన్ని సత్కరించి జ్ఞాపిక ప్రదానం చేశారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలు ససేమిరా.. షోకాజ్‌లకు ఏర్పాట్లు

గాడిలో పడని 'సర్' రెండోదశ ప్రక్రియ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:

ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) రెండో దశ నత్తను తలపిస్తోంది. ఒకవైపు సమయం గడుస్తుండడం.. ఇప్పటికే అధిక శాతం బీఎల్‌వోలు భీష్మించడం.. పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. సమయం తక్కువగా ఉండడం.. నోటీసులు లక్షల్లో ఉండడంతో సర్వత్రా టెన్షన్ మొదలైంది. ఇప్పటికే భారీగా ఓట్లను తొలగించిన నేపథ్యంలో.. నోటీసుల జారీ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. బీఎల్‌వోలంతా పొరుగు సేవల సిబ్బంది కావడం.. ఇప్పటివరకు వారిని బతిమిలాడినా ససేమిరా అంటుండడంతో ఇక కొరడా ఝుళిపించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

11 రోజుల్లో 9వేలేనా?

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో మ్యాపింగ్ కాని.. అనామలీస్ ఓటర్లు మొత్తం కలిపి 2,56,776మంది ఉన్న విషయం తెలిసిందే. వీరందరికి నోటీసులు ఇచ్చి విచారణ చేసేందుకు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా గత నెల 21న నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండగా.. బీఎల్‌వోలు తమకు రావాల్సిన డబ్బులిస్తేనే.. రెండో దశలో పాల్గొంటామని భీష్మించారు. మొత్తం 417మంది బీఎల్‌వోలలో అధికారులు అప్పటి నుంచి బతిమిలాడుతూ.. డబ్బులిస్తామని చెబుతూ కొందరు ఏఈఆర్‌వోలు మరో అడుగు ముందుకేసి వారిని ప్రసన్నం చేసుకుంటుండటంతో కొందరు పనిచేస్తున్నారు. ఎంతమంది నోటీసుల జారీలో పాల్గొంటున్నారన్న విషయంపై ఇప్పటికీ ఈఆర్‌వో కార్యాలయానికి స్పష్టత లేకపోవడం విశేషం. ఇదిలాఉంటే ఇప్పటివరకు గడిచిన 11రోజుల్లో కేవలం 9వేల ఓటర్ల విచారణ మాత్రమే పూర్తయినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈనెల 17తో నోటీసుల జారీ పూర్తిచేయాల్సి ఉండగా.. ఇంకా పంపిణీ కావాల్సినవి.. 2,47,776 ఉండడం ఆందోళన కలిగిస్తున్న అంశం.

కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో అనామలీస్ ఓటరు వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

జీతాలు తీసుకుంటూ.. పనిచేయకపోవడంపై ఆగ్రహం

కూకట్‌పల్లి జోన్‌లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బంది(అవుట్‌సోర్సింగ్) మాత్రమే ప్రస్తుతం బీఎల్‌వోలుగా ఉన్నారు. ఎంటమాలజీ, పారిశుద్ధ్యం, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆర్పీలు.. ఇలా అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే ఉద్యోగులే కావడం గమనార్హం. ప్రతినెల జీతం తీసుకుంటున్న ఉద్యోగులు.. డబ్బుల కోసం పట్టుపట్టడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. నోటీసులు జారీకి ముందుకు రాని వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్నిరోజులుగా బతిమిలాడుతూ వచ్చామని.. ఇక వారిపై కొరడా ఝుళిపించనున్నట్లు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా రెండో దశలో మొండికేస్తున్నవారికి షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నారు. ఇప్పటికే ఈఆర్‌వో నుంచి ఆదేశాలు వచ్చాయని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని జోనల్ అధికారులు వివరించారు. వెంటనే అందరూ సర్ రెండో దశ విధులకు హాజరుకావాలని లేని పక్షంలో వారిని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నుంచి కూడా తీసేస్తామన్న సంకేతాలు కూడా పంపేందుకు సిద్ధమవుతున్నారు.

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

కూకట్‌పల్లి మైత్రీనగర్‌లో సీసీ రోడ్డు ప్రమాదకరంగా వదిలేయడంతో రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మూడు రోడ్లు కలిసే జంక్షన్‌లో ఒకవైపు రోడ్డు నిర్మించగా.. జంక్షన్‌లో దిగేచోట రోడ్డుకు కలపకుండా వదిలేయడంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. కనీసం స్లోప్ ఉండేలా సీసీ వేయాల్సి ఉన్నప్పటికీ గుత్తేదారు నిర్లక్ష్యంగా వదిలేయడం.. అధికారులు పట్టించుకోకపోవడంతో జనం ఇబ్బంది పడాల్సి వస్తుంది. వాహనాలు ఎక్కే, దిగే క్రమంలో పడిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, కూకట్‌పల్లి

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి: సీపీ

డా.రమేశ్‌కు బీపీ పరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది

రాయదుర్గం, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, నిర్ణీత సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సీటీసీలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, గ్లెన్ ఈగల్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 5 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సోమవారం శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించి, బీపీ పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది ఆరోగ్య వివరాలను 'ఆరోగ్య భద్రత' హెల్త్ ప్రొఫైల్‌లో నమోదు చేసి డిజిటల్‌గా అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీసీపీ అన్నపూర్ణ, ఎస్సీఎస్సీ సీఈవో నావేద్ ఆలం ఖాన్, ఏడీసీపీ షమీర్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూను సందర్శించిన ఎయిర్‌వింగ్ అధికారులు

సదుపాయాలను పరిశీలిస్తున్న అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ప్రత్యేక సాంకేతిక ఎయిర్ విభాగం అధికారులు సోమవారం జేఎన్‌టీయూని సందర్శించారు. కళాశాలలో ఎయిర్ ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటులో భాగంగా వారు కళాశాలలో సదుపాయాలు, మైదానాన్ని తనిఖీ చేశారు. కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు అవసరమయ్యే అవకాశాలపై వారు సమీక్షించారు. 50 మందితో కూడిన యూనిట్ ఏర్పాటుకు ఇప్పటికే కళాశాల నుంచి విమానయాన అధికారులకు లేఖ రాయగా వారు ఈ తనిఖీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డితో భేటీ అయ్యారు. ఇటీవల ఆర్మీ ఎన్‌సీసీ యూనిట్ ఆవిర్భావం జరగ్గా.. ఇప్పటికే నేవీ వింగ్ అధికారులు కూడా తనిఖీలు పూర్తిచేశారు.

ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయొద్దు

బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న డీసీ డాకునాయక్

బాలానగర్, న్యూస్‌టుడే: ఓల్డ్‌బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో సోమవారం బీఎల్‌వోలతో బోయిన్‌పల్లి సర్కిల్ డీసీ డాకునాయక్ సమావేశం నిర్వహించారు. సర్ రెండో దశ నోటీసుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనకపోవడంపై వారితో మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన విధులను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. డబ్బులు తప్పకుండా వస్తాయని భయపడాల్సిన అవసరంలేదన్నారు. తమకు డబ్బులు ఇచ్చిన తర్వాతనే విధుల్లో పాల్గొంటామని వారు చెప్పగా మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ వారికి నచ్చచెప్పారు. నోటీసుల జారీ ఎంతో కీలకమైనదని దీన్ని అశ్రద్ధ చేయవద్దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజాక్షేత్రంలో పోరుబాట

నిరసన కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు నిరసన కార్యక్రమాలతో పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం శేషాద్రినగర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ కార్పొరేటర్లతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌పై వారం రోజులపాటు ప్రజామద్దతుతో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా వాటి ఊసే లేదని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలను నియోజకవర్గంలో మంగళవారం(2వ తేదీ) నుంచి ప్రారంభించనున్నామని చెప్పారు. కేసీఆర్ హయాంలో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులకు మెరుగులు దిద్ది రిబ్బన్ కట్ చేయడం తప్ప కాంగ్రెస్ రెండున్నరేళ్లలో చేసింది శూన్యమని ఆరోపించారు. తమ ప్రభుత్వం గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు ఉచితంగా ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో రూ.6 లక్షలు భారం వేశారన్నారు. నిరుపేదలు ఈ డబ్బు ఎలా కడతారని ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన రూ.4వేల పింఛను, ఉద్యోగాలు, తులం బంగారు తదితర హామీలపై బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లకు చెందిన 58మందికి సోమవారం ఎమ్మెల్యే కృష్ణారావు శేషాద్రినగర్‌లో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం రూ.21.96లక్షల నగదు చెక్కులను అందజేశారు.

ఆక్రమణలపై హైడ్రాకు విజ్ఞప్తి

ఈనాడు, హైదరాబాద్: చెరువులు, ప్రభుత్వ భూములు, రోడ్ల ఆక్రమణలపై సోమవారం సికింద్రాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 49 ఫిర్యాదులందాయి. అదనపు కమిషనర్ ఆనందకుమార్ వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించారు. కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీలో సెప్టిక్‌ట్యాంక్, వరద కాలువ ఆక్రమణ, రామచంద్రాపురంలోని బీహెచ్‌ఈఎల్ భూముల ఆక్రమణలు, మల్కాపూర్‌లోని శక్తిసాయినగర్‌లో రోడ్డు ఆక్రమణ, చిక్కడపల్లిలోని వెంకటేశ్వర ఆలయ భూముల ఆక్రమణ, తదితర ఆక్రమణలపై స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు.

కన్యకాపరమేశ్వరికి ముత్యాలహారం వితరణ

దాత దంపతులను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

ఫతేనగర్, న్యూస్‌టుడే: ఫతేనగర్ నేతాజీకాలనీలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి రేపల్లెకు చెందిన వరప్రసాద్, అమ్మాణి దంపతులు సోమవారం ముత్యాలహారం వితరణగా అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శివపురం రామయోగి ఆధ్వర్యంలో సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.

వరద మళ్లించారు.. వ్యర్థాలను వదిలేశారు

బాలాజీనగర్ డివిజన్ పరిధి కేపీహెచ్‌బీ తహసీల్దార్ కార్యాలయం మార్గంలోని వరద కాలువలో వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు సిబ్బంది వ్యర్థాలు తొలగించారు. అనంతరం వాటిని తరలించకుండా అలానే వదిలేశారు. దీంతో అక్కడ అపరిశుభ్రతతోపాటు దుర్వాసన వస్తోంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని వ్యర్థాలను తరలించాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కేపీహెచ్‌బీకాలనీ

పొంచి ఉన్న ప్రమాదం.. జరభద్రం

బాలానగర్ ప్రధాన రహదారిలో ఐడీపీఎల్ విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో జలమండలి సిబ్బంది ఇటీవల మంజీరా పైప్‌లైన్ మరమ్మతుల కోసం తవ్విపోశారు. ఈ రహదారి నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి రహదారిలో భారీ గుంత తీసి ఒకవైపు బ్యారికేడ్లు పెట్టి వదిలేశారు. దీంతో ఇటుగా రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రాత్రిళ్లు ఇది ప్రమాదకరంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. సత్వరమే పనులు పూర్తిచేసి గుంత పూడ్చాల్సిన అధికారులు జాప్యం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, కూకట్‌పల్లి

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418,

కేపీహెచ్‌బీ కాలనీ: 8008573195,

మూసాపేట: 8008573423

పూడిక తొలగింపు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఓల్డ్ బాలాజీనగర్ వైఎస్ఆర్ విగ్రహం రోడ్డులో కొన్ని రోజుల క్రితం జలమండలి సిబ్బంది భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ గుంతల నుంచి పూడిక తీశారు. తీసిన పూడిక వ్యర్థాలను రోడ్డుపై వదిలేయడంతో దుర్వాసనతో పాటు రాకపోకలకు అంతరాయంగా మారి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జలమండలి కూకట్‌పల్లి సర్కిల్ డీజీఎం త్రినాథరావు దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా ఆయన సత్వరమే స్పందించి సిబ్బందితో పూడిక కుప్పలు తీయించి శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు.

కేబుళ్లు తెగి.. ట్రైమర్లు చెడిపోయి

అస్తవ్యస్తంగా వీధి దీపాల నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే:

ధర్మారెడ్డికాలనీ ఫేజ్ -1లో పగలు వెలుగుతున్న దీపం

కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, వసంతనగర్ విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో పగటి పూట వెలిగే వీధి దీపాల సమస్య కొనసాగుతోంది. అయితే అధికారులు వెలగని దీపాలకు మరమ్మతులు చేయిస్తున్నారు. వెలిగే దీపాలకు మరమ్మతులు చేయాలంటే కేబుళ్లు, ట్రైమర్లు, సామగ్రికి నిధులు కేటాయించాల్సి ఉంది. మూడు డివిజన్‌లలో రాత్రిళ్లు వెలగని దీపాలతో సమానంగా పగటి పూట దీపాలు వెలుగుతుండటంతో కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు.

భారీగా విద్యుత్తు వృథా..

ఒక స్తంభం నుంచి మరొక స్తంభానికి లాగిన విద్యుత్తు తీగలు తెగిపడటంతో దీపాలు వెలగడం లేదు. వినియోగదారుల ఫిర్యాదుతో సీఎంసీ ఎలక్ట్రికల్ విభాగ సిబ్బంది వాటిని నేరుగా కలిపేస్తున్నారు. మరోవైపు ట్రైమర్లు చెడిపోవడంతో కూడా దీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. మరమ్మతులకు సామగ్రి, సిబ్బంది లేక కనీసం రెండేళ్లుగా దీపాలు పగటిపూట వెలుగుతున్నాయి. దీంతో సీఎంసీ దీపాల వెలుగులకు టీజీఎస్‌పీడీసీఎల్‌కు వృథాగా రూ.లక్షలు చెల్లిస్తోంది.

100కు పైగానే

మూడు డివిజన్లలో సుమారు 7 కిలోమీటర్ల మేర తెగిన కేబుళ్ల స్థానంలో కొత్తవి అవసరం ఉన్నట్లు తెలిసింది. జేఎన్‌టీయూ వంతెన, మహేంద్ర అశ్విత, ధర్మారెడ్డికాలనీ ఫేజ్-1, గోపాల్‌నగర్, ఐదో ఫేజ్, సాయినగర్, రెండు, మూడు, ఐదో రోడ్డు ప్రాంతాల్లో నేరుగా కలపడంతో దీపాలు వెలుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో 100కి పైనే ట్రైమర్లు చెడిపోయాయి. సామగ్రి కొరతకు సమానంగా ట్రైమర్ల టెక్నీషియన్ల కొరత సైతం అధికారులు, సిబ్బందిని వేధిస్తోంది. రాత్రి సమయాల్లో దీపాలు వెలగకపోవడంతో శాంతి భద్రతల నిర్వహణ, రోడ్డు ప్రమాదాలకు తావిచ్చేలా ఉన్నాయని పోలీసులు సైతం సీఎంసీకి లేఖ రాసినట్లు తెలిసింది.

నిర్వహణను మెరుగుపరుస్తున్నాం..

రాత్రి వెలగని దీపాలు, పగటి పూట వెలుగుతున్న దీపాల మరమ్మతుల విషయమై నిర్వహణ ప్రాంతాలవారీగా మెరుగుపరుస్తున్నాం. కేబుళ్లు, ట్రైమర్లు, సామగ్రి కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

-చరణ్‌సింగ్, డీఈ

22ఏ జాబితా నుంచి తొలగించాలంటూ విజ్ఞప్తి

వినతిపత్రం అందజేస్తున్న వివిధ కాలనీల వాసులు

మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట పరిధిలోని తమ నివాస ప్రాంతాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పలు కాలనీ వాసులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. భవానీనగర్, పటేల్‌నగర్, హెచ్‌పీరోడ్డు కాలనీలకు చెందిన నివాసితులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు. హెచ్‌పీరోడ్డు కాలనీకి చెందిన సప్పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ కాలనీలు ఏర్పడి 50 ఏళ్లు అవుతుందని, నిషేధిత జాబితాలో ఉండటంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ప్రాంతాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు.

రహదారి తవ్వకాలను అడ్డుకున్న స్థానికులు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లో ప్రైవేటు వ్యక్తులు రహదారి తవ్వుతుండగా స్థానికులు అడ్డుకున్నారు. స్థానిక పార్కు ఆనుకుని ఎంఐజీ నివాస సముదాయాల్లో సోమవారం మధ్యాహ్నం గ్యాస్ పైపులైన్ పేరిట యంత్రంతో రహదారి తవ్వడం ప్రారంభించారు. ఎందుకు తవ్వుతున్నారు... ఎవరు తవ్వమన్నారు. .అనుమతులు ఎవరిచ్చారంటూ స్థానికులు నిలదీశారు. గ్యాస్ పైపులైన్ కోసం తవ్వుతున్నామంటూ ప్రైవేటు వ్యక్తులు బదులివ్వడంతో నివాస సముదాయాల్లో వాణిజ్య పరమైన గ్యాస్ పైపులైన్ కోసం అనుమతులు ఎందుకిస్తారు అని ప్రశ్నించడంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై డీఈ స్రవంతిని వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని తెలిపారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT AND SESSIONS JUDGE-CUM-II ADDL MSJ-CUM-PRINCIPAL FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUKATPALLY

E.P.No. 2 OF 2026

IN

O.S. No. 379 OF 2019

Between:

Sri T. Govinda Rao S/o. T. Tumbayya Aged about 43 years. Occ: Service, presently residing at Flat No. 201 Orchid Enclave, Jayanagar Colony Opp: St. Alphons High School, Kukatpally, Hyderabad ..Decree Holder/Plaintiff

AND

Sri K.V.V. Chowdary S/o. K. Koteshwara Rao, Aged about 46 years, Occ: Business, R/o. Flat No. 102, Amrutha Apartments, House Bearing No. 2-20, Ramalayam Road, near Shivalayam, Kukatpally, Hyderabad-500072 ..Judgement debtor/Defendant

To,

Sri K.V.V.Chowdary (Kommana Veera Venkata Chowdhary) S/o. K. Koteshwara Rao Aged about 46 years, Occ: Business, R/o. Flat No.102, Amrutha Apartments, House Bearing No.2-20, Ramalayam Road, near Shivalayam, Kukatpally, Hyderabad-500072

WHEREAS, The Decree Holder/Plaintiff has filed the above EP against Judgement debtor/Defendant for redemption of the mortgage on the property by way of attachment and Judgement debtor/Defendant is hereby summoned for appearance in this court by in a person or by a pleader duly instructed and able to answer all the material questions including attachment relating to the execution petition who shall be accompanied by some person able to answer all such questions on the date of the execution petition and same is posted on 08.09.2026 for all of your appearance at 10-30 A.M in the above court. Take notice that in default of your appearance on the said day the execution petition will be determined in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)

M/S. G.N. SATYANARAYANA, N. Sudha Rani, Padma Polirathi Koppu Madhukar Yadav, Advocates

Flat # 101, First Floor, Chayamina Enclave, AS Raju Nagar, Kukatpally, Hyderabad - 500072

gnsatyanarayana@gmail.com

Cell No. 9246100703/9618117703

నీటి మడుగులు.. జనం అవస్థలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: వర్షం ఇబ్బందులు జనాన్ని వెంటాడుతున్నా.. వాటి నియంత్రణకు అధికారులు వెనుకాడుతున్నారు. వర్షం ఆగి రోజులు.. వారాలైనా.. నీరు మాత్రం రోడ్లను వీడడంలేదు. దీంతో రాకపోకలకు అవస్థలు కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొన్నేళ్లుగా.. నెలలుగా ఈ ఇబ్బందులు కొనసాగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షం పడినప్పుడు భారీగా నిలుస్తున్న నీరు.. తర్వాత రోజులు గడిచేకొద్ది.. కొంతవరకు తగ్గుతున్నప్పటికీ.. మురికికూపాలుగా దర్శనమిస్తున్నాయి. హైడ్రా, సీఎంసీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉన్నా.. ఈ సమస్యతో ఇబ్బందులు పడాల్సి వస్తుండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు తాజా నిదర్శనంగా నిలుస్తున్నవే.. ఈ చిత్రాలు. బాలానగర్ ప్రధాన రహదారి ఠాణా ముందు చిన్నపాటి వర్షానికే నీరు నిలుస్తుంది. ఇక్కడ మూడేళ్లుగా ఈ సమస్య ఉన్నప్పటికీ.. పరిష్కారానికి ఎవరూ చొరవ చూపడం లేదు. దీంతో వర్షాకాలం వచ్చిందంటే.. ఇక్కడ నెలల పాటు నీటి మడుగు.. మురికికూపంగా దర్శనమిస్తూనే ఉంటుంది. ప్రశాంత్‌నగర్ జంక్షన్‌లో వరద కాలువ ఉన్నప్పటికీ.. ఇక్కడ నీరు నిలిచి రాకపోకలకు వాహనదారులకు అంతరాయం కలుగుతుంది. కూకట్‌పల్లి మైత్రీనగర్ వినాయక మండపం వద్ద చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి రోజుల కొద్ది రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది.

బాలానగర్ ప్రధాన రహదారిలో..

ఫోకస్

మైత్రీనగర్ వినాయక మండపం వద్ద..

ప్రశాంత్‌నగర్ జంక్షన్ వద్ద..

డ్రైనేజీ పనులతో తీరనున్న సమస్య

స్థానికులతో మాట్లాడుతున్న సతీష్‌గౌడ్

ఫతేనగర్, న్యూస్‌టుడే: డ్రైనేజీ పనులతో సమస్య తొలగిపోతుందని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. సోమవారం ఫతేనగర్ డివిజన్ తెనుగుబస్తీలో రూ.20లక్షలతో గతంలో ప్రారంభమైన భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ హిమజ, స్థానికులు మహేష్‌యాదవ్, శ్యాంగౌడ్, కమల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్షుద్ర పూజల పేరుతో టోకరా

సిరిసిల్ల గ్రామీణం, న్యూస్‌టుడే: క్షుద్ర పూజల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల ఠాణాలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మహేష్ బి.గితె వివరాలు వెల్లడించారు. కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన శ్యాంకుమార్ హైదరాబాద్‌లో పూజా సామగ్రి దుకాణం నిర్వహిస్తున్నాడు. వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన పి.లక్ష్మీరాజంతో అతడికి పరిచయం ఉంది. ఇద్దరూ కలిసి క్షుద్ర పూజలు చేస్తామని మోసాలకు పాల్పడుతున్నారు. ఉప్పల్‌కు చెందిన లత.. శ్యాంకుమార్‌ను కలిసి అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పింది. క్షుద్ర పూజలు చేసి నయం చేస్తామని చెప్పి ఆమెను సిరిసిల్లకు తీసుకొచ్చాడు. పూజల పేరిట విడతల వారీగా రూ.62 లక్షలు వసూలు చేశారు. అనంతరం ఎన్ని రోజులైనా అనారోగ్యం నయం కాకపోవడంతో తానిచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా నిందితులు బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు.. అగ్రహారంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.30.5 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు తదితర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

కుప్ప చేసి.. తరలించడం మరచి

కూకట్‌పల్లి రంగధాముని చెరువు రోడ్డులో కొన్ని రోజుల క్రితం పేరుకుపోయిన ఇసుక, మట్టిని ఊడ్చి కుప్ప చేశారు. దాన్ని వెంటనే ఎత్తి శుభ్రం చేయాల్సిన సిబ్బంది అలాగే వదిలేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వర్షానికి మళ్లీ ఈ కుప్ప తడిసి రోడ్డుపైకి జారుతోంది. వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వెంటనే మట్టికుప్ప తొలగించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కూకట్‌పల్లి

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 41 సం॥ లుగా వృత్తినే దైవంగా భావించి, సహోద్యోగుల మన్ననలు పొంది, అంచెలంచలుగా ఎదిగి, HMWS లో సీనియర్ ఆఫీసర్‌గా, శ్రీ T.చంద్రకాంత్ గారు 31-08-2026న పదవీ విరమణ పొందిన సందర్భంగా, వారికి శుభాకాంక్షలు. వారిరువురి శేషజీవితం నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని మనసారా కోరుకుంటూ...

శ్రీ T.చంద్రకాంత్ - శ్రీమతి T.పద్మ

HMWS & SB శేరిలింగంపల్లి జోన్ - సైబరాబాద్ రీజియన్

OFFICER (P&A)

1/C SENIOR OFFICER (P&A)

కుమారులు - కోడళ్లు

T. అశ్వినికాంత్ - T. వందన,

T. శివ - T. ప్రణవి

అల్లుడు - కూతురు: V. జగదీష్ - V. శిల్ప

మనుమళ్ళు, మనుమరాళ్ళు మరియు కుటుంబసభ్యులు, బంధు మిత్రులు

Ph: 9989992830, వెంకట్రావ్‌నగర్ కాలని, కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

ప్రాధాన్యక్రమంలో వార్డుల్లో ప్రగతి పనులు

మోటారు ప్రారంభంలో మహిపాల్‌రెడ్డి తదితరులు

పటాన్‌చెరు రూరల్: ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. చిట్కుల్, లక్డారంలో రూ.3.4 కోట్లతో చేపట్టనున్న పలు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడతామన్నారు. అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి పనులపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యం ఇస్తూ, పనులు చేస్తున్నట్లు తెలిపారు. పురపాలిక అధ్యక్షురాలు సుమలత, కౌన్సిలర్లు సభ్యులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరింది: ఎమ్మెల్యే

జాబితాను లబ్ధిదారులకు అందిస్తున్న గాంధీ

వివేకానందనగర్ కాలనీ, మియాపూర్, న్యూస్‌టుడే: నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. వివేకానందనగర్ కాలనీలో సోమవారం తొమ్మిది మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆయనను కలవగా, వారికి లక్కీడ్రా జాబితా అందజేశారు. త్వరలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని తెలిపారు. ◆ **కనకదుర్గ ఆలయంలో పూజలు..:** ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ కనకదుర్గ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు, తదితరులు హాజరై అమ్మవారికి పూజలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

శేరిలింగంపల్లి	80085 73411
పటాన్‌చెరు	76618 88489
చందానగర్	80085 55322
పటాన్‌చెరు రూరల్	8008573260
రాయదుర్గం	8008573413

పటానెచెరు అర్బన్, పటాన్‌చెరు రూరల్, చందానగర్, ఆల్విన్‌కాలనీ, శేరిలింగంపల్లి, రామచంద్రాపురం: ? పటాన్‌చెరు కుమ్మరి బస్తీలో కుక్కల బెడద అధికమైంది. -శ్రీనివాస్

✓ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. -రవికుమార్, ఏఎంహెచ్‌వో

? ఇస్నాపూర్ పురపాలిక లక్ష్మీనగర్‌లో మురుగు కాల్వలు సరిగా లేవు. - భాను

✓ కాల్వల నిర్మాణానికి చర్యలు చేపడతాం. -వెంకట కిషన్‌రావు, కమిషనర్, ఇస్నాపూర్

? చందానగర్ గౌతమినగర్‌లో వీధి కుక్కల సంచారం ఎక్కువైంది. - రామాంజనేయులు

✓ సంబంధిత విభాగం సిబ్బందిని పంపిస్తాం. -శ్రీనివాస్, డీసీ, మియాపూర్

? కేటీఆర్ నగర్ కాలనీలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. - రాజేశ్

✓ పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీచేస్తాం. -చాముండేశ్వరి, డీసీ, ఆల్విన్ కాలనీ

? నల్లగండ్ల పరిధిలోని నవోదయ కాలనీ రోడ్డు-3లో రోడ్డు పనుల్లో భాగంగా కంకర పోసి, వదిలేశారు. -సూర్యప్రకాశ్

✓ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేస్తాం. -ఆనంద్, డీఈ, శేరిలింగంపల్లి

? కొల్లూరు ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు పడుతున్నాం. -నవీన్

✓ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - రాంబాబు, ఎస్సై, కొల్లూరు

? ఇస్నాపూర్ తేజ కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. - శ్రీధర్

✓ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. -వెంకటకిషన్ రావు, కమిషనర్, ఇస్నాపూర్

కూరగాయల ధరలు

పటాన్‌చెరు మార్కెట్ యార్డులో..

కేజీకి (రూ.ల్లో): సోమవారం

టమాట-20, బీర-25, బెండ-25, వంకాయ-15, చిక్కుడు-30, గోరుచిక్కుడు-25, క్యాబేజీ-20, కాలీఫ్లవర్-25, క్యారెట్-40, దొండ-30, బీన్స్-70, మిర్చి-30, బీట్‌రూట్-20, క్యాప్సికం-30. -న్యూస్‌టుడే, పటాన్‌చెరు

నల్లగండ్ల మార్కెట్‌లో..

టమాట-20, బీర-50, బెండ-40, వంకాయ-40, బంగాళాదుంప-20, చిక్కుడు-60, గోరుచిక్కుడు-50, క్యాబేజీ-30, కాలీఫ్లవర్-30, క్యారెట్-40, దొండ-30, దోస-30, బీన్స్-80, మిర్చి-45, సొర-20, బీట్‌రూట్-40, క్యాప్సికం-50, కీర-40. -న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

ట్రాఫిక్ వెతలు తీరేలా..!

ఐటీ క్షేత్రంలో అండర్‌పాస్ నిర్మాణానికి సన్నాహాలు

వరద నీటి కోసం బాక్స్‌డ్రైన్ పనులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం ఐటీ క్షేత్రంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఖాజాగూడ చౌరస్తాలో అండర్ పాస్ నిర్మాణానికి సన్నాహాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం స్థల సేకరణ, ఇతర పనులు చేపడుతున్నారు. ఇప్పటికే పైవంతెన పనులు ప్రారంభించగా, అండర్‌పాస్ నిర్మాణాన్ని ప్రారంభించాల్సి ఉంది.

రోజుకు లక్షల వాహనాలు..

ఖాజాగూడ చౌరస్తాలో స్తంభాలు..

ఖాజాగూడ చౌరస్తా మీదుగా.. మెహిదీపట్నం వైపు నుంచి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, మాదాపూర్ ఐటీ క్షేత్రాలకు గంటకు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. 24 గంటల వ్యవధిలో మెహిదీపట్నం వైపు నుంచి గచ్చిబౌలి వైపునకు 1.21 లక్షలు, అటు నుంచి షేక్‌పేట వైపునకు 1.14 లక్షల వాహనాలు వెళ్లినట్లు ఇటీవల ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన అధ్యయనంలో తేలింది. జంక్షన్ నుంచి షేక్‌పేటపై వంతెన వరకు నిత్యం ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతుంది. దాదాపు కిలోమీటరు దూరానికి 20 నిమిషాల సమయం పడుతోంది. ఈ సమస్య పరిష్కారానికి పైవంతెన, అండర్ పాస్ నిర్మాణాలు ప్రారంభించారు.

రూ.220 కోట్ల వ్యయంతో..

రూ.220 కోట్లతో చేపడుతున్న ఈ పనుల్లో నానక్‌రాంగూడ వైపు నుంచి షేక్‌పేట పైవంతెన వైపునకు మూడు వరసల్లో 1.08 కిలోమీటర్ల పైవంతెన నిర్మిస్తున్నారు. షేక్‌పేట వైపు నుంచి గచ్చిబౌలి వైపునకు వెళ్లేందుకు అండర్ పాస్ ఉంటుంది. ఆరు నెలల క్రితం పైవంతెన పనులు ప్రారంభించగా, 70 శాతం స్తంభాల నిర్మాణం పూర్తయింది. షేక్‌పేట నుంచి ఖాజాగూడ మీదుగా గచ్చిబౌలి వైపు రోడ్డును 215 అడుగులకు విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో రాయదుర్గం ఠాణా దాదాపు 80 శాతం వరకు రోడ్డులోకి వెళ్తోంది. మరోవైపు రాయదుర్గం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ది ఇదే పరిస్థితి. దీంతో ఇక్కడ స్థల సేకరణ చేస్తున్నారు. అది కొలిక్కి వచ్చాక 540 మీటర్ల పొడవుతో మూడు వరసల్లో అండర్ పాస్ పనులు ప్రారంభమవుతాయి. అంతేకాక వరద వెళ్లేందుకు వీలుగా బాక్స్ డ్రైన్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి కావాల్సి ఉంది.

ప్రమాదకరంగా వరద కాల్వ

శేరిలింగంపల్లి సర్కిల్ పాపిరెడ్డి కాలనీ ప్రధాన రహదారిలో రైల్వే అండర్ బ్రిడ్జి పక్కన వరద కాల్వ ప్రమాదకరంగా మారింది. పైకప్పు లేకపోవడంతో, రాత్రి వేళ ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు అందులో పడి.. గాయాలపాలవుతున్నారు. -న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

నిర్వహణ కరవు.. వ్యర్థాల దరువు

గంగారం చెరువు కొలనులో వ్యర్థాలు పేరుకుపోయాయి. నిర్వహణ కరవై చెత్తా చెదారం చేరడంతో దుర్వాసన వస్తుందని పరిసర కాలనీల ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే శుభ్రం చేయాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, చందానగర్

కాల్వలో బ్యారికేడ్

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ముత్తంగిలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటుచేసిన బ్యారికేడ్.. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మురుగు కాల్వలో పడిపోయింది. దీంతో వాహనదారులు ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. -న్యూస్‌టుడే, పటాన్‌చెరు రూరల్

పీఏసీఎస్‌లకు ఎన్నికలు నిర్వహించాలి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెల్లాపూర్ పీఏసీఎస్ ఛైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి కోరారు. ఇప్పటికే పదవీ కాలం పూర్తయినా.. రెండు పర్యాయాలు పొడిగించారన్నారు. ప్రస్తుతం నామినేట్ చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. డీసీసీబీ వైస్ ఛైర్మన్ మాణిక్యం, అనంతరామ్ కులకర్ణి తదితరులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలో సంబంధిత విభాగం అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

అనుసంధాన రోడ్లు.. అడుగేయలేక పాట్లు!

జిన్నారం పరిధి మాదారం-సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్కు మధ్య మట్టి రోడ్డు దుస్థితి

పటాన్‌చెరు రూరల్, అమీన్‌పూర్, న్యూస్‌టుడే: అవి నిత్యం వేలాది వాహనాలు తిరిగే ప్రధాన రహదారులు. వాటికి మరమ్మతులు చేపట్టక పోవడంతో బిక్కు బిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. జిన్నారం- అమీన్‌పూర్ మండలాల మధ్య పలు రహదారుల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాకాలంలో నరకాన్ని తలపిస్తున్నాయి. ఆదాయ వనరులు లేని ప్రాంతాలు కూడా కాదు. రూ.కోట్లు ఆదాయ వనరులు ఉన్న స్థానిక సంస్థల పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. పటాన్‌చెరు-జిన్నారం మండలాల మధ్య ఉన్న రహదారిది ఇదే పరిస్థితి.

సమస్యలెక్కడంటే..

ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలో సుమారు 325 పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో పని చేసేందుకు చాలా మంది అమీన్‌పూర్, రామచంద్రాపురం, చందానగర్, పటాన్‌చెరు ప్రాంతాల నుంచి వస్తారు. ఆయా ప్రాంతాలకు అమీన్‌పూర్ పట్టణంలోని లాలాబాయి కాలనీ నుంచి ఐడీఏ బొల్లారం కేవలం కిలోమీటర్ దూరమే. రోడ్డు పూర్తిగా మోకాలు లోతు గుంతలతో దర్శనమిస్తోంది. సమస్యను గుర్తించి నిధులు వెచ్చించినా పనులు మాత్రం చేపట్టలేదు. ఫలితంగా సుమారు 10 కిలోమీటర్ల దూరం కార్మికులు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాకపోకలకు రెండు కిలో మీటర్లు అయ్యేది 20 కి.మీ.లు అవుతుందని కార్మికులు అంటున్నారు.

కార్మికుల అవస్థ..

సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్కుకు మాదారం, కొడకంచి, జిన్నారం తదితర ప్రాంతాల నుంచి వేలమంది కార్మికులు వస్తారు. మాదారం- మెడికల్ డివైజ్ పార్కు మధ్య పూర్తిగా మట్టి రోడ్డు. దీన్ని సీసీగా మారిస్తే బాగుంటుందనే విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఫలితంగా వర్షం పడితే కార్మికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ★ జిన్నారం మండలం శివనగర్- పటాన్‌చెరు మండలం కంజర్ల మధ్య రోడ్డు సుమారు ఐదేళ్లుగా గుంతలతో ఇబ్బంది పెడుతోంది. నిధులు వెచ్చించినా గుత్తేదారులు ముందుకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ రహదారిపై ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ★ అందూర్- సోలక్‌పల్లి- ఇమామ్ నగర్, కిష్టాయపల్లి- నల్తూరు, మంత్రికుంట- మాదారం రహదారులను విస్తరించాల్సి ఉంది. సింగిల్ రోడ్డు కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది తప్పడం లేదు.

ఏఐ వినియోగంపై వర్క్‌షాప్

కార్యక్రమానికి హాజరైన వైద్యులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: వైద్యులు అవకాశం ఉన్నచోట ఏఐను సద్వినియోగం చేసుకొని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని స్టార్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ గోపీచంద్ సూచించారు. నానక్‌రాంగూడ స్టార్ ఆసుపత్రిలో సోమవారం 'స్టార్ సినార్స్ 2026' పేరిట వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో ఏఐ వినియోగం పెరుగుతోందన్నారు. వైద్యులు దాన్ని ఎలా వినియోగిస్తున్నారనే విషయంపైనే ఫలితం ఆధారపడి ఉంటుందన్నారు. సాంకేతికత.. వైద్యుల నైపుణ్యాల మెరుగునకు ఉపయోగపడుతుందే తప్పా, వారి స్థానాన్ని భర్తీ చేయలేదని పేర్కొన్నారు. ఏఐని సరైన రీతిలో వాడటం ఎలాగో అవగాహన కల్పించేందుకే వర్క్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఏఐ టూల్స్ వాడి వృత్తి నైపుణ్యాలు పెంచుకోవడం, మెడికల్ రికార్డులు, పరిశోధన పత్రాలు పరిశీలించడం, క్లినికల్ నిర్ణయాల్లో ఏఐ సహాయం తీసుకోవడం, విద్యార్థులకు ఉత్తమ బోధన, రోగులకు విషయాలను సులభంగా వివరించడం వంటి అంశాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ మెడిసిన్ గ్రూప్ లీడ్ డాక్టర్ రాహుల్ కట్ట తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

సీపీ రమేశ్‌కు బీపీ పరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది

రాయదుర్గం, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, నిర్ణీత కాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సీటీసీలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 5 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సోమవారం శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించి, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది ఆరోగ్య వివరాలను 'ఆరోగ్య భద్రత' హెల్త్ ప్రొఫైల్‌లో నమోదు చేసి డిజిటల్‌గా అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని సూచించారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీసీపీ అన్నపూర్ణ, ఎస్‌సీఎస్‌సీ సీఈవో నావేద్ ఆలం ఖాన్, ఏడీసీపీ షమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పోలీసుల ఉద్యోగ విరమణ

రాయదుర్గం, న్యూస్‌టుడే: పోలీసు వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, తమ సేవలతో పోలీసులు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తారని సైబరాబాద్ సీపీ రమేశ్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేపీహెచ్‌బీ ట్రాఫిక్, ఎస్‌బీ ఎస్సైలు ఎం.రవీందర్‌రెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఎస్సై ఫరీద్ ఖాన్, అత్తాపూర్ ఏఎస్సై టి.కేశవులు, బాలానగర్ ట్రాఫిక్ హోంగార్డు ఏబీ శర్మలు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. కమిషనరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీ వారిని సత్కరించారు. పింఛను, ఉద్యోగ ప్రయోజనాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. డీసీపీలు అన్నపూర్ణ, సుధీంద్ర, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి ఎంపికకు కసరత్తు షురూ

కర్ణాటక ఎమ్మెల్సీ ఎంవీ మోహన్‌తో చల్లా నర్సింహారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, తీగల అనితారెడ్డి తదితరులు

మహేశ్వరం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇందుకోసం ఏఐసీసీ నియమించిన పరిశీలకుడు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ ఎంవీ మోహన్ సోమవారం గాంధీభవన్‌లో జిల్లా నేతలతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మొత్తం 42 మంది దరఖాస్తు చేసుకోగా.. సోమవారం 38 మంది హాజరయ్యారు. వారితో మోహన్ ముఖాముఖి (ఒక్కొక్కరితో విడివిడిగా) మాట్లాడారు. వివిధ అంశాలకు సంబంధించిన మొత్తం 18 ప్రశ్నలున్న పత్రాన్ని అందించి, దాన్ని పూరించాక మళ్లీ తీసుకున్నారు. హాజరైన వారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి, జగదీశ్ గౌడ్, భీంభరత్‌లతో పాటు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ తీగల అనితారెడ్డి, సీనియర్ నేత చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నష్టం కలిగించొద్దు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, విద్యార్థులకు నష్టం కలిగించే విధానాలు తీసుకురావడం తగదని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. పటాన్‌చెరు డివిజన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పాలిటెక్నిక్ విద్యార్థులతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ఎఫ్ఐ మాట్లాడారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు. లేనిచో ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అర్జున్, సంఘం నాయకులు కె.రాజయ్య, రాహుల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం!

లింగంపల్లి ఎంఎంటీఎస్ రోడ్డులో విద్యుత్తు స్తంభాలు, వైర్లకు.. తీగలు పూర్తిగా అల్లుకున్నాయి. వీధి దీపాలు సైతం వెలగక పోవడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

మార్కెట్ చెంత.. దుర్వాసనతో చింత

శేరిలింగంపల్లి నల్లగండ్ల కూరగాయల మార్కెట్ ప్రహరీ వెంబడి నిత్యం మురుగు నిలుస్తుంది. వ్యర్థాలు సైతం పేరుకుపోవడంతో దుర్వాసనతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

అత్యాపత్యా పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

తలకొండపల్లి: నిర్మల్‌లో జరిగిన అత్యాపత్యా రాష్ట్ర స్థాయి జూనియర్ ఛాంపియన్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా బాలుర జట్టు రన్నర్‌గా, బాలికల జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఆదివారం కొనసాగిన పోటీల్లో.. బాలుర జట్టు రన్నర్‌గా నిలవడంతో క్రీడాకారులను పీడీ పరమేశ్ బృందం సన్మానించింది. బాలికల, బాలుర జట్లకు కెప్టెన్లుగా కె.స్పందన, కె.చందు వ్యవహరించారు. వెల్జాల్‌కు చెందిన వీరిద్దరూ వీరిద్దరూ అక్కాతమ్ముడు కావడం విశేషం.

మురుగు.. ఆగని పరుగు

పీజేఆర్ నగర్ నుంచి గురుగోవింద్ సింగ్ నగర్‌కు వెళ్లే మార్గంలో నిత్యం మురుగు పారుతోంది. అపరిశుభ్రత, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు పారకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఆల్విన్‌కాలనీ

సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో కేఎల్‌హెచ్ అవగాహన ఒప్పందం

ఒప్పంద పత్రాలతో రామకృష్ణ, శ్రీరాం

మొయినాబాద్, న్యూస్‌టుడే: సైబర్ భద్రత విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేసే లక్ష్యంగా హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో అజీజ్ నగర్‌లోని కేఎల్‌హెచ్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీరాం సంతకాలు చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ భద్రత రంగంలో విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనకరమైన అవకాశాలను కల్పించేందుకు విద్యా బోధనతో పరిశ్రమల నైపుణ్యాన్ని అనుసంధానం చేయడం ఈ భాగస్వామ్య ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ఒప్పందం జరగడంపై కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కోనేరు లక్ష్మణ్ హవీష్ హర్షం వ్యక్తం చేశారు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. సాధారణ ప్రజల నుండి ఎవరైనా వ్యక్తులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వారు ఈ తేదీ నుండి **7 రోజులలోగా** క్రింది సంతకందారుకు డాక్యుమెంటరీ రుజువుతోపాటు అభ్యంతరములను దాఖలు చేయవలెను. నిర్ణీత సమయం ముగిసిన తరువాత మేము విక్రయ వ్యవహారంతో ముందుకుసాగుతాము మరియు ఆతరువాత ఎట్టి క్లెయిమ్‌లు ఏ విధమైన పరిస్థితులలోను పరిశీలించబడవు.

ఆస్తి షెడ్యూల్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామం పద్ద గల 259.33 చ.గజాల విస్తీర్ణం, సర్వే నెంబర్లు 20 మరియు 28/1లోని ప్లాట్ నెం.390 యావత్తు (ఇక మీదట "షెడ్యూల్ ఆస్తి" గా పిలువబడుతుంది). **సరిహద్దులు: ఉత్తరం:** ప్లె.నెం.363, **దక్షిణం:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.389, **పడమర:** 9 మీటర్ల రోడ్డు.

సం/- **టి. శ్రీనివాసు,** న్యాయవాది,
కార్యాలయం: ఫ్లాట్ నెం.3011,
బిల్డ్ ఎల్ ఐక్రోపోలిస్ అపార్ట్‌మెంట్స్,
పతుల్లాగూడ, నాగోల్
మొబైల్ నెంబరు: 9949066379

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

చందానగర్, పటాన్‌చెరు రూరల్: మరమ్మతుల కారణంగా మంగళవారం వేమన కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు- శ్రీరాంనగర్, గంగారం, కినార హోటల్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ కాలనీల్లో సరఫరా ఉండదు. లక్డారం గేట్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్తు సరఫరా ఉండదు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంసీ కమిషనర్ సృజన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే గాంధీ తదితరులతో కలిసి సోమవారం 'వన్ వార్డు.. ఎవ్రీ డే' కార్యక్రమంలో భాగంగా మసీదుబండ, శ్రీరాం నగర్ డివిజన్లకు చెందిన కాలనీల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఆలిండ్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పలు కాలనీలకు సంబంధించిన స్థానికులు, సంక్షేమ సంఘాల సభ్యులు హాజరై సమస్యలు వివరించారు. వరద సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్లు, ఉద్యానాల అభివృద్ధి, ఆక్రమణల తొలగింపు తదితర సమస్యలు వివరించారు.

ప్రజావాణికి 45 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కమిషనర్ సృజన

మాదాపూర్, మియాపూర్, న్యూస్‌టుడే: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 45 ఫిర్యాదులు అందాయి. కార్పొరేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ సృజనకు విన్నవించారు. ఆయా సమస్యల గురించి తెలుసుకున్న కమిషనర్ సృజన.. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అత్యధికంగా టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 34 ఫిర్యాదులు వచ్చాయి. అర్బన్ బయోడైవర్సిటీకి సంబంధించి నాలుగు, ఇంజినీరింగ్ విభాగానికి మూడు, రెవెన్యూ విభాగానికి రెండు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించే చర్యలు చేపట్టాలని కమిషనర్.. అధికారులకు సూచించారు.

☛ మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు అందాయి. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, అర్బన్ బయోడైవర్సిటీ విభాగాలకు సంబంధించి ఫిర్యాదులు అందినట్లు ఉప కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

పటాన్‌చెరు మండల పరిషత్తు కార్యాలయంలో..

పటాన్‌చెరు రూరల్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు ఐదు, ఇస్నాపూర్ పురపాలక సంఘానికి సంబంధించి రెండు, నీటి పారుదల విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

భూమిపూజ చేస్తున్న హన్మంత్ రెడ్డి

షాపూర్‌నగర్, జీడిమెట్ల, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ద్వారకానగర్‌లో రూ.21.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మల్టిపర్పస్ ఫంక్షన్‌హాల్ పనులను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కొలను హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ● వెంకన్న హిల్స్‌లో రూ.18.50 లక్షల నిధులతో నిర్మించనున్న కురుమ సంఘం శ్మశాన వాటిక పనులకు హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గౌరీష్, నేతలు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి: జడ్సీ

మాట్లాడుతున్న పింకేశ్‌కుమార్. చిత్రంలో డీసీపీ కోటిరెడ్డి, అధికారులు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చొరవ చూపాలని జోనల్ కమిషనర్ పింకేశ్‌కుమార్ అన్నారు. కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, జోన్ పరిధిలోని గణేశ్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో సోమవారం సుచిత్ర అకాడమీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు కనీస జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిమజ్జన మార్గాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ మళ్లింపు, చెరువుల వద్ద క్రేన్లు, నిరంతర విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనపై ఆదేశాలు జారీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

కుత్బుల్లాపూర్: 8008573403, దుండిగల్: 8008573410, షాపూర్‌నగర్: 8008573404, పేట్‌బషీరాబాద్: 8008573405, నిజాంపేట: 8008573423, జీడిమెట్ల: 8008574405

షాపూర్‌నగర్, దుండిగల్, నిజాంపేట, న్యూస్‌టుడే:

? గాజులరామారం డివిజన్ పరిధి మహదేవపురంలోని గణేశ్ ఆలయం వెనుక రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. –ప్రసాద్, మహదేవపురం

✓ పరిశీలించి రహదారికి మరమ్మతులు చేయిస్తాం. –అనురాగ్, సర్కిల్ డీఈఈ

? గాజులరామారం రోడ్డులోని షాపూర్‌నగర్ సిగ్నల్ వద్ద మురుగు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వ్యాపిస్తోంది. –నాగరాజు, షాపూర్‌నగర్

✓ మ్యాన్‌హోల్ నుంచి పూడిక తొలగించి రోడ్డుపైకి మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. –రవి, జలమండలి డీజీఎం

? బహదూర్‌పల్లిలోని ప్రధాన రోడ్ల పక్కన చెత్త పేరుకుపోయింది. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. –రాజేష్, స్థానికుడు

✓ పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగింపజేసి, మళ్లీ వేయకుండా చర్యలు తీసుకుంటాం. –అశోక్‌కుమార్, పారిశుద్ధ్యవిభాగం ఏఈ, దుండిగల్

? ప్రగతినగర్ మోర్ చౌరస్తా నుంచి రాజీవ్‌గృహకల్పకు వెళ్లే రోడ్డు ప్రారంభంలో ఆక్రమణలు పెరిగాయి. –సంతోష్, ప్రగతినగర్

✓ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగిస్తాం. –సాబేర్‌అలీ, సర్కిల్ ఉప కమిషనర్

? బాచుపల్లి పరిధి ఇందిరానగర్‌లో చేపట్టిన తాగునీటి పైపులైన్ విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. –జాహంగీర్, ఇందిరానగర్

✓ జలమండలి అధికారులతో చర్చించి పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. –వసంత, సర్కిల్ డీఈఈ

? నిజాంపేట సర్కిల్‌లో దోమల బెడద తీవ్రంగా ఉంది. –హరీష్‌కుమార్, నిజాంపేట

✓ అన్ని కాలనీలు, బస్తీల్లో ఫాగింగ్ చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. –శరణ్‌తేజ, పారిశుద్ధ్య విభాగం సర్కిల్ ఇన్‌ఛార్జి

కమ్మని నెయ్యిలో కాలకూట విషం

కాసుల కక్కుర్తికి ప్రాణాలతో చెలగాటం

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని యంత్రాంగం

జీడిమెట్ల, న్యూస్‌టుడే: వేడివేడి అన్నంలో కాస్త నెయ్యి పడితే ఆ కమ్మదనం వేరు.. కానీ ఇప్పుడు కల్తీరాయుళ్ల చేతిలో కలుషితమవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న నకిలీ నెయ్యి కేంద్రాలు, కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా కిలోల కొద్దీ తయారు చేస్తూ నగరం నలుమూలలా సరఫరా చేస్తున్నారు. ఇక్కడి కేంద్రాలపై వరుస ఫిర్యాదులు అందుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. జీడిమెట్ల, సుభాష్‌నగర్ పరిధిలో పదుల సంఖ్యలో ఈ కేంద్రాలు కొనసాగుతున్నాయి.

● సుభాష్‌నగర్ ఫేజ్-1లో కల్తీ నెయ్యి కేంద్రం కొనసాగుతోందని ఇటీవల స్థానికులు కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. నెల రోజులు గడుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నివాసితులు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం నెయ్యి వాసన ఉక్కిరిబిక్కిరి చేస్తోందని వాపోతున్నారు.

ప్రమాదకర రసాయనాలు కలిపి..

ఆవు లేదా గేదె పాలను ఉపయోగించకుండా నెయ్యి తయారు చేస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. ఈ కల్తీ నెయ్యి ఓ ప్రమాదకరమైన రసాయన ప్రక్రియతో తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. చౌకబారు పామాయిల్, డాల్డా, జంతువుల కొవ్వులకు రసాయనాలు, కృత్రిమ రంగులు అద్ది అసలైన నెయ్యిగా కన్పించేలా మెరిపిస్తున్నారు. స్వచ్ఛమైన నెయ్యి వాసన వచ్చేలా ప్రాణాంతకమైన ఎసెన్స్ (కృత్రిమ సుగంధాలు) దట్టంగా అందులో కలుపుతున్నారు. చూడటానికి అచ్చం నెయ్యి లాగే కనిపించేలా తయారు చేసి, నకిలీ బ్రాండ్ స్టిక్కర్లతో మార్కెట్లోకి యథేచ్ఛగా పంపిస్తున్నారు.

ఎక్కువగా హోటళ్లు, మిఠాయి దుకాణాలకే..

సుభాష్‌నగర్ కేంద్రంగా కొనసాగే ఈ కల్తీ నెయ్యి కేంద్రాలను నగరంలోని పలు పేరున్న హోటళ్లు, మిఠాయి దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండటంతో వీటిని కొనుగోలు చేస్తున్నారు. తయారీ కేంద్రాల్లో ఎలాంటి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్ర వాతావరణంలోనే రసాయన నెయ్యిని తయారు చేస్తున్నట్లు గతంలోనూ అధికారులు గుర్తించారు. కేంద్రాలకు ఎలాంటి బోర్డులు పెట్టకుండా తయారీ కొనసాగిస్తున్నారని, సమీపంలోని వారికి వచ్చే ఘాటైన వాసనలతో ఇక్కడ కేంద్రాలు ఉన్నట్లు గుర్తిస్తున్నారు. అలా గుర్తించి ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో వారి దందా యథేచ్ఛగా సాగుతోంది.

కొనేముందు అప్రమత్తంగా ఉండాలి

నెయ్యిని కొనుగోలు చేసే ముందు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం తక్కువ ధరకు వస్తుందనో, ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉందనో గుడ్డిగా కొనుగోలు చేయొద్దంటున్నారు. కొనేముందు భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) గుర్తింపు ఉందో లేదో సరిచూసుకోవాలని చెబుతున్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం: ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న శంభీపూర్‌రాజు. చిత్రంలో కేపీ వివేకానంద్, రాగిడి లక్ష్మారెడ్డి

దుండిగల్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాసమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. డి.పోచంపల్లిలోని జిల్లా భారాస కార్యాలయంలో సోమవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి పార్లమెంట్ భారాస ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సెప్టెంబరు 1(నేడు) నుంచి 10వ తేదీ వరకు చేపట్టే నిరసన కార్యక్రమాలపై పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో భారాస సమరశంఖారావం నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

అదనపు నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



దుండిగల్, న్యూస్‌టుడే: బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో 60 గజాలలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనాన్ని సోమవారం పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సిబ్బంది పాక్షికంగా కూల్చివేశారు. డ్రిల్లింగ్ మిషన్లతో స్లాబులకు రంధ్రాలు చేసి తొలగించారు. ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డీసీ డా.ఎస్. వెంకటమణికరన్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా అదనపు నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని. తక్కువ స్థలంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఐక్యతతో కాలనీ అభివృద్ధి సాధ్యం

శ్రీశైలంగౌడ్‌తో నూతన కమిటీ సభ్యులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: కాలనీ అభివృద్ధికి నూతన సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా సమన్వయంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సూచించారు. గాజులరామారం డివిజన్ పరిధి వోక్షిత్ హిల్‌వ్యూ కాలనీ సంక్షేమ సంఘం ఇటీవల ఎన్నికైంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సోమవారం శ్రీశైలంగౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భడ్రైనేజీ, అంతర్గత రోడ్లు, వీధిదీపాలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో నిధులు మంజూరు చేయించి వాటి నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమసంఘం ఛైర్మన్ సోమిరెడ్డి, సలహాదారుడు సురేందర్, నూతన అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

డీసీ లావణ్యకు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

దుండిగల్, షాపూర్‌నగర్, జీడిమెట్ల, న్యూస్‌టుడే: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 21 ఫిర్యాదులు అందజేశారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 14, పట్టణ ప్రణాళిక విభాగానికి 5, ఇతర సమస్యలపై 2 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ★ కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రెండు అర్జీలు అందినట్లు ఉపకమిషనర్ లావణ్య తెలిపారు. ★ గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో డీసీ వెంకటరాములు ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణిలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఒక ఫిర్యాదు అందజేశారు. ★ దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 4 దరఖాస్తులు అందినట్లు డీసీ డా.ఎస్.వెంకటమణికరన్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నిజాంపేట, న్యూస్‌టుడే: నిజాంపేట ఎన్టీఆర్‌నగర్‌లో నిర్మించనున్న బాలత్రిపుర సుందరి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, అయ్యప్ప ఆలయ ఛైర్మన్ కొలను చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని సూచించారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్

మాట్లాడుతున్న గిరివర్ధన్‌రెడ్డి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం దురదృష్టకరమని భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో 'ఫీజు బకాయి-బీజేపీ లడాయి' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐడీపీఎల్ కూడలిలో దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గరిగె శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

కలుషిత జలాలు.. నివాసితుల ఇక్కట్లు

గాజులరామారం డివిజన్ పరిధి బతుకమ్మబండ, నర్సింహబస్తీ, దేవేందర్‌నగర్, వోక్షిత్ హిల్‌వ్యూ కాలనీ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. నెల రోజులుగా బురద నీరు వస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. మూడు రోజులకు ఒకసారి 45 నిమిషాలు సరఫరా అయ్యే నీరు ఇలా వస్తుండటంతో నివాసితులు ఇబ్బందిపడుతున్నారు. ఇతర అవసరాలకు పోగా మిగిలిన నీటిని కాచి చల్లార్చి తాగాల్సి వస్తోందని వాపోతున్నారు. అసలే వర్షాకాలం.. వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పైపులైన్ పగిలి కలుషిత నీరు వస్తోందని భావిస్తున్నారు. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, షాపూర్‌నగర్

హైడ్రా ప్రజావాణికి 49 వినతులు

ఈనాడు, హైదరాబాద్: చెరువులు, ప్రభుత్వ భూములు, రోడ్ల ఆక్రమణలపై సోమవారం సికింద్రాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 49 ఫిర్యాదులందాయి. అదనపు కమిషనర్ ఆనందకుమార్ వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించారు.

★ అనుమతిలేని నిర్మాణాలు, పారిశుద్ధ్యం, రోడ్లపై గుంతలంటూ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులందాయి. అదనపు కమిషనర్లు శంకరయ్య, నగర ముఖ్య ప్రణాళికాధికారి భవాని తదితరులు ఫిర్యాదులను స్వీకరించి.. విచారణ బాధ్యతలను అధికారులకు అప్పగించారు.

ఇదేనా స్వచ్ఛ స్ఫూర్తి?

గాజులరామారం డివిజన్ పరిధి మహదేవపురంలోని అన్నపూర్ణేశ్వరి దేవాలయానికి వెళ్లే దారిలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. స్థానికులు కొందరు స్వచ్ఛ స్ఫూర్తిని విస్మరించి తమ ఇళ్లలోని చెత్త, వ్యర్థాలను ప్లాస్టిక్ కవర్లలో మూటకట్టి ఇక్కడ పడేస్తున్నారు. దుర్వాసన వస్తుండటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించడానికి వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. వెంటనే వ్యర్థాలను తొలగించాలని, మళ్లీ వేయకుండా నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, షాపూర్‌నగర్

మురుగు రోడ్డుపైకి.. దోమలు ఇళ్లలోకి

అధ్వాన మ్యాన్‌హోళ్లతో ప్రజల అవస్థలు

గండిమైసమ్మ చౌరస్తాలోని ఆలయం వద్ద ఇలా..

దుండిగల్, న్యూస్‌టుడే: గండిమైసమ్మచౌరస్తా సమీపంలోని జీ-9 వీధిలో నిత్యం మురుగు ప్రవహించడం పరిపాటిగా మారింది. స్థానికంగా ఉన్న రెండు మ్యాన్‌హోళ్ల నుంచి డ్రైనేజీ పొంగి ప్రధాన రోడ్డును ముంచెత్తుతోంది. రామాలయం వద్ద ఈ దుస్థితి నెలకొనడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మల్లంపేట ట్యాంకర్ రోడ్డులోనూ ఇంచుమించు ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిపాటి వర్షం పడితే చాలు ఈ మార్గంలో మురుగు రోజుల తరబడి నిలబడుతోంది. అదే సమయంలో దుర్వాసన, దోమల వ్యాప్తితో నివాసితులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇదే ప్రాంతంలో ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులు రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. ఇలా దుండిగల్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల సమస్య ప్రజలను వేధిస్తోంది.

ఇంకెన్నాళ్లు.. సీఎంసీలో దుండిగల్ పురపాలిక విలీనమైన తర్వాత డ్రైనేజీ వ్యవస్థ కొంత గాడి తప్పింది. ప్రస్తుత సర్కిల్‌లో కొత్తగా పైపులైన్లను దాదాపుగా నిర్మించడం లేదు. ఇదే విషయాన్ని సీఎంసీ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. సర్కిళ్ల పరిధిలో డ్రైనేజీ నిర్వహణ బాధ్యత జలమండలిదేనని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే తాము పైపులైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేమని, ఏదైన సమస్య ఉంటే తాత్కాలికంగా పరిష్కరించేందుకు మరమ్మతులు మాత్రమే చేయిస్తామంటున్నారు. దుండిగల్ సర్కిల్‌గా ఏర్పడి 8 నెలలు గడిచినా డ్రైనేజీ నిర్వహణను జలమండలికి అప్పగించలేదు. ఇంకా ఈ ప్రక్రియకు ఎన్నిరోజులు సమయం పడుతుందో తెలియదు. అప్పటి వరకు ఈ అవస్థలు కొనసాగనున్నాయి.

మరమ్మతులు చేయిస్తున్నాం:

–డా.ఎస్.వెంకమణికరన్, ఉపకమిషనర్, దుండిగల్ సర్కిల్.

డ్రైనేజీ సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే కార్మికులు లేదా జెట్టింగ్ మిషన్ల ద్వారా మరమ్మతులు చేయించి పరిష్కరిస్తున్నాం. కొత్తగా ఏర్పడిన సర్కిళ్లలో డ్రైనేజీ నిర్వహణ బాధ్యతను జలమండలికి అప్పగించాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే సర్కిల్ పరిధిలో శాశ్వతంగా ఇబ్బందులు తొలగిపోతాయి.

రహదారి గుంతలమయం.. దీపాలు లేక అంధకారం

కంకరతేలి అధ్వానంగా మారిన రహదారి

దుండిగల్, న్యూస్‌టుడే: ఇరుకురోడ్డు.. పైగా గుంతలు పడి అధ్వానంగా మారింది.. అదే సమయంలో వీధిదీపాలు పూర్తిస్థాయిలో లేక రాత్రివేళల్లో అంధకారంతో దుండిగల్‌లోని రెండు పడక గదుల గృహసముదాయం వాసులు ఏడాదిగా ఇబ్బంది పడుతున్నారు. గృహసముదాయం నుంచి గండిమైసమ్మ-మేడ్చల్ ప్రధాన రహదారికి వెళ్లే మార్గం గుంతలుపడి ధ్వంసమైంది. కిలోమీటరుకు పైగా ఉండే ఈ రోడ్డు 500 మీటర్ల వరకు దెబ్బతింది. ప్రస్తుత వర్షాకాలంలో ఎక్కడ గుంత ఉందో తెలియక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికుడు తీవ్రంగా గాయపడ్డాడు. దీనికితోడు ఇరుకు రోడ్డు కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కేవలం 15 నుంచి 20 అడుగుల మేర మాత్రమే ఉన్న ఈ రోడ్డును విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

10వేల మంది వరకు.. అవుటర్ రింగ్‌రోడ్డుకు అనుకుని నిర్మానుష్య ప్రాంతంలో ఈ రెండు పడక గదుల ఇళ్లను నిర్మించారు. మొత్తం 3,996 ఇళ్లకు 10 వేలమంది వరకు నివసిస్తున్నారు. గృహముదాయానికి వచ్చే ప్రధాన మార్గం దెబ్బతినడంతో పాటు వీధి దీపాలు సరిగ్గా లేకపోవడంతో రాత్రి వేళల్లో అంధకారం నెలకొంటుంది. చీకటి పడితే ఈ మార్గంలో మహిళలు, చిన్నపిల్లలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా శివారు, నిర్మానుష్యంగా ఉండే ఈ ప్రాంతంలో భద్రతను దృష్టిలో పెట్టుకొని వీధి దీపాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా పోలీసుల గస్తీని పెంచడంతో పాటు రాత్రివేళల్లో ప్యాట్రోలింగ్‌ను నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు నిర్మించి లైట్లు ఏర్పాటు చేస్తాం

–డా.ఎస్.వెంకటమణికరన్, ఉపకమిషనర్, దుండిగల్ సర్కిల్

దుండిగల్ సర్కిల్ పరిధిలో ఎఫ్‌డీఆర్ విధానంలో 7 రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా గండిమైసమ్మ-మేడ్చల్ రహదారిలో దుండిగల్ నుంచి స్థానిక అవుటర్‌సర్వీస్ రోడ్డు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తాం. అదే సమయంలో కొంతమేర రోడ్డును విస్తరించి వీధిదీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తాం.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న భాజపా నేతలు

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని భాజపా నేతలు కోరారు. చిత్తారమ్మ ఆలయం వద్ద యూటర్న్, వేగనియంత్రిక ఏర్పాటు చేయాలని, శ్రీవెన్ ఎన్‌క్లేవ్ కాలనీ వద్ద వాహనదారులు అపసవ్య దిశలో ప్రయాణం చేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పార్టీ డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో సోమవారం జీడిమెట్ల ట్రాఫిక్ ఠాణాలో వినతిపత్రం అందజేశారు. అలాగే గాజులరామారం నుంచి ఉషోదయ కాలనీ పార్కుకు వెళ్లే దారిలో రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని వెంటనే మరమ్మతులు చేయించాలని సర్కిల్ కార్యాలయంలో అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం గాజులరామారంలోని సర్వే నంబరు-12లో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోందని ఆ స్థలాన్ని కాపాడాలని తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పార్టీ నేతలు రేవతిరెడ్డి, శ్రీనివాస్, శారద, శ్రీనివాస్‌పటేల్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

NOTICE is hereby given to the public at large that my client is negotiating and intending to purchase the Schedule Property from Smt. Vadlamudi Sesharatnam, W/o Sri Vadlamudi Sreenivasa Rao, Aged about 82 years, Occupation: Housewife, Resident of Plot No: 13, Gunrock Enclave, Near Name Estate Office, Secunderabad, Telangana 500009. Presently Residing at # 708, FRANKLIN DR ALLEN, TEXAS - 75013, U.S.A.

Any person having any right, title, claim or interest in or in respect of the Schedule mentioned Property or any part thereof by way of inheritance, gift, lease, tenancy, mortgage, sale, exchange, lien, charge, maintenance, easement, trust or otherwise of whatsoever nature under any agreement or by any document is hereby required to make the same known in writing along with documentary evidence to the undersigned within Seven (7) days, failing which it shall be deemed that there are no claims or objections from anyone to the proposed sale of Schedule Property in favour of my client and that my client shall thereafter be free to complete the sale on the expiry of the notice period without any reference to such claims and objections from any person whatsoever.

SCHEDULE OF PROPERTY

All that the Industrial Shed, (PTI No: GDN0670150), with a Plinth area of 2500.0 Sft., (ACC) (Shed) and 1400.0 Sft., (RCC), on Plot No : 123, admeasuring 944.0 Sq.Yards or equivalent to 789.18 Sq.Meters, in Survey No: 150, Situated at IDA Gandhi Nagar, Cooperative Industrial Estates, Quthbullapur Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana State. And bounded as follows:- NORTH : 50' Wide Road., SOUTH : Plot No: 122., EAST : Plot No: 124., WEST : 50' Wide Road

S.ABHAY KUMAR SAGAR, Advocate
Flat No. 302-B, H.No. 8-2-310/A/31, Hilltop Residency, Nandinagar, Road No. 14, Banjara Hills, Hyderabad-500 034. Mobile: 9849368215
Email: sagar.abhay@yahoo.co.in

Date: 31.08.2026
Hyderabad.

కొత్తింట్లో గృహప్రవేశం.. అంతలోనే సజీవదహనం

లారీని ఢీకొన్న ఘటనలో యువకుడి మృతి

విశాఖపట్నం(ఆనందపురం), న్యూస్‌టుడే: సొంతింటి కలను నెరవేర్చుకున్న ఓ సాఫ్ట్‌వేర్ యువకుడు.. గృహప్రవేశం అయిన తర్వాత ఆ ఆనందాన్ని స్నేహితులతో పంచుకోవడానికి వెళ్తూ కారు ప్రమాదంలో సజీవ దహనమైన సంఘటన విశాఖనగర పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆనందపురం సీఐ యర్రంనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని రాయగడ జిల్లా గుణుపూర్‌కు చెందిన పోలాకి మోహనరావు పాత్రో, ప్రశాంతి పాత్రోల కుమారుడు అమర్నాథ్ పాత్రో(28) హైదరాబాద్‌లో ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. సుమారు మూడు నెలల క్రితం ఆనందపురం-విశాఖపట్నం రోడ్డులోని పరదేశిపాలెంలో ఫ్లాట్ కొనుగోలు చేశాడు. ఆగస్టు 27న కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేసి కొత్త ఇంటికి మకాం మార్చారు.

స్నేహితులను కలిసి వస్తానని చెప్పి..

కొత్త ఇల్లు కొనుక్కోవాలన్న తన కోరిక నెరవేరడంతో ఆదివారం రాత్రి స్నేహితులను కలిసి వస్తానని కారులో బయలుదేరిన అమర్నాథ్ పాత్రో ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిలోని సర్వీస్ రోడ్డులో ప్రయాణిస్తూ గండిగుండం పరిధిలోని సత్తరువు కూడలిలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో ఇంజిన్ భాగంలో మంటలు చెలరేగి క్షణాల్లో వాహనమంతా వ్యాపించి అమర్నాథ్ కారులోనే సజీవ దహనమయ్యాడు.

ఆక్రమణల తొలగింపు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: కాలిబాటలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను జీడిమెట్ల సర్కిల్ అధికారులు కూల్చివేశారు. కుత్బుల్లాపూర్ ప్రధాన మార్గం నుంచి గోదావరి హోమ్స్‌కి వెళ్లే మార్గం, చెరుకుపల్లి కాలనీ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాలిబాటలను ఆక్రమించడంతో పాదచారులు రోడ్డుపై నడుస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని సర్కిల్ ఉపకమిషనర్ శంకర్‌సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపట్టినా, రోడ్లను ఆక్రమించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

కరపత్రాలతో బండారు దత్తాత్రేయ తదితరులు

గోల్నాక: సనాతన హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. బుధవారం గోల్నాక అశోక ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న 'ధర్మ రక్షణ సభ'కు హాజరు కావాలని సోమవారం ఆయనతో పాటు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావును కోరారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ రమేష్, కోకన్వీనర్లు గోవర్ధన్‌రెడ్డి, ఎస్.నర్సింగ్‌రావు, వెంకటస్వామిగౌడ్, నారాయణ్‌దత్తు పాల్గొన్నారు.

(c) eenadu

సికింద్రాబాద్

•సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

ప్రత్యేక అలంకరణలో మల్లికార్జున స్వామి

సనత్‌నగర్, న్యూస్‌టుడే: సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ఆవరణలోని మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రిపుంజయ్‌శర్మ పర్యవేక్షణలో స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ నాయుడు, ఆలయ అధికారి కాటం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పర్యవేక్షించారు.

ఎల్లమ్మకు లక్ష పుష్పార్చన నేడు

ప్రత్యేక అలంకరణలో ఎల్లమ్మ

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మను సోమవారం దాతలు సమర్పించిన వాక్కాయలు, వివిధ రకాల పూలు, ఫలాలతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. మంగళవారం ఎల్లమ్మకు లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ముఖ్య అర్చకుడు అనీల్‌కుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ. ఒంటిగంట మధ్య

సికింద్రాబాద్: 8008573368, కంటోన్మెంట్: 8008573361, సనత్‌నగర్: 8008573356, లాలాపేట, సంజీవరెడ్డినగర్: 8008573358, అడ్డగుట్ట, మారేడుపల్లి: 8008573365, కార్ఖానా: 8008902816, బన్సీలాల్‌పేట: 8008552571, రెజిమెంటల్‌బజార్: 8008573363, ఓయూ: 8008902818

సనత్‌నగర్, కంటోన్మెంట్, న్యూస్‌టుడే:

? సనత్‌నగర్ పారిశ్రామికవాడలోని ఉద్యానంలో గత కొన్ని నెలలుగా విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.
–ఆకూరి శ్రీనివాసరావు, సనత్‌నగర్ పరిరక్షణ కమిటీ సభ్యుడు

✓ ఉద్యానంలో విద్యుత్తు దీపాల మరమ్మతులకు చర్యలు చేపడతాం.
–జమీల్, ఏఈ, జీహెచ్‌ఎంసీ

? న్యూబోయిన్‌పల్లిలోని రామన్నకుంట చెరువు పరిసర ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. –కృష్ణవేణి, శ్రీనివాసకాలనీ

✓ దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.
–అశుతోష్‌చౌహాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

వానొస్తే వణుకే !

- ఓపెన్ నాలాలతో వరద ముప్పు
- స్లాబుల నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

కార్ఖానా, న్యూస్‌టుడే

కంటోన్మెంట్ ప్రాంతంలో ఓపెన్ నాలాలు ప్రమాదకరంగా మారాయి. వర్షాలు కురిసిన సందర్భంలో నాలాలు వరద ఉద్ధృతితో పొంగి సమీపంలోని కాలనీలు, బస్తీలను ముంచెత్తుతున్నాయి. నాలాలపై స్లాబుల నిర్మాణాన్ని చేపట్టాలన్న ప్రతిపాదనలు ఏళ్ల తరబడి కార్యరూపం దాల్చడం లేదు. ఈ విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆరో వార్డులోని మర్రి రాంరెడ్డి కాలనీ, శాస్త్రినగర్ ప్రాంతాల్లో ఓపెన్ నాలాలు వర్షా కాలంలో స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. నాలాలకు స్లాబులు లేకపోవడంతో వర్షాలు కురిసిన సందర్భంలో వరద నీరు సమీప బస్తీలను ముంచెత్తుతోంది. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరదల సమయంలో నాలాల పరీవాహక ప్రాంతాల్లో పరిశీలిస్తున్న అధికారులు అనంతరం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు.

శాస్త్రినగర్‌లో ప్రమాదకరంగా ఇలా..

మర్రి రాంరెడ్డి కాలనీలో ఓపెన్ నాలా

దెబ్బతిన్న స్లాబు : తిరుమలగిరి హోలీ ఫ్యామిలీ పాఠశాల సమీపంలో నాలా స్లాబ్ దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా దీనికి మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వర్షాలు కురిసిన సందర్భంలో ఈ ప్రాంతం ముంపుబారిన పడుతోంది. మర్రిరాంరెడ్డి కాలనీలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వర్షం కురిస్తే కాలనీలో నాలా ఉప్పొంగి ఇళ్లను ముంచెత్తుతోంది. దీంతో ఇళ్లతో పాటు పరిసరాలు బురదమయంగా మారుతున్నాయి. ఏటా వర్షాకాలానికి ముందు నాలాల నిర్వహణపై ప్రతిపాదనలు రూపొందిస్తున్న అధికారులు అనంతరం ఈ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నాలాలపై స్లాబుల నిర్మాణాన్ని చేపట్టాల్సిన అవసరముంది.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే

పోటీల ప్రారంభం సందర్భంగా విద్యార్థులతో శ్రీగణేశ్

కార్ఖానా, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సూచించారు. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్-19 క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగానూ బలంగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా క్రీడలకు సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి జక్కయ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం

సమావేశంలో మాట్లాడుతున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, న్యూస్‌టుడే : ప్రభుత్వం వివిధ హామీలు ప్రకటించి అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈనెల 2వ తేదీ నుంచి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ తెలిపారు. సోమవారం సీతాఫల్‌మండిలోని తన కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, భారాస నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తిచేసుకున్నా హామీలేవీ నెరవేరలేదని విమర్శించారు. ఒక్కో రోజు ఒక్కో అంశంపై ఆందోళనలు చేపడతామని తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్నలక్ష్మి, సునీత, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన డిప్యూటీ కలెక్టర్‌కు సన్మానం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైల్ భూసేకరణ విభాగంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(ఎస్‌జీడీసీ)గా పని చేసిన కె.స్వర్ణలత ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం అధికారులు, సిబ్బంది ఆమెను సన్మానించారు. రసూల్‌పుర మెట్రో రైల్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లకు 480 మంది లబ్ధిదారుల ఎంపిక

రసూల్‌పురా, న్యూస్‌టుడే: సనత్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం రసూల్‌పురాలోని హెవెన్ ప్యాలెస్‌లో లాటరీ నిర్వహించారు. సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, తహసీల్దారు పాండునాయక్, గృహ నిర్మాణశాఖ అధికారులు రవీందర్‌రెడ్డి, అశోక్ చక్రవర్తి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మొత్తం 1326 మంది దరఖాస్తు చేయగా వివిధ కేటగిరీల కింద 480 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు.

గణేశ్ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటు

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ నియోజకవర్గ కోకన్వీనర్‌గా అడ్డగుట్టకు చెందిన గెల్లు ఉదయ్‌యాదవ్ నియమితులయ్యారు. సోమవారం కార్యాలయంలో ఉత్సవ సమితి జనరల్ సెక్రటరీలు శశిధర్, అలే భాస్కర్ నుంచి ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉదయ్‌యాదవ్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఆశ్రమానికి ఇద్దరు మహిళల తరలింపు

సికింద్రాబాద్, న్యూస్‌టుడే : చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న ఇద్దరు మహిళలను సోమవారం పోలీసులు ఆశ్రమానికి తరలించారు. ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా జింగుర్తి మండలానికి చెందిన వడ్డె గోవిందమ్మ(55), బాలమణి(70) రహదారులపై సంచరిస్తుండడంతో వారితో మాట్లాడిన పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారి కోరిక మేరకు ఆశ్రమానికి తరలించారు.

సొంత నిధులతో డ్రైనేజీ పైపులైను పనులు

కార్ఖానా: కంటోన్మెంట్ ఏడోవార్డులోని లాల్ బజార్ మార్కెట్‌లో రూ.50 వేల సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పైపులైను పనులను సామాజిక కార్యకర్త కేబీ శంకర్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సర్కిల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిరీష మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

నిరసనలో పాల్గొన్న ఆచార్య కాశీం తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: తుక్కుగూడలో నర్సుగా పనిచేస్తున్న ఊకె శిరీష మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమండ్ చేస్తూ ఆదివాసి విద్యార్థి ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ.. శిరీష మృతి కుటుంబ విషాదం మాత్రమే కాదని, ఉద్యోగం కోసం బయటకు వస్తున్న ఆదివాసీ మహిళల భద్రతపై ఆందోళన కలిగించే ఘటనగా చూడాలన్నారు. మహిళలు పనిచేసే చోట సురక్షిత వాతావరణం కల్పించేలా యాజమాన్యాలు బాధ్యత వహించే విధంగా ప్రభుత్వం కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కాశీం మాట్లాడుతూ శిరీష మృతి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. నేరం రుజువైతే నిందితులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అజయ్, ఆచార్య కొండా నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు వెలుగులోకి తేవాలి : శిరీష మృతిపై పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఓయూ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తుక్కుగూడలోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష మృతికి కారణాలను వెలికితీసేందుకు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఉద్యమకారుల కృతజ్ఞత సభ 16న

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డాక్టర్ పిడమర్తి రవి తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డు, బస్సు పాస్ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. ఈ మేరకు ఈనెల 16వ తేదీన కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు భారీ సంఖ్యలో ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రహీం, కన్వీనర్ చందనాయక్, బీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ప్రతినిధులు గడ్డ యాదయ్య, కందుల శ్రీను పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం : తలసాని

షెడ్డును ప్రారంభిస్తున్న సుబ్బారావు, చిత్రంలో శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్, న్యూస్‌టుడే : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. పద్మారావునగర్ డివిజన్ హమాలీబస్తీలోని కమ్యూనిటీహాలుపై సీల్‌వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన షెడ్డును సోమవారం సీల్‌వెల్ సంస్థ అధినేత బండారు సుబ్బారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావునగర్ భారాస ఇన్‌ఛార్జి పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీవాసులు శ్రీనివాసయాదవ్, సుబ్బారావులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తలసాని మాట్లాడారు.

ఎమ్మెల్యేకు సన్మానం : సనత్‌నగర్ : సికింద్రాబాద్ న్యూక్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన నోముల ప్రకాష్‌రావు సోమవారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రకాష్‌రావు తదితరులు సన్మానించారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఈగల్ ఫోర్స్ అధికారులు తెలిపారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ఈగల్ ఫోర్స్ సభ్యులు సోమవారం సికింద్రాబాద్ వైఎంసీఏలోని న్యూగవర్నమెంట్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని వారు సూచించారు. ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతే ఎంఆర్‌పీఎస్ లక్ష్యం

పద్మారావునగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా పోరాటం చేస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి గోవిందు నరేష్ మాదిగ తెలిపారు. బన్సీలాల్‌పేట డివిజన్‌లో ఎంఆర్‌పీఎస్ నాయకుల సమావేశం సోమవారం మాచర్ల ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందునరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా సాధించుకున్న రిజర్వేషన్లు ఉపయోగించుకుని అన్ని రంగాల్లో మాదిగలు అభివృద్ధి చెందాలని సూచించారు.

శ్రీనివాసనగర్ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎంపిక

సికింద్రాబాద్, న్యూస్‌టుడే : చిలకలగూడ డివిజన్‌లోని శ్రీనివాసనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా చేపూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పూజారి చంద్రయ్య, లక్ష్మీవైద్యనాథ్, ప్రధాన కార్యదర్శిగా దుర్గారావు, కోశాధికారిగా కృష్ణమోహన్, సంయుక్త కార్యదర్శులుగా రాధాకృష్ణ, టి.కృష్ణమోహన్, మహ్మద్ రియాజుద్దీన్, నాగేశ్వరన్, 13 మంది సభ్యులు ఎంపికయ్యారు.

589 మందికి క్యాన్సర్ వైద్య పరీక్షలు

సనత్‌నగర్ , న్యూస్‌టుడే: బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్, జెక్‌కాలనీ డెవలప్‌మెంట్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్యాన్సర్ ఉచిత నిర్ధారణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ శిబిరంలో మొత్తం 589 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఫోరం ప్రతినిధులు డా.రాఘవయ్య, వి.శ్రీహరి, పూర్మాని మల్లారెడ్డి, అమర్ కంజర్ల, డి.బుచ్చిబాబు, కలిమిచెర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో గంగపుత్ర మహిళల అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ముఠా గోపాల్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: గంగపుత్ర మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. తార్నాకలోని సత్యోదయ రిట్రీట్‌లో గంగపుత్ర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గంగపుత్ర వర్కింగ్ ఉమెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గంగపుత్ర వర్కింగ్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా డాక్టర్ దేశబోయిన రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా పంపరి మంగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గణపతి ఆలయంలో విశేష పూజలు

ప్రత్యేక అలంకరణలో గణనాథుడు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సంకష్టహర చతుర్థి సందర్భంగా సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణపతి ఆలయంలో సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో హోమాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈవో రామకృష్ణ పర్యవేక్షించారు.

సారూ.. ఇదీ రహదారుల తీరు !

ప్రధాన రహదారులపై గుంతలు ప్రమాదకరంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల్లో అదుపుతప్పి పడడంతో గాయపడుతున్నారు. రోడ్లపై గుంతల పూడ్చివేతలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోని స్టేషన్ రోడ్డు, క్లాక్‌టవర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. చాలా కాలంగా ఈ పరిస్థితి కొనసాగుతున్నా వాటి మరమ్మతులను అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల మరమ్మతులు చేపట్టాల్సిన అవసరముంది. –న్యూస్‌టుడే, రెజిమెంటల్‌బాజర్

హత్యాచారం నిందితుడిని కఠినంగా శిక్షించాలి

కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న నర్సింగ్ ఆఫీసర్లు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న గిరిజన యువతిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (టీఎన్‌వోడబ్ల్యూఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం రాత్రి హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్స్ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. నర్సుపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నర్సింగ్ సిబ్బందికి భద్రత కల్పించాలని, ప్రతి ఆసుపత్రి డ్యూటీ స్టేషన్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక భద్రత చట్టం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నర్స్ పనిచేసిన ప్రైవేటు ఆసుపత్రిని ప్రభుత్వం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు 4న

ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న చక్రధర్‌యాదవ్, ప్రతినిధులు

సనత్‌నగర్ , న్యూస్‌టుడే: రాష్ట్ర యాదవ మహాసభ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు ఈనెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు యాదవ మహాసభ అధ్యక్షుడు యల్లావుల చక్రధర్‌యాదవ్ తెలిపారు. జయంతి ఉత్సవాల కరపత్రాన్ని సోమవారం జెక్‌కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించే ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, యాదవ సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, వైద్య నిపుణులు, న్యాయవాదులు హాజరవుతారని తెలిపారు.

రైల్వే ఉద్యోగులకు అవార్డులు

సికింద్రాబాద్: రైళ్లలో భద్రత నిర్వహణలో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులకు సోమవారం రైల్‌నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ఉస్మానియా యూనివర్సిటీ: తార్నాక డివిజన్‌లోని పలు కాలనీల్లో సోమవారం మాజీ కార్పొరేటర్ అలకుంట సరస్వతిహరి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

లింగ నిర్ధారణను అరికట్టేందుకు కట్టుదిట్టంగా చట్టం అమలు

రెజిమెంటల్‌బజార్: లింగ నిర్ధారణను అరికట్టేందుకు చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. సికింద్రాబాద్‌లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో చట్టం అమలు తీరుపై ఈ సందర్భంగా సమీక్షించారు. సమావేశంలో జన్యుశాస్త్ర నిపుణురాలు డాక్టర్ సునీత, శిశు వైద్య నిపుణుడు డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానానికి నిర్లక్ష్య గ్రహణం

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే

బీకేగూడలోని ఉద్యానాన్ని ఆహ్లాదంగా తీర్చిదిద్దడంపై సంబంధిత అధికారులు దృష్టి నిలపక పోవడం సందర్శకులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఎకరం విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ పార్కులో నడకదారి, బెంచీలను ఏర్పాటు చేశారు. ఉద్యానంలో పచ్చదనం కొరవడింది. పార్కులో ఆహ్లాదాన్ని పంచేలా వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సందర్శకులు చాలా కాలంగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేదు.

నిరుపయోగంగా బుక్‌బాక్స్ లైబ్రరీ : పార్కుకు వచ్చే సందర్శకులు సేదదీరడంతో పాటు ఉపయుక్తమైన పుస్తకాలు చదువుకునేలా బుక్ బాక్స్ లైబ్రరీ ఏర్పాటుకు గతంలో అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఎండ, వానను తట్టుకునేలా ఒక బాక్స్‌ను తయారు చేయించారు. దీనిని పార్కులో ఏర్పాటు చేసి ఏడాది గడిచినా ఇప్పటికీ పుస్తకాలు అందుబాటులోకి రాలేదు. దీనిని వినియోగంలోకి తేవాలని సందర్శకులు విజ్ఞప్తి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

పార్కులో నిరుపయోగంగా బుక్‌బాక్స్ లైబ్రరీ

జిమ్ పరికరాలే ఆట వస్తువులుగా..: పార్కుకు వచ్చే చిన్నారులు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయలేదు. దీంతో వారు ఉద్యానంలోని ఓపెన్ జిమ్ పరికరాలనే ఆట వస్తువులుగా వినియోగించుకుంటున్నారు. ఫలితంగా జిమ్‌కు వస్తున్న వారు నిరీక్షించాల్సి వస్తోంది. ఉద్యానంలో క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామని గతంలో అధికారులు ప్రకటించినా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. పార్కులో వీధి దీపాల నిర్వహణ కూడా సరిగా లేదు. దీంతో రాత్రి పూట కొంత భాగంలో అంధకారం నెలకొంటోంది. మరో వైపు ఉద్యానంలో వ్యర్థాలు పేరుకుపోతున్నా సకాలంలో వాటిని తరలించడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ఉద్యానం అభివృద్ధిపై దృష్టి నిలపాల్సిన అవసరముంది.

పార్కులో పచ్చదనం లేక ఇలా..

మ్యాన్‌హోళ్లలో పూడికతీత

చిలకలగూడ ప్రధాన రహదారిపై డ్రైనేజీ మ్యాన్‌హోళ్లలో పూడికతీత పనులను సోమవారం హైడ్రా సిబ్బంది యుద్ధప్రాతిపదికన చేపట్టారు. వర్షం కురిస్తే ఈ రహదారిపై నీరు నిలుస్తుండడంతో మ్యాన్‌హోళ్లలో పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను వారు తొలగించారు. –ఈనాడు, హైదరాబాద్

బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

మాట్లాడుతున్న తహసీల్దారు అసదుల్లాఖాన్

మారేడుపల్లి, న్యూస్‌టుడే: బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తామని మారేడుపల్లి తహసీల్దారు అసదుల్లాఖాన్ తెలిపారు. ఈస్ మారేడుపల్లి వాల్మీకినగర్ కమ్యూనిటీ హాలులో సోమవారం నిర్వహించిన పౌరహక్కుల సదస్సులో ఆయన మాట్లాడారు. దళితులను చులకనగా చూడకూడదని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.

INDIAN OIL DAY GREETINGS
Indane
SITA LOGISTICS
Authorised Indian Oil Retail Outlet
autogas EXPERIENCE THE ECO-DRIVE
XP95 95 OCTANE PREMIUM PETROL
Sy.No.82/1, Agricultural Market yard, Bowenpally, Secbad-15

(c) eenadu

భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి

గౌతంనగర్, న్యూస్‌టుడే: సంకటహర చతుర్థి సందర్భంగా సోమవారం మల్కాజిగిరి పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాణీనగర్ విజయ వినాయక ఆలయం, గోపాల్‌నగర్ వరసిద్ధి వినాయక ఆలయం, మల్కాజిగిరి సాయిబాబా ఆలయం, మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో గణపతి హోమం, స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

విజయ వినాయకుడు

మల్కాజిగిరి

మహా కాళేశ్వరునికి ప్రత్యేక పూజలు

గౌతంనగర్, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ డివిజన్ సప్తగిరి కాలనీలోని మహా కాళేశ్వరునికి సోమవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎస్సార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

మల్కాజిగిరి	93475 56399
అల్వాల్	93911 06395
నేరేడ్‌మెట్	84990 06641
మౌలాలి	8333852200

మౌలాలి, గౌతంనగర్, మల్కాజిగిరి, అల్వాల్, న్యూస్‌టుడే:

? సాయిరాం నగర్‌లో వీధిదీపాలు సరిగ్గా వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నాం. - బి.ఈరన్న, స్థానికుడు

? ఆర్టీసీ కాలనీలో మురుగు సమస్య కారణంగా అవస్థలు పడుతున్నాం.
- పి.కాశీం, స్థానికుడు

✓ ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.
- బాలకృష్ణ ప్రసాద్, డీసీ, మౌలాలి

? భరత్‌నగర్‌లో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. రాకపోకలు సాగించేవారిపై దాడులు చేస్తున్నాయి.
- వెంకటేష్ యాదవ్, స్థానికుడు

✓ వీధికుక్కలను పట్టుకుని శస్త్ర చికిత్స నిమిత్తం తరలిస్తాం.
- డా.సంజయ్, వెటర్నరీ వైద్యులు

? సంతోషిమానగర్‌లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.
-రామకృష్ణ, స్థానికుడు

✓ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. - లక్ష్మణ్, ఎస్ఈ, ఎంఎంసీ

? రామాంజనేయనగర్ అంతర్గత మార్గాల్లో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి. -రాజేష్, కాలనీ సంఘం సభ్యుడు

✓ ఉన్నతాధికారులకు నివేదించాం. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం. -దివ్యజ్యోతి, ఏఈ, ఎంఎంసీ

? సంజీవ్‌నగర్‌లో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. రోజుల తరబడి వ్యర్థాలను తరలించకపోవడంతో దుర్వాసన వస్తోంది.
-నరేష్ ముదిరాజ్, స్థానికుడు

✓ చెత్త నిల్వలను డంపింగ్‌యార్డుకు తరలిస్తాం. -శ్రీనివాస్, పారిశుద్ధ్య నిర్వహణ సూపర్‌వైజర్

? గొల్లగూడ కమాన్ వద్ద మురుగు నిల్వ ఉంది. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం.
- ప్రభాకర్, స్థానికుడు

✓ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. - బోగీశ్వర్లు, డీసీ

ఈ-కేవైసీ పూర్తయింది 78 శాతమే!

మృతుల లెక్క తేల్చే పనిలో అధికారులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి నియోజకవర్గంలో 78 శాతం మాత్రమే రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకున్నట్లు పౌర సరఫరాల అధికారులు తెలిపారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకోని వారు అందుబాటులో ఉన్నారా? లేరా? వారి స్థానంలో ఎవరైనా రేషన్ తీసుకుంటున్నారా తదితర విషయాలను శోధిస్తున్నారు.

వేలిముద్ర వేస్తేనే..

బయోమెట్రిక్ (వేలిముద్ర) వేస్తేనే రేషన్ సరకులు అందించాలని గతంలో పంపిణీదారులకు అధికారుల నుంచి ఆదేశాలు అందాయి. పేదలకు తక్కువ ధరకే సరకులు అందించాలన్న లక్ష్యంతో పాటు అక్రమాలను అరికట్టేందుకు ఈ పద్ధతిని అమలు చేస్తున్నాయి. ఈ-కేవైసీ పెండింగులో ఉన్న లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు తీసుకెళ్లి అన్ని రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. అయినా నియోజకవర్గంలో ఇంకా 22 శాతం మంది తమ కేవైసీ పూర్తి చేసుకోలేదు. వీరిలో 5 ఏళ్ల లోపు చిన్నారులు ఎంత మంది ఉన్నారు. మరణించిన వారు ఎంత మంది ఉన్నారన్న విషయాన్ని తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆగస్టు 31 నాటికే సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.

సర్కిల్ పేరు	రేషన్ షాపులు	అంత్యోదయ కార్డులు	ఆహార భద్రత కార్డులు
అల్వాల్	30	23,490	22,735
మల్కాజిగిరి	75	52,504	51,735

చిన్నారుల ఆధార్ అప్‌డేట్ చేయాలి – సంధ్య, ఏఎస్‌వో–పౌర సరఫరాల శాఖ

నియోజకవర్గంలో సుమారు 78 శాతం ఈ-కేవైసీ పూర్తయింది. మిగిలిన వారిలో మరణించిన వారి లెక్క తేలాల్సి ఉంది. జిల్లా స్థాయిలో పూర్తి సమాచారం అందాల్సి ఉంది. అయిదేళ్ల లోపు వారు ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. చౌకధరల దుకాణాల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే అక్కడికక్కడే పరిష్కరించేందుకు సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉన్నారు.

వైభవంగా రాఘవేంద్రస్వామి రథోత్సవం

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి రాఘవేంద్రస్వామి మఠం ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయం వద్ద నుంచి మల్కాజిగిరి కూడలి వరకు రథోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. స్వామివారికి ఫల పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. అక్షయ ఆచార, శ్రీనాథ్, జగన్నాధరావు, జ్ఞాన పరిమళ సేవ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిష్కరించండి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ఆదేశించారు. మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో డీఆర్వో మాలతి, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి 86 దరఖాస్తులను సోమవారం స్వీకరించారు. జవహర్‌నగర్‌లోని మోహన్‌రావు కాలనీ-2లో ఓ నాయకుడు.. పార్టీల అండతో రోడ్డును కబ్జా చేసి రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆ కాలనీ మహిళలు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని వివరించారు.

రోడ్డు కబ్జాను తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మహిళలు

ఎంఎంసీలో..

హబ్సిగూడ, న్యూస్‌టుడే: తార్నాకలోని మల్కాజిగిరి నగర పాలక సంస్థలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 15 అర్జీలను అధికారులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇంజినీరింగ్‌లో 3, టౌన్ ప్లానింగ్ విభాగంలో 9, ఇతర వినతులు 3 అందాయి.

ఫిర్యాదుల స్వీకరణలో అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

చీటీ చూపుతున్న ఆర్డీవో శ్యాంప్రకాశ్

అల్వాల్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. అల్వాల్‌లోని వీబీఆర్ గార్డెన్‌లో ఆర్డీవో శ్యాంప్రకాశ్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను గుర్తించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. మొత్తం 1700 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. వీరిలో 480 మందిని ఎంపిక చేశారు. ఇందులో రిజర్వేషన్ల ఆధారంగా ముందుగా ఎంపిక చేశారు. 50 శాతం సామాజిక వర్గాలు, ఇతర వర్గాలకు రిజర్వేషన్లు కల్పించారు. ఈ సందర్భంగా త్వరలోనే ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇళ్లు కట్టించడం జరుగుతుందని గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ అధికారులు వాసు, సిద్దార్థ, విమల, శ్రావణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

అల్వాల్, న్యూస్‌టుడే: సర్ నోటీసులు అందుకున్న వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని డీసీ బోగీశ్వర్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం నోటీసులు అందుకున్న వారితో సర్కిల్ కార్యాలయంలో సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఎట్టి పరిస్థితుల్లో అర్హుల పేర్లు ఓటరు జాబితా నుంచి గల్లంతు కావని స్పష్టం చేశారు. అనర్హులను జాబితా నుంచి తొలగించడమే సర్ ఉద్దేశమన్నారు. విడుదల చేసిన ముసాయిదా జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే సంబంధిత ధ్రువపత్రాలు అందజేయాలన్నారు. 2026 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఫారం-6 అందజేసి జాబితాలో చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నోటీసులు అందుకున్న వారితో మాట్లాడుతున్న డీసీ బోగీశ్వర్లు

ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రదర్శన

అల్వాల్, న్యూస్‌టుడే: కౌకూర్‌లో నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ భవనంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని వ్యతిరేకిస్తూ ఐదో రోజు స్థానికులు ప్రదర్శన నిర్వహించారు. కార్యాలయం ఏర్పాటు వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను స్థానికులు వివరించారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్య పెరిగిందని కార్యాలయం ఏర్పాటుతో సమస్య మరింత తీవ్రం అవుతుందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ పేర్కొన్నారు. భవనంలో కొనసాగుతున్న పల్లె దవాఖానాను తరలించే ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. భవనాన్ని ప్రజాప్రయోజనాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. వార్డు కార్యాలయం, వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాటుకు ప్రజలు డిమాండ్ చేస్తే ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు ప్రయత్నించడాన్ని అడ్డుకుంటామన్నారు.

ఘనంగా విముక్త జాతుల దినోత్సవం

అల్వాల్, న్యూస్‌టుడే: విముక్త జాతుల దినోత్సవాన్ని సోమవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేరేడ్‌మెట్‌లోని సంచార జాతుల సేవా భవన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బికురాంజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచార జాతుల సంక్షేమానికి సంఘం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా సంచార జాతులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా భవన్ ప్రతినిధి మహేశ్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. అంతకుముందు భవనంలో నివసిస్తున్న సంచార, విముక్త జాతుల బాలురకు ఆంగ్లం, వ్యాకరణం, పఠన నైపుణ్యాలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. త్వరలోనే ఏఈ ఆధారిత సాంకేతిక శిక్షణను మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

హైడ్రా ప్రజావాణికి 49 అర్జీలు

ఈనాడు, హైదరాబాద్: చెరువులు, ప్రభుత్వ భూములు, రోడ్ల ఆక్రమణలపై సోమవారం సికింద్రాబాద్ బుద్ధ భవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 49 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ ఆనంద కుమార్ వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించారు. * జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులందాయి. అదనపు కమిషనర్లు శంకరయ్య, నగర ముఖ్య ప్రణాళికా అధికారి భవాని తదితరులు ఫిర్యాదులను స్వీకరించి.. విచారణ బాధ్యతలను అధికారులకు అప్పగించారు.

ఫిర్యాదుదారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కమిషనర్ ఆనందకుమార్

ఆలయాభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన ఓ భక్తుడు రూ.5 లక్షల విరాళాన్ని అందించినట్లు ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం చెక్కును అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తనువు చాలించి.. నలుగురికి కొత్త జీవితాన్నిచ్చి

నిమ్స్, న్యూస్‌టుడే: జీవన్మృతుడైన ఓ యువకుడి అవయవ దానం.. నలుగురికి పునర్జన్మను ప్రసాదించింది. యాప్రాల్ బాపూజీనగర్‌కి చెందిన విశాల్(25).. తండ్రి చేసే వ్యాపార నిర్వహణలో అండగా ఉండేవారు. గత నెల 23న తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో బ్రెయిన్‌డెడ్ (జీవన్మృతుడు) అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌వోటీటీవో తెలంగాణ (రాష్ట్ర, అవయవ, కణజాల మార్పిడి సంస్థ - జీవన్‌దాన్) వైద్య బృందం విశాల్ తండ్రి బాలు, కుటుంబ సభ్యులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో గుండె, రెండు కిడ్నీలు, కాలేయం సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు శస్త్రచికిత్స ద్వారా అమర్చినట్లు నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్‌రాజు పేర్కొన్నారు.

ఉత్సాహంగా పసుపు బొట్టు వేడుకలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: వేడుకగా నిర్వహించిన పసుపు బొట్టు కార్యక్రమానికి మల్కాజిగిరి పరిధిలోని చింతల్‌బస్తీ వెంకటేశ్వర నగర్ వేదికైంది. శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం సమైక్య గ్రూపు అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో స్థానిక మాల్ మైసమ్మ ఆలయం వద్ద పసుపు బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎంసీ ప్రాజెక్టు అధికారులు నిరుపమ, లక్ష్మీదేవి హాజరై పూజలు చేశారు. ఆర్పీ రోజా రమణితో పాటు 50 మంది మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కుంగిన మ్యాన్‌హోల్

మౌలాలి డివిజన్‌లోని డాక్టర్ కృష్ణనగర్‌లో చాలా చోట్ల మ్యాన్‌హోళ్లు కుంగి ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు పొంగిపొర్లుతోంది. సంబంధిత అధికారుల స్పందించి మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మౌలాలి

నిర్మాణ వ్యర్థాలు తొలగించరూ

సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ వెనుక గేటు వద్ద నెలల తరబడి నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అదే ప్రాంతంలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో పాదచారులు ట్యాంక్‌బండ్‌పైకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని నిర్మాణ వ్యర్థాలను తరలించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మల్కాజిగిరి

మినీ ట్యాంక్‌బండ్‌పై కుక్కల బెడద

మినీ ట్యాంక్‌బండ్‌పై వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు వచ్చే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీటి సంఖ్య రోజు రోజుకు ఎక్కువ అవుతున్నా... అధికారులు సమస్య పరిష్కరించడం లేదని పలువురు పేర్కొన్నారు.
- న్యూస్‌టుడే, గౌతంనగర్

వృద్ధురాలి అదృశ్యం.. కేసు నమోదు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో జరిగింది. సీఐ విజయ్‌కుమార్ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. మిర్జాలగూడలో నివసించే **కె.గంగమ్మ**(78) ఆగస్టు 19న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి. . కిలో రూ.లో) టమాటా 23, వంగ 23, బెండ 28, పచ్చిమిర్చి 23, క్యాలీఫ్లవర్ 33, క్యాబేజీ 15, క్యారెట్ 50, దొండ 27, ఆలు 16, ఉల్లి 24, సొర 9, పొట్ల 23, బీన్స్ 55, గోరుచిక్కుడు 23, చిక్కుడు 35, దోస 15, బీర 28, కాకర 23, చామగడ్డ 26, కీర 35, క్యాప్సికం 33, బీట్‌రూట్ 35, కందగడ్డ 23, చిలగడదుంప 35, మామిడి 31, మునగ 45, ముల్లంగి 7(ఒకటి).

ఎన్డీయేకు ప్రజలే గుణపాఠం చెబుతారు: సీపీఐ

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: ఒంటెద్దు పోకడలు అవలంబిస్తున్న ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మల్కాజిగిరి సీపీఐ నాయకులు పేర్కొన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మంగళవారం జరగనున్న మహా ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంకటరమణ, అజీజ్, రాములు, శ్రీశైలం, అనసూర్య, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై మురుగు పరుగు

మౌలాలి, న్యూస్‌టుడే: మౌలాలి డివిజన్‌లోని సుభాష్‌నగర్‌లో మ్యాన్‌హోల్ పొంగిపొర్లుతోంది. దీంతో మురుగంతా రహదారిపై పరుగులు పెడుతోంది. దుర్వాసన కారణంగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సుభాష్‌నగర్‌లో..

గౌతంనగర్, న్యూస్‌టుడే: మిర్జాలగూడ పరిధిలోని సంజయ్‌నగర్ ప్రధాన మార్గంలో మురుగు పారుతోంది. పైప్‌లైను లీకేజీ వల్ల మురుగు రోడ్డుపైకి చేరింది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సంజయ్‌నగర్‌లో..

అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జవహర్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాల క్రీడా పోటీలు నిర్వహించారు. బాలబాలికల ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కాప్రా మండల విద్యాధికారి ఆజమ్, తహసీల్దారు మతీన్ తదితరులు పాల్గొన్నారు.

తలపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

'హానికర రంగులతో ఆహార పదార్థాల తయారీ'

శామీర్‌పేట: ప్రభుత్వం నిషేధించిన హానికరమైన సింథటిక్ రంగులతో మిక్స్‌డ్ ఫ్రూట్ ఫ్లేవర్స్‌ను ఉపయోగించి ఆహార పదార్థాలు తయారు చేస్తున్న బేకరీ నిర్వాహకుడిపై తుర్కపల్లి జీనోం వ్యాలీ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ గోపగాని గురవయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జీనోం వ్యాలీ, కుత్బుల్లాపూర్ ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరులోని సాయి బేకరీలో ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. నిషేధిత సింథటిక్స్ కలర్స్, మిక్స్‌డ్ ఫ్రూట్ ఫ్లేవర్స్‌కు సంబంధించిన 18.5 లీటర్లు, 2.5 కిలో డెజో కోకో చాక్లెట్ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో బేకరీ నిర్వాహకుడు కనకయ్య (40)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షుద్ర పూజల పేరుతో టోకరా

సిరిసిల్ల గ్రామీణం, న్యూస్‌టుడే: క్షుద్ర పూజల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల ఠాణాలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మహేష్ బి.గితె వివరాలు వెల్లడించారు. కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన శ్యాంకుమార్ హైదరాబాద్‌లో పూజా సామగ్రి దుకాణం నిర్వహిస్తున్నాడు. వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన పి.లక్ష్మీరాజంతో అతడికి పరిచయం ఉంది. ఇద్దరూ కలిసి క్షుద్ర పూజలు చేస్తామని మోసాలకు పాల్పడుతున్నారు. ఉప్పల్‌కు చెందిన లత.. శ్యాంకుమార్‌ను కలిసి అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పింది. క్షుద్ర పూజలు చేసి నయం చేస్తామని చెప్పి ఆమెను సిరిసిల్లకు తీసుకొచ్చారు. పూజల పేరిట విడతల వారీగా రూ.62 లక్షలు వసూలు చేశారు. అనంతరం ఎన్ని రోజులైనా అనారోగ్యం నయం కాకపోవడంతో తానిచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా నిందితులు బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు.. అగ్రహారంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.30.5 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

గణేశ్ ఉత్సవాల్లో ప్రజలు సహకరించాలి: సీపీ

ఎల్బీనగర్ క్రైం, న్యూస్‌టుడే: గణేశ్ నిమజ్జనోత్సవం పోలీసులందరికీ పండగనేనని మల్కాజిగిరి సీపీ సుమతి పేర్కొన్నారు. సోమవారం నాగోలులో నిర్వహించిన గణేశ్ ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్‌తోపాటు ఎంఎంసీ జోనల్ కమిషనర్లు సంచిత్ గాంగ్వార్, రాధికా గుప్తా, వికాస్ మహతో, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారులు, భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి వ్యవస్థాపకుడు కరోడ్‌మల్ నర్సింగ్ పురియార్, ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ... కమిషనరేట్ పరిధిలోని 34 చెరువుల్లో నిమజ్జనాలు చేసేందుకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా అవసరమన్నారు. నిర్వాహకులు మండపాల సమాచారాన్ని పోలీసు అధికారుల వద్ద రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఉత్సవ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా ఉండేలా మండపాలు, అలంకరణలు చేయాలన్నారు. చిన్న కాలనీలు, అపార్టుమెంట్లలో ఏర్పాటుచేసే విగ్రహాలను అక్కడే నిమజ్జనం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ● చెరువుల్లో ఉన్న కబ్జాలను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము అభివృద్ధి చేస్తున్న చెరువులు నిమజ్జనోత్సవాలకూ ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుమతి

ఫిర్యాదులు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి జోన్ పరిధిలో ప్రజావాణికి అందిన ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం జడ్సీ సమక్షంలో ప్రజావాణి నిర్వహించారు. అధికార యంత్రాంగం అంతా ఒకచోట చేరి బాధితుల సమస్యలు విని, కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. మరికొన్ని అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అధికారుల లెక్కల ప్రకారం మొత్తం 29 ఫిర్యాదులు అందాయి. వాటిలో ఇంజినీరింగ్ విభాగంలో 13, విద్యుత్తు శాఖ-1, పట్టణ ప్రణాళిక విభాగం-12, రెవెన్యూ-1, పారిశుద్ధ్య విభాగం-2 ఉన్నాయి. పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ జకియా సుల్తానా, యూడీబీ డీడీ శ్రీధర్, వెటర్నరీ అధికారి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న జడ్సీ సంచిత్ గంగ్వార్

చేయూత పింఛను ఇప్పించాలని..

కాకతీయనగర్‌లో నివాసం ఉండే **బుజ్జమ్మ** ఒంటరి మహిళ, దానికి తోడు వృద్ధాప్య సమస్యలతో సతమతమవుతోంది. ఏడాది కాలంగా చేయూత పింఛన్ మంజూరు చేయాలని అధికారులు చుట్టూ తిరుగుతోంది. ఆమెకు సరైన సమాచారం ఇచ్చే వారే మున్సిపల్ కార్యాలయంలో కరవయ్యారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సంబంధిత సెక్షన్‌కు వెళ్లమంటున్నారనీ.. అక్కడికి వెళ్తే మీ-సేవలో దరఖాస్తు చేయాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్కులో వసతులు మెరుగు పర్చాలని..

చిన్మయ్‌మార్గ్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు జంగాల పెంటయ్య పేరు మీద ఉన్న ఉద్యానంలో మెరుగైన వసతులు కల్పించాలని **శ్రీరాంయాదవ్** జడ్సీకి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై ఉద్యానశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. పార్కులో ఓపెన్ జిమ్, బెంచీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

(c) eenadu

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

విప్లవకారుల ఐక్యతే రామచంద్రన్‌కు నిజమైన నివాళి

రామచంద్రన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పద్మక్క, ప్రభాకర్, చిట్టిబాబు

నల్లకుంట: విప్లవకారుల ఐక్యతే రామచంద్రన్‌కు నిజమైన నివాళులు అని సీపీఐ(ఎంఎల్) రామచంద్రన్ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లేపల్లి ప్రభాకర్ అన్నారు. ఆయన 18వ వర్ధంతి సందర్భంగా సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి, వెట్టి చాకిరి నిర్మూలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ముంబయిలో మురికివాడల ప్రజలతో కలిసి అనేక ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్, నాయకులు నకిరేకంటి చిట్టిబాబు, సుధాకర్, మల్లేష్, సంపంగి పద్మక్క, మహమూద్ పాల్గొన్నారు.

బహుభాషా కోవిదుడు ఆదిభట్ల నారాయణదాసు

మాట్లాడుతున్న సత్యనారాయణ. చిత్రంలో జయరాములు, హనుమంతరావు, కళా జనార్దనమూర్తి, గీతాదేవి

గాంధీనగర్, న్యూస్‌టుడే: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు హరికథలో గొప్ప విద్వాంసులని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమవారం రాత్రి గుండవరపు హనుమంతరావు హాలులో నారాయణదాసు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారాయణదాసు బహుభాషా కోవిదుడని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు జయరాములు, ఎస్వీ శ్రీరామభట్టర్, హనుమంతరావు, గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

ముషీరాబాద్ : 80085 73400
రాంనగర్: 80085 73395
అంబర్‌పేట: 80085 73390
నల్లకుంట: 80085 73389
బర్కత్‌పుర: 98664 39000

ముషీరాబాద్, గాంధీనగర్, న్యూస్‌టుడే:

? కవాడిగూడ బీమామైదానం రోడ్డుకు ఇరువైపులా గృహ నిర్మాణ సామగ్రి, మరోవైపు చెత్తచెదారం వేయడంతో పరిసరాలు అధ్వానంగా మారి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. –రవీందర్‌రెడ్డి, కవాడిగూడ

✓ పరిశీలించి నియంత్రణ చర్యలు తీసుకుంటాం. –వెంకట్‌రెడ్డి, సీఐ

? భోలక్‌పూర్ డివిజన్ గుల్షన్‌నగర్‌లోని డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు నిండిపోయి మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతోంది. అపరిశుభ్రత, దుర్వాసన కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. –చాంద్‌పాషా, స్థానికుడు

✓ సిబ్బందిని పంపించి మ్యాన్‌హోళ్లను శుభ్రం చేయిస్తాం. –వెంకట్‌రెడ్డి, డీజీఎం

? గాంధీనగర్ కెనరాబ్యాంకు నుంచి నర్మదా ఆసుపత్రి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. –రమేష్‌కుమార్, గాంధీనగర్

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. –అబ్దుల్ సలాం, ఏఈ జీహెచ్‌ఎంసీ

తవ్వారు... మరమ్మతులు మరిచారు

నల్లకుంట, న్యూస్‌టుడే: చిన్నచిన్న పనులు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. గుంతలమయమైన రోడ్లు, మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టడంలో అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. మరమ్మతులు చేపట్టడానికి ఇక్కడి మ్యాన్‌హోళ్లు తవ్వారు. రోజులు గడుస్తున్నా పనులు ముందుకు సాగడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మొన్నటి వరకు గుంతలుగా ఉన్న మ్యాన్‌హోళ్లు.. ఇప్పుడేమో రాళ్లతో మరింత ప్రమాదకరంగా మారాయి. బాగ్‌లింగంపల్లి నుంచి చిక్కడపల్లి వెళ్లేదారిలో, రాంనగర్ గుండు రోడ్డులోని హనుమాన్ ఆలయం పక్కన, సుందరయ్య పార్కు సమీపంలో వివేకానంద విగ్రహం పక్కన మరమ్మతుల కోసం మ్యాన్‌హోళ్లను తవ్వి అలాగే వదిలేశారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే రోడ్లపై ఇవి ఉండటంతో సమస్య తీవ్రంగా ఉంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. తవ్వడంతో ఉన్న ఉత్సాహం పనులు పూర్తి చేయడంలో ఎందుకు ఉండటంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాంనగర్‌గుండు మీదుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, కార్లు, బస్సులు తదితర వాహనాలు ఇక్కడకు రాగానే నిలిచిపోతున్నాయి. రాత్రి సమయాల్లో గుర్తించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. త్వరగా పూర్తి చేయాలని అధికారులకు చెప్పినా వారు సరే అంటున్నారే కానీ, పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చిన్న పనుల్లో కూడా ఎందుకింత నిర్లక్ష్యమంటూ అధికారుల పనితీరుపై మండిపడుతున్నారు. రోడ్ల మీదనే ఉన్న ఈ సమస్య తీవ్రతను గుర్తించి ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

రాంనగర్ గుండు హనుమాన్ ఆలయం వద్ద..

బాగ్‌లింగంపల్లి నుంచి చిక్కడపల్లి రోడ్డులో..

సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రచార కరపత్రాలతో బండారు దత్తాత్రేయ తదితరులు

గోల్నాక: సనాతన హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గోల్నాక అశోక ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించనున్న 'ధర్మ రక్షణ సభ' కు హాజరు కావాలని సోమవారం ఆయనతో పాటు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావును కోరారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ అచ్చిని రమేష్, కోకన్వీనర్లు గోవర్ధన్‌రెడ్డి, ఎస్.నర్సింగ్‌రావు, వెంకటేష్ దయాళ్, వెంకటస్వామిగౌడ్, నారాయణ్‌దత్తు పాల్గొన్నారు.

బర్కత్‌పురలో...

బర్కత్‌పుర: ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని కోరుతూ బర్కత్‌పురలోని రాజేంద్రనగర్ సామాజిక భవనంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కె.ఉమారాణి, నిర్వహణ కమిటీ ప్రతినిధులు జి.ఆనంద్‌గౌడ్, కన్నె రమేశ్‌యాదవ్, శేర్‌సాగర్, ఆనంద్ గుప్తా పాల్గొన్నారు.

జిజ్ఞాస నృత్య కార్యశాల 6న

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జి.వసుంధర, విజయకుమార్, సుధామాల తదితరులు

గాంధీనగర్: నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో జిజ్ఞాస శీర్షికతో ఈ నెల 6వ తేదీన నృత్య కార్యశాలను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం చిక్కడపల్లిలోని కార్యాలయంలో రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉప సంచాలకురాలు జి.వసుంధర ముఖ్యఅతిథిగా సంబంధిత కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి సమన్వయకర్తలు సుధామాల, మధుమతి, సభ్యులు డా.ఇందిరాహేమ, రమాదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల సమీకృత భవనాన్ని నిర్మించాలి

సీఎం రేవంత్‌రెడ్డిని కండువాతో సన్మానిస్తున్న శంభుల ఉషశ్రీ

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల సమీకృత భవనాన్ని నిర్మించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరారు. మున్సిపల్, ఆర్టీఏ, రిజిస్ట్రేషన్, పౌరసరఫరాలు తదితర శాఖలకు సంబంధించి కార్యాలయాలు ఎక్కడో దూరంగా ఉండటంతో ప్రజలు అక్కడికి వెళ్లడానికి నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సోమవారం రాత్రి అంబర్‌పేట-మూసారాంబాగ్ మూసీనది పైవంతెన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కొన్ని నెలల క్రితం జరిగిన బతుకమ్మకుంట ప్రారంభోత్సవ సభలో ప్రభుత్వ కార్యాలయాల సమీకృత భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీనిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో పేదలు అధిక సంఖ్యలో ఉండటంతో పింఛన్లు ఎక్కువగా మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. పార్కుల అభివృద్ధికి టెండర్లను పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలకు అంబర్‌పేట నియోజకవర్గానికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.

ర్యాలీగా వెళుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రోహిత్, శ్రీకాంత్‌గౌడ్, నారాయణస్వామి, శ్రీధర్‌గౌడ్, సుధాకర్

ముఖ్యమంత్రి సభకు కాంగ్రెస్ శ్రేణులు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంబర్‌పేట-మూసారాంబాగ్ వంతెన ప్రారంభోత్సవ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీగా తరలివచ్చారు. అంబర్‌పేట ఎంసీహెచ్ గ్రౌండ్ సభ ప్రాంగణానికి కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోత రోహిత్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, మాజీ కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, డివిజన్ల అధ్యక్షులు సుధాకర్, శ్రీకాంత్‌నేత, లక్ష్మణ్ వేర్వేరుగా ర్యాలీగా విచ్చేశారు. మహిళా కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానించారు.

'సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం'

పార్థసారధికి వినతి పత్రం ఇస్తున్న బస్తీ వాసులు

నల్లకుంట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాతిరి పార్థసారధి పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. సోమవారం బాగ్‌లింగపల్లిలోని నెహ్రూనగర్-ఎ బస్తీలో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలు వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాజిక భవనాల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్య, పాతకాలం మంచినీటి పైపులైన్లు మార్చాలని కోరారు. కార్యక్రమంలో కరణం బాబు, సుభాష్, కృష్ణగౌడ్, లక్ష్మక్క, అనంతమ్మ, ఉన్నీసాబేగం, సమీరా బేగం, నేహాబేగం, సుబానా పాల్గొన్నారు

అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయండి

పనుల్ని పరిశీలిస్తున్న సుప్రియగౌడ్

ముషీరాబాద్: అభివృద్ధి పనుల్లో నాణ్యతపాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసేలా జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముషీరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుప్రియగౌడ్ కోరారు. సోమవారం ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్ని ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. భాజపా నాయకులు నవీన్‌గౌడ్, కంచి కుమార్ ముదిరాజ్, బాలు, జీహెచ్‌ఎంసీ వర్క్ఇన్‌స్పెక్టర్ నాగేష్‌పాల్గొన్నారు.

17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్

కాచిగూడ, న్యూస్‌టుడే: సేవా సంకల్ప్ అభియాన్‌ను ఈనెల 17 నుంచి అక్టోబరు 17 వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రెండున్నర దశాబ్దాల ప్రజా పాలనకు గాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. సోమవారం కాచిగూడలో భాజపా ధార్మిక సెల్ కోకన్వీనర్ నిరంజన్ దేశాయ్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ధార్మిక సెల్ జిల్లాల కన్వీనర్ల నేతృత్వంలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

రథోత్సవంలో భక్తులు

బర్కత్‌పుర: బర్కత్‌పురలోని మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం, బర్కత్‌పుర లింగంపల్లిలోని రాఘవేంద్ర స్వామి బృందావన సమితిల్లో నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. రథోత్సవం బర్కత్‌పుర క్రౌన్ కేఫ్ చౌరస్తా, బర్కత్‌పుర చౌరస్తా, తెలంగాణ యువతి మండలి, బీఆర్ఆర్ స్కూలు తదితర ప్రాంతాల మీదుగా సాగింది. మఠం మేనేజర్ అనిల్‌కుమార్, విఠల్‌జోషి, కీర్తిసాగర్, దిడ్డి రాంబాబు పాల్గొన్నారు.

పెండింగ్ పనుల్ని సత్వరం పూర్తి చేయాలని వినతి

శ్రీధర్‌కు వినతిపత్రం అందజేసిన వాజిద్‌హుస్సేన్ తదితరులు

ముషీరాబాద్: ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్ల పరిధిలోని పెండింగ్ పనుల్ని సత్వరం పూర్తి చేయాలని భోలక్‌పూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ వాజీద్‌హుస్సేన్ కోరారు. ఈమేరకు ఆయన సోమవారం జలమండలి డివిజన్-5 జీఎం శ్రీధర్‌రెడ్డి, చిలకలగూడ డీజీఎం విష్ణువర్ధన్‌రావును కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరులతో వాజీద్‌హుస్సేన్ మాట్లాడారు. ముషీరాబాద్ డివిజన్ పఠాన్‌బస్తీలో డ్రైనేజీ పైపులైన్ పనుల కారణంగా అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధ్వానంగా మారిన రోడ్డుకు ప్యాచ్‌వర్క్ చేపట్టేందుకు రూ.2.60లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. భోలక్‌పూర్ డివిజన్‌లోని వరంగల్‌బస్తీలో నూతన డ్రైనేజీ పైపులైను నిర్మించాలని కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నేతలు శ్రీకాంత్‌గౌడ్, రహీముద్దీన్, చాంద్‌ఖాన్, మక్సూద్ పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న పాముల సంచారం

పామును పట్టుకుంటున్న స్నేక్ క్యాచర్

గాంధీనగర్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజకవర్గం దోమలగూడలోని ఈశ్వరమ్మ వీధిలో తరచూ పాములు కన్పిస్తుండంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పాములు వచ్చిన ప్రతిసారి స్నేక్ క్యాచర్‌లను పిలిపించి పట్టించాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల విషసర్పాలతో పాటు వాటి పిల్లలు సైతం వీధుల్లో సంచరిస్తున్నాయి. బస్తీలో 200 కుటుంబాలున్నాయి. అంతా పేద, మధ్యతరగతి ప్రజలే. స్నేక్ క్యాచర్‌లను పిలిపించిన సమయంలో వారికి డబ్బులు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈశ్వరమ్మబస్తీ పక్కనే శ్మశాన వాటిక ఉంది. దీనిలో సరైన శుభ్రత చేపట్టకపోవడంతో అందులోని పాములు ఇళ్లలోకి తరచూ వస్తున్నాయని బస్తీవాసి హరీష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు శ్మశానవాటికను శుభ్రం చేసి పాములు రాకుండా చర్యలు చేపట్టాలని బస్తీవాసులు కోరుతున్నారు.

అంకిత భావంతో పనిచేసేవారికి ప్రత్యేక గుర్తింపు

కళమ్మను సన్మానిస్తున్న జీఎన్.చారి, వైద్యాధికారిణి డా.సంజూసుధ తదితరులు

ముషీరాబాద్: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసేవారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీఎన్.చారి పేర్కొన్నారు. సోమవారం భోలక్‌పూర్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పీహెచ్ఎన్ కళమ్మకు కమ్యూనిటీ హెల్త్ అధికారిగా (సీహెచ్ఓ)పదోన్నతి లభించడంతోపాటు బదిలీ అయిన సందర్భంగా ఆమెను వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. వైద్యాధికారిణి డా.సంజూసుధ, స్టాఫ్ నర్సు కవిత, ఏఎన్ఎంలు సంతోషిణి, రేణుక, రజిత, శ్యామల, ల్యాబ్ టెక్నీషియన్ శీలారాణి, కాంగ్రెస్ పార్టీనేత రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి

కాచిగూడలో విద్యార్థులతో ఆదర్శ్ ఎం.సాజి

బర్కత్‌పుర: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించి బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత విద్య అందించాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జాతీయ అధ్యక్షుడు ఆదర్శ్ ఎం.సాజి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులను గాలికి వదిలేయడం దుర్మార్గమన్నారు. బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్, ప్రవీణ్, అశ్వక్, కైలాశ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం పూర్తి చేయండి

పనులు పరిశీలిస్తున్న వెంకట్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: నూతన రహదారి నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్, భారాస నేత బి.వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం డీడీ కాలనీ సాయిబాబా ఆలయం వద్ద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను జీహెచ్‌ఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌తో కలిసి పర్యవేక్షించారు. అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించి స్థానికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భారాస నేతలు చంద్రమోహన్, మిర్యాల శ్రీనివాస్, గోవింద్ అర్జున్, శ్రీధర్, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తిచేయమంటే అరెస్టు చేస్తారా?

అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో నినాదాలు చేస్తున్న శ్రీనివాస్ ముదిరాజ్, గిరిధర్‌గౌడ్, జగన్‌యాదవ్ తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: అంబర్‌పేట ఫ్లైఓవర్ కింద మహంకాళి దేవాలయం నుంచి బొ్రాయి వరకు అసంపూర్తిగా వదిలి వేసిన రోడ్డును నిర్మించి మట్టికుప్పలను తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి యత్నిస్తే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని అంబర్‌పేట బస్తీ సంఘాల సర్వీస్ రోడ్డు నిర్మాణ ఐక్య వేదిక విమర్శించింది. సోమవారం సాయంత్రం ఐక్య వేదిక నేతలు శ్రీనివాస్ ముదిరాజ్, గిరిధర్‌గౌడ్, జగన్‌యాదవ్, భాజపా అధ్యక్షుడు నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శులు బాలు, యోగేష్ గౌడ్, అరేందర్ తదితరులను అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి సభ తర్వాత వారిని విడిచిపెట్టారు.

నాణ్యమైన వైద్యసేవలతో ప్రజలకు మేలు

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ లక్ష్మణ్. చిత్రంలో డా. బసవానందం

గాంధీనగర్: చిక్కడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరప్ప హోమియోపతి హాస్పిటల్‌ను సోమవారం రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పావని, హోమియోపతి వైద్యుడు డా.దండెపు బసవానందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన హోమియోపతి వైద్య సేవలు ప్రజలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ మదన్‌రెడ్డి, బల్దీపూర్ ఆశ్రమం పీఠాధిపతి దత్తగిరి మహారాజ్, నాయకులు ముఠా జైసింహ, ఎ.వినయ్‌కుమార్, ప్రముఖులు డా.ఎన్.లింగరాజు, డా.జి.చంద్రశేఖరరావు, డా.మధు వారణాసి, ఎంఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

'భారాస చొరవతోనే వంతెన నిర్మాణం'

భారాస నేతలు నరసింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, రామారావుయాదవ్, సాయికుమార్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: భారాస ప్రభుత్వ చొరవతోనే అంబర్‌పేట-మూసారాంబాగ్ వంతెన నిర్మాణం కల సాకారమైందని భారాస సీనియర్ నేతలు ఎర్రబోలు నరసింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్ తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 52 కోట్లు కేటాయించగా 2023లో అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. సోమవారం వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా నేతలు రామారావుయాదవ్, సాయికుమార్ తదితరులతో కలిసి వారు మాట్లాడారు.

రైలులో బ్యాగు చోరీ

కాచిగూడ, న్యూస్‌టుడే: మహిళా ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు ఉన్న చేతి బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం... నగరంలోని బండ్లగూడ జాగీర్‌కు చెందిన యామిని రమేష్ (44) కుటుంబ సభ్యులతో తిరుపతి నుంచి కాచిగూడకు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారు. రైలు కర్నూల్ వద్దకు రాగానే చూసుకోగా 7 తులాల బంగారు ఆభరణాలు, రెండు సెల్‌ఫోన్‌లు, రూ. వెయ్యి నగదు ఉన్న చేతి బ్యాగు కనబడలేదు. సోమవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కర్నూల్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

నోటీసులతో బస్తీవాసుల్లో గుబులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజవకర్గంలోని భోలక్‌పూర్ డివిజన్ డీఎస్ నగర్‌వాసులకు అధికారులు నోటీసులు జారీచేశారు. దీంతో బస్తీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న హుస్సేన్‌సాగర్ నాలా ప్రహరీ నిర్మాణానికి తమ ఇళ్లను కూల్చివేస్తారనే నోటీసులు జారీచేశారంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 50 సంవత్సరాలుగా నాలాకు ఆనుకొని గృహాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నామని, ఇక్కడ గతంలో ప్రభుత్వం పట్టాలిచ్చినవారే ఉన్నారన్నారు. మెజార్టీ స్థాయిలో రోజువారీ కూలీలే ఇక్కడ నివాసముంటున్నారు.

65 గృహాలు.. 400 మంది జనాభా

హుస్సేన్‌సాగర్ నాలాను ఆనుకొని ఉన్న డీఎస్ నగర్‌లో 65 గృహాల్లో 400 మంది నివసిస్తున్నారు. ఇందులో 35 ఇళ్లు నాలాను ఆనుకొని ఉండగా మరో 35 నివాసాలు రోడ్డువైపున్నాయి. ఏళ్లతరబడి నివసిస్తున్న వీరికి ఇటీవల అధికారులు నోటీసులు జారీచేయడంతో బస్తీవాసులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల స్థానికుడు మల్లయ్య ఇంట్లో ఫ్లోరింగ్ ఆకస్మికంగా కుంగిపోయి గుంత ఏర్పడింది. దీంతో విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ ఉపకమిషనర్ పుష్పలత, ఇరిగేషన్ శాఖ అధికారులు బస్తీలో పర్యటించారు. ప్రమాదకరంగా ఉన్న నాలా పక్కనే పేదలు నివసించడంతో వారి రక్షణకు ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. ఇందుకోసం నాలాను ఆనుకొని ఉన్న 35 గృహాల ప్రజలు సహకరించి కొంత స్థలాన్ని కేటాయిస్తే ప్రహరీ నిర్మాణం చేపడతామని సూచించారు. ఈ మేరకు నోటీసులు సైతం అందజేశారు. ఇదిలా ఉండగా తాము 20 అడుగుల స్థలంలోనే ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నామని, ప్రహరీ నిర్మాణానికి 10 అడుగుల స్థలాన్ని ఇవ్వాలని సూచించడంతో పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న 20 అడుగుల స్థలంలో 10అడుగులు పోతే తాము నివసించేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని బస్తీవాసులు విజ్ఞప్తిచేశారు. మరోవైపు తమ ఇళ్ల పక్కనుంచి నాలా విశాలంగా ప్రవహిస్తుండటంతో నాలాను కొంతమేర కుదించి ప్రహరీ నిర్మాణం చేపడితే తమకు మేలుదాయకంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

నాలా పక్కన నివాసాలు

ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు నోటీసులు చూపిస్తున్న డీఎస్ నగర్ బస్తీవాసులు

దాడి చేసి.. సెల్ లాక్కెళ్లి

నల్లకుంట: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి చేతిలోని సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లిన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అడ్మిన్ ఎస్సై వరలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం... నర్సింహబస్తీకి చెందిన రైల్వే ఉద్యోగి శివయ్య సోమవారం ఉదయం 4.30-5.00 గంటల ప్రాంతంలో వాకింగ్ కోసం బయటకొచ్చారు. న్యూనల్లకుంట రోడ్డుపై నడుస్తున్న సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి వచ్చి రాంనగర్‌కు ఎటువైపు వెళ్లాలని చిరునామా అడిగాడు. ఆయన చూపును దారి మళ్లిస్తూ చేతిలోని సెల్‌ఫోన్ లాక్కున్నాడు. ఇరువురి మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అతడిని నెట్టేసి కిందపడగానే సెల్‌ఫోన్‌తో ఉడాయించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై వివరించారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE JUNIOR DIVISION OF PALAMANER
I.A.No.435 OF 2026
I.A.Nos.97,98,99/2025
O.S.No.291 OF 2007

Between: 1.Gali Subramanyam, 2.G.Vanaja, 3.M.Easwar Rao, ...**Plaintiffs**
And: 1.Leelavathamma(Died), 2.M.Hemanth, ...**Respondents**
To,
WHEREAS the Petitioners have filed the above Petitions and Plaint before the Hon'ble Court for you adding as Parties in the above Suit you being Respondents No.7 and 8 namely M.Vikram and M.Kamala, R/o D.No.1-10-47, Flat No.202, Saikrupa Apartments, Ashok Nagar, Hyderabad City, Telangana. Pin: 500020 hereby called upon to appear in the court on the 5th day of October, 2026 at 10.30 o'clock in the forenoon personally or through a duly authorized counsel of this court and file your Objections if any, failing which the court shall proceed exparte against respondents No.7 and 8.

SRI A.GUNASEKHAR, B.A. L.L.B., ADVOCATE FOR PLAINTIFFS, PALAMANER.

(c) eenadu

ఉప్పల్

• ఉప్పల్ • మేడ్చల్

మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి

ఉప్పల్, న్యూస్‌టుడే: మహిళలు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలైనా ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించి తక్షణ సహాయం పొందాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీస్‌శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో 'సహచరి సురక్ష' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలకు భద్రత, రక్షణ, చట్ట పరమైన హక్కులు, పోలీసుల సహాయంపై అవగాహన కల్పించారు.

హానికర రంగులతో ఆహార పదార్థాల తయారీ.. కేసు నమోదు

పోలీసులు స్వాధీనం చేసుకున్న రంగుల సీసాలు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిషేధించిన హానికరమైన సింథటిక్ రంగులతో మిక్స్‌డ్ ఫ్రూట్స్ ఫ్లేవర్స్‌ను ఉపయోగించి ఆహార పదార్థాలు తయారు చేస్తున్న బేకరీ నిర్వాహకుడిపై తుర్కపల్లి జీనోం వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ గోపగాని గురవయ్య సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. జీనోంవ్యాలీ, కుత్బుల్లాపూర్ ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరులోని సాయి బేకరీలో ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. నిషేధిత సింథటిక్స్ కలర్స్, మిక్స్‌డ్ ఫ్రూట్స్ ఫ్లేవర్స్‌కు సంబంధించిన 18.5 లీటర్లు, 2.5 కిలోల డెజోకోకో చాక్లెట్ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. బేకరీ నిర్వాహకుడు కనకయ్య (40)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నోటీసు వచ్చిందా.. ధ్రువపత్రాలు చూపండి

కీసర, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులు అందుకున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ (హియరింగ్) కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు.

ఎన్యూమరేషన్ పత్రాలు సరిగా నింపనివారికి, 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ లేనివారికి గత 25 నుంచి బీఎల్‌వోలు నోటీసులు అందజేస్తున్నారు. అందుబాటులో లేనివారికి బీఎల్‌వోలు ఫోన్లు చేసి సమాచారం ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు.

కీసర తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రం వద్ద ఓటర్ల బారులు

నియోజకవర్గంలో ఇలా..

సర్‌కు ముందు మేడ్చల్ నియోజకవర్గంలో మొత్తం 601 పోలింగ్ బూత్‌లలో 6,77,381 మంది ఓటర్లు ఉండేవారు. ఇటీవల విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 4,64,259 మంది ఉన్నారు. అంటే 68.54 శాతం ఓటర్లు మిగిలారు. నియోజకవర్గ పరిధిలో 2002 జాబితాలో మ్యాపింగ్ కాని వారి సంఖ్య అధికంగా ఉంది. అనామలీస్ ఓటర్లు 76,175 మంది, మ్యాపింగ్ కాని వారు 2,20,070 మంది ఉన్నారు. మొత్తంగా 2,96,245 మందికి బీఎల్‌వోలు నోటీసులు అందిస్తున్నారు.

అయోమయంలో ఓటర్లు..

'కీసరకు చెందిన రాధిక.. బీఎల్‌వో తనకు అందజేసిన నోటీసుతో తహసీల్దారు ముందు హాజరైంది. ఎన్నికల సంఘం సూచించిన 12 ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా ఆమె వద్ద లేదు. దీంతో అధికారులు ఆమె పుట్టింటి వాళ్లకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. అప్పటికప్పుడు ఎక్కడి నుంచి తీసుకురావాలో అర్థం కాక ఆమె వెనుతిరిగింది.'

సమర్పించాల్సిన పత్రాలివి..

నోటీసులు అందుకున్న వారిలో.. 1987 జులై 1 కి ముందు పుట్టినవారు 12 పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాలి. 1987 జులై 1, 2004 ఫిబ్రవరి 2 మధ్యలో పుట్టిన వారు తమ తండ్రి లేదా తల్లికి సంబంధించి ఏదైనా (కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన) పత్రాన్ని అందజేయాలి. 2004 ఫిబ్రవరి 2 తర్వాత జన్మించినవారు తల్లిదండ్రులిద్దరికీ చెందిన పత్రాలను సమర్పించాలి. ఎన్యూమరేషన్ పత్రంలో తప్పులు రాసినవారు సరైన పత్రాలు, సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది.

ఇలా చేయాలి..

నోటీసులు అందుకున్న వారు ప్రత్యేక విచారణ కేంద్రానికి నిర్ణీత సమయానికి వెళ్లి అవసరమైన ధ్రువపత్రాలు అందజేయాలి. బీఎల్‌వోలు ఇచ్చిన నోటీసు కాపీ, ఆధార్, వయస్సు ధ్రువీకరణ పత్రం, ప్రస్తుత చిరునామా ఆధారాలు (విద్యుత్తు లేదా గ్యాస్ బిల్లు, రేషన్‌కార్డు) తీసుకెళ్లాలి. సంబంధిత సూపర్‌వైజర్లు ఓటర్లు అందించే ఆధారాలు, పత్రాలను పరిశీలించి అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. • హియరింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారు కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పత్రాలు ఆన్‌లైన్‌లో సమర్పించొచ్చు. సెప్టెంబరు 20 వరకు అవకాశం ఉంది.

ఇవీ లోపాలు..

➤ సర్ నిబంధనల ప్రకారం ప్రస్తుత జాబితాలోని తమ పేరు, తల్లిదండ్రుల పేరు, తాత, నాన్నమ్మల పేర్లు, వివరాలతో మ్యాపింగ్ చేసుకోవాలి. బీఎల్‌వోలకు సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో చాలా మంది ఓటర్లు తమ వివరాలను మ్యాపింగ్ చేయకుండా వదిలేశారు. మరికొందరు తప్పిదాలు, లోపాలతో కూడిన వివరాలు నమోదు చేశారు. ➤ ప్రస్తుత ఓటరు జాబితాలోని ఓటరు పేరుకు 2002లో ఉన్న పేరుకు మధ్య తేడా, పొంతన ఉండడం లేదు. ➤ ఓటరుకు తన తల్లిదండ్రుల వయస్సుకు 15 ఏళ్ల కంటే తక్కువ వ్యత్యాసం ఉంటే నోటీసులు జారీ అవుతున్నాయి.

పేదలకు భరోసా.. ఇందిరమ్మ పథకం

చీర్యాలలో గృహ ప్రవేశం కార్యక్రమంలో నాయకులు

కీసర, న్యూస్‌టుడే: సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి భరోసా ఇస్తోందని కాంగ్రెస్ కీసర డివిజన్ అధ్యక్షురాలు రామిడి స్వప్నరెడ్డి అన్నారు. సోమవారం చీర్యాల, కీసరదాయరలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశాలను లబ్ధిదారులతో కలిసి చేశారు. మాజీ ఎంపీపీ సుజాత, నాయకులు విజయ్‌రెడ్డి, కృష్ణయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింగ్‌రావు, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

తలపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జవహర్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాల క్రీడా పోటీలు నిర్వహించారు. బాలబాలికల ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కాప్రా మండల విద్యాధికారి ఆజమ్, తహసీల్దారు మతీన్ తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో శ్రావణ పూజలు

కీసర, న్యూస్‌టుడే: ప్రసిద్ధ శైవ క్షేత్రం కీసరగుట్టలో శ్రావణ మాసం ప్రత్యేక పూజల్లో భాగంగా సోమవారం విశేష అభిషేకాలు నిర్వహించారు. గర్భాలయంలో మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. ఆలయ ఛైర్మన్ టి.వెంకటేశ్ శర్మ, కార్యనిర్వహణాధికారి కె.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం

మేడ్చల్ పట్టణం, న్యూస్‌టుడే: ఎల్లంపేట్ పురపాలక పరిధిలోని డబిల్‌పూర్ సీఎస్ఐ, సెయింట్ మాథ్యూస్ చర్చి 10వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీఎస్ఐ మెదక్ మాడరేటర్ బిషప్ రూబెన్ మార్క్ పాల్గొని సందేశాన్ని వినిపించారు.

విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలి

కీసర: ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలని రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం.వరలక్ష్మి అన్నారు. సోమవారం పాఠశాలలో పేరెంట్ టీచర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

ఉప్పల్, న్యూస్‌టుడే: సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని పలువురు పేర్కొన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ చేసిన సేవలే చిరస్థాయిగా మిగిలిపోతాయన్నారు. జీడీఎస్‌గా, ఎంటీఎస్‌గా 40 ఏళ్లు పని చేసిన మరవజ్జల కుసుమకుమారి సోమవారం ఉప్పల్‌లోని ప్రధాన తపాలా కార్యాలయంలో పదవీ విరమణ చేశారు. రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆమెకు వీడ్కోలు పలికారు.

ఇసుక దందా.. వ్యాపారిపై కేసు

ఉప్పల్, న్యూస్‌టుడే: ఇసుక దందా చేస్తున్న వ్యాపారిపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్ భగాయత్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో నారగోని కృష్ణ ఇసుక దందా చేస్తున్నాడు. పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతడి వద్ద ఎలాంటి రసీదులు లభించలేదు. 20 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి అర్జీని పరిష్కరించండి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ఆదేశించారు. మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో డీఆర్వో మాలతి, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి 86 దరఖాస్తులను సోమవారం స్వీకరించారు. జవహర్‌నగర్‌లోని మోహన్‌రావు కాలనీ-2లో ఓ నాయకుడు.. పార్టీల అండతో రోడ్డును కబ్జా చేసి రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆ కాలనీ మహిళలు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని వివరించారు.

రోడ్డు కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మహిళలు

ఎంఎంసీ ప్రజావాణిలో..

హబ్సిగూడ, న్యూస్‌టుడే: తార్నాకలోని మల్కాజిగిరి నగర పాలక సంస్థలో జరిగిన ప్రజావాణిలో 15 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇంజినీరింగ్‌లో 3, టౌన్ ప్లానింగ్ విభాగంలో 9, ఇతర వినతులు 3 అందాయి.

కాప్రా: కాప్రా, నాచారం సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించారు. ఉప కమిషనర్లు రవీందర్ సాగర్, నిత్యానంద్ ఫిర్యాదులను స్వీకరించారు.

హైడ్రా.. 49 వినతులు

ఈనాడు, హైదరాబాద్: సికింద్రాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 49 ఫిర్యాదులందాయి. అదనపు కమిషనర్ ఆనందకుమార్ వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు విచారణ బాధ్యతలు అప్పగించారు. • కీసర మండలం గోధుమకుంటలోని గోకరకుంట ఆక్రమణలపై స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు.

కాంగ్రెస్ పాలనా వైఫల్యాలపై నిరసనలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఏఎస్ రావునగర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనపై చేపట్టిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారాస ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల సమన్వయ సమావేశాన్ని సోమవారం ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక నేతలతో కలిసి సమస్యలను వివరించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మ్యాన్‌హోళ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉప్పల్ భగాయత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు.

ట్రంక్ లైను మరమ్మతుల కోసం..

నాచారం, న్యూస్‌టుడే: హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు కట్టపై (ఇందిరానగర్ వైపు) పగిలిన ట్రంక్‌లైను మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు, పూడికతీత పనులు తక్షణమే చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట భారాస నేత సాయిజెన్ శేఖర్ ఉన్నారు.

బస్తీ దవాఖానాల్లో డాక్టర్లు లేక తిప్పలు

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ఎఫ్‌సీ నగర్, బాలాజీనగర్‌లోని బస్తీ దవాఖానాల్లో డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బొక్కా ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం జిల్లా వైద్యాధికారి డా.ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. డాక్టర్లు లేకపోవడంతో బస్తీ దవాఖానాలకు వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

డీసీతో మాట్లాడుతున్న కాలనీవాసులు

హబ్సిగూడ: రాంరెడ్డినగర్ కాలనీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రహదారులు, మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని భాజపా నాయకుడు గడ్డం సాయికిరణ్ కోరారు. సోమవారం ఉప్పల్ ఉప కమిషనర్ ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పలు సమస్యలను విన్నవించారు. మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రధానంగా రాంరెడ్డి నగర్ వీధి నంబరు 3 గుంతలుగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వివరించారు. ఎస్టీపీ ప్లాంటు వల్ల తీవ్ర దుర్వాసనతోపాటు అనారోగ్యానికి గురవుతున్నారని డీసీ దృష్టికి తెచ్చారు. తమ సమస్యలపై డీసీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

వినాయక నవరాత్రులకు ఏర్పాట్లు చేయాలి

నాగారం: వినాయక నవరాత్రుల సందర్భంగా రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించాలని భాజపా నేతలు కోరారు. నాగారం భాజపా పట్టణ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు ఆధ్వర్యంలో పుర మాజీ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తదితరులు ఉప్పల్ జడ్సీ రాధికా గుప్తాను కలిసి వినతి పత్రం అందించారు. వీధి దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని కోరారు.

ఉత్సవ సమితి నియామక పత్రం అందజేత

ఏఎస్ రావునగర్, నాచారం, న్యూస్‌టుడే: భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఏఎస్ రావునగర్ డివిజన్ కన్వీనర్‌గా సోమేశ్ నాయుడు నియమితులయ్యారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి పాల్గొన్నారు.

కో-కన్వీనర్‌గా సునీల్‌రెడ్డి.. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కో-కన్వీనర్‌గా నాచారం పాత గ్రామానికి చెందిన నమిలికొండ సునీల్‌రెడ్డి నియమితులయ్యారు. సోమవారం సమితి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కో-కన్వీనర్ ఫణిందర్, నియోజకవర్గ కన్వీనర్ రాజిరెడ్డి.. సునీల్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు. సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడు రమేష్, గోనె శ్రీకాంత్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తే మేలు

బోడుప్పల్, న్యూస్‌టుడే: బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని మాజీ మేయర్ అజయ్ యాదవ్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాకు విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రధాన సమస్యలను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌కు వెళ్లే మార్గంలో రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. గతంలో అధికారులు వర్షం నీరు, మురుగు వెళ్లేందుకు దీన్ని నిర్మించారు. ప్రస్తుతం పగిలిపోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరారు. – న్యూస్‌టుడే, ఘట్‌కేసర్

రోడ్డుపై బురద.. ప్రజల ఇక్కట్లు

కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడలోని గణేష్ నగర్‌లో భారీ వర్షాలకు రోడ్లు ఛిద్రం అయ్యాయి. గణేష్ నగర్ నుంచి హైటెక్ కాలనీకి వెళ్లే మార్గం గుంతలు పడి బురదమయంగా మారింది. దీంతో రోడ్డుపై నడిచేందుకు మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కాప్రా

ముగిసిన రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: తూంకుంట శ్రీ గాయత్రి మహా క్షేత్రంలోని స్వామివారి బృందావనంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ రాఘవేంద్రస్వామి 355వ ఆరాధానోత్సవాలు సోమవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఆలయ వ్యవస్థాపకులు, రాఘవేంద్రస్వామి ఉపాసకులు డాక్టర్ ఎన్వీఎల్ఎన్ మూర్తి పర్యవేక్షణలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో రథోత్సవం జరిపారు. స్థానికులతోపాటు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక నుంచి వచ్చిన భక్తులు రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకున్నారు.

తూంకుంటలో ప్రత్యేక అలంకరణలో శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనం

రామంతాపూర్ మఠంలో..

హబ్సిగూడ: రామంతాపూర్‌లోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు నిర్వహించారు. అనంతరం జరిగిన స్వామివారి రథోత్సవంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, శైలజ దంపతులు, ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజితారెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

గణేశ్ వేడుకలకు ప్రజలు సహకరించాలి

ఎల్బీనగర్ క్రైం, న్యూస్‌టుడే: గణేశ్ నిమజ్జనోత్సవం పోలీసులందరికీ పండగనేనని మల్కాజిగిరి సీపీ సుమతి పేర్కొన్నారు. సోమవారం నాగోలులో నిర్వహించిన గణేశ్ ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తోపాటు ఎంఎంసీ జోనల్ కమిషనర్లు సంచిత్ గాంగ్వర్, రాధికా గుప్తా, వికాస్ మహతో, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారులు, భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి వ్యవస్థాపకుడు కరోడ్‌మల్ నర్సింగ్ పురియార్, ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ... కమిషనరేట్ పరిధిలోని 34 చెరువుల్లో నిమజ్జనాలకు ఏర్పాట్లు చేసేందుకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా అవసరమన్నారు.

• నగరంలో చెరువుల్లో ఉన్న కబ్జాలను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము అభివృద్ధి చేస్తున్న చెరువులు నిమజ్జనోత్సవాలకూ ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్య

ఘట్‌కేసర్: అనారోగ్య సమస్యలతో మానసికంగా కుంగిపోయిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇంటిలో నివసించే ముడావత్ పద్మ (41) కొంతకాలంగా గర్భాశయ సంబంధిత అనారోగ్యంతో పాటు గుండె సమస్యలతో బాధపడుతున్నారు. ఏడేళ్ల క్రితం ఆమె భర్త కృష్ణ మృతి చెందారు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతనెల 29న రాత్రి చిన్న కుమారుడు ఇంటికి వచ్చేసరికి పద్మ నేలపై పడి ఉండటంతో పాటు పక్కనే యాసిడ్ బాటిల్ కనిపించింది. వెంటనే స్థానికుల సహాయంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 30న మృతి చెందింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశామని సోమవారం పోలీసులు తెలిపారు.

చోరీకి విఫలయత్నం

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే; పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి యత్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇస్మాయిల్‌ఖాన్‌గూడ నవదుర్గా కాలనీ ఫేజ్-2లో నివాసం ఉంటున్న మహిళ గత నెల 29న రాత్రి వరంగల్ వెళ్లారు. సోమవారం ఇంటికి తిరిగి రాగా.. ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఉంది. బీరువాలోని దుస్తులు, డ్రెస్సింగ్ టేబుల్‌పై ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. సీసీ కెమెరాలను పరిశీలించి.. సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు.

క్షుద్ర పూజల పేరుతో టోకరా

సిరిసిల్ల గ్రామీణం, న్యూస్‌టుడే: క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను టార్గెట్ చేసి రూ.62 లక్షలు దండుకొని చివరికి పోలీసులకు చిక్కారు. సిరిసిల్ల ఠాణాలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మహేష్ బి.గితె వివరాలను వెల్లడించారు. కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన శ్యాంకుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో పూజా సామగ్రి దుకాణం నిర్వహిస్తున్నాడు. వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన పి.లక్ష్మీరాజంతో అతడికి పరిచయం ఉంది. ఇద్దరూ కలిసి క్షుద్రపూజలు, మంత్రాలు చేస్తామని మోసం చేయాలని పథకం పన్నారు. ఉప్పల్‌కు చెందిన లత అనే మహిళ శ్యాంకుమార్‌ను కలిసి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పింది. ఇదే అదనుగా శ్యాంకుమార్ క్షుద్రపూజలతో వ్యాధులను లక్ష్మీరాజం అనే వ్యక్తి నయం చేస్తాడని చెప్పి ఆమెను సిరిసిల్ల తీసుకొచ్చాడు. పూజా సామగ్రి కోసం రూ.10 లక్షలు, యాదాద్రి వద్ద పూజ కోసం రూ.21 లక్షలు, కాశీలో పూజ పేరిట రూ.13 లక్షలు, విడతల వారీగా మొత్తం రూ.62 లక్షలు వసూలు చేశారు. ఎన్ని రోజులైనా అనారోగ్యం నయం కాకపోవడంతో తానిచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా సదరు నిందితులు బెదిరింపులకు పాల్పడ్డారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు దర్యాప్తు చేసి అగ్రహారంలోని లక్ష్మీరాజం ఇంటి వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.30.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఇదేనా చెత్త శుద్ధి?

నాచారం భవానీనగర్ వీధి నంబరు-1లో రోడ్డుపైనే చెత్తాచెదారం, ప్లాస్టిక్ సంచుల్లో వ్యర్థాలు పారబోయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. 15 రోజులుగా తొలగించకపోవడంతో రోడ్డంతా పేరుకుపోయాయి. ముసురు వర్షాలకు చెత్త కుళ్లిపోవడంతో విపరీతమైన దుర్గంధం వస్తోంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, నాచారం

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

హబ్సిగూడ, న్యూస్‌టుడే: మంగళవారం మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు

• **కాలనీలు:** హబ్సిగూడ డివిజన్ ఎస్ఎస్ నగర్, జేఎస్ఎన్ కాలనీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, మహేశ్వరి నగర్

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

(8008573370ఉప్పల్) (80085 73372 కాప్రా) (కీసర–80085 73286) (ఘట్‌కేసర్–98485 99881) (శామీర్‌పేట–94400 02249) (నాగారం–80960 04937) (మేడ్చల్‌పట్టణం–8008611399) (మేడ్చల్–98487 80696) (జవహర్‌నగర్– 99666 56700) (బోడుప్పల్–80085 73288) (హబ్సిగూడ 8008902835)

కీసర, ఘట్‌కేసర్, కాప్రా, న్యూస్‌టుడే:

? కీసరలో ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. ఇళ్లలోకి పాములు వస్తున్నాయి. – బాలరాజు, రామలింగేశ్వర కాలనీ

✓ సిబ్బందితో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయిస్తాం. – రామలింగం, డీసీ ఎంఎంసీ కీసర సర్కిల్

? నారపల్లి సురేందర్‌రెడ్డి నగర్‌లో రాత్రివేళ దోమల బెడద ఉంది. -నరేష్, నారపల్లి

✓ నివారణ కోసం చర్యలు తీసుకుంటాం. –వాణి, డీసీ, ఘట్‌కేసర్

? నేతాజీ నగర్‌లో రోడ్లను ఆక్రమించి దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – కృష్ణ

✓ ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – రవీంద్ర సాగర్, డీసీ, కాప్రా



(c) eenadu